
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

22-28, నవంబర్, '85
రు. 2-50



కొత్త సీరియల్
నీడలు-నిజాలు
ప్రారంభం!

స్త్రీల హక్కులు - బిడ్డల సంరక్షణ


కృష్ణ సమర్పించు
పద్మావతీ ఫిలింస్
మహామనిషి
దర్శకత్వం:
యం.బాలయ్య B.E.,
నిర్మాత:
యు.సూర్యనారాయణబాబు
LAKSHMI PUBS.



'గాంధిటెక్స్' కాటన్ శారీస్‌లో అందాలతార విజయశాంతి

HKI/GB/7

నిరర్ధకమైన నస్సావ్ వొప్పందం

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి


దక్షిణ అఫ్రికాపై మరిన్ని ఆంక్షలు విధించాలని నిర్ణయించిన నస్సావ్ వొప్పందం వల్ల వొరిగేదేమీ ఉండదని నేను గట్టిగా చెప్పగలను దానికి కారణం బ్రిటన్‌కి దాని పట్ల ఉదాసీన వైఖరి ఉండటం కాదు తటస్థ దేశాలుగా చెప్పబడుతున్న వాటిలో సగానికి పైగా ప్రపంచ రాజకీయాలని నిర్దేశించే దేశాల గుప్పిటలో ఉండటం వల్ల దక్షిణ అఫ్రికా కన్నా దారుణంగా రాజకీయ అల్పసంఖ్యాకుల విషయంలో ప్రవర్తిస్తున్న దేశాలు కూడా వాటిలో ఉన్నాయి వాటిలో ఒకటి ముగాబే అధికారం చెలాయిస్తున్న జింబాబ్వే మీరు నమ్మినా నమ్మకపోయినా కామన్‌వెల్త్ దేశాధినేతల సమావేశానికి అయనే కాబోయే అధ్యక్షుడు ఈయన ఒక పథకం ప్రకారం జింబాబ్వేలోని తమ ప్రత్యర్థులని అంతం చేస్తున్నారు గత అయిదారేళ్లలో ఈయన దక్షిణాఫ్రికాలోని డా బోథా కంటే ఎక్కువ మందిని చంపాడు బోథా నల్లవాళ్లని ఒక్కొక్కసారి వీధుల్లో, ఒక్కొకప్పుడు గట్టి రక్షణ ఏర్పాట్లు ఉన్న జైళ్లలో తప్పుడు విచారణలతో చంపుతాడు కానీ ముగాబే తాను నల్లవాడు కాబట్టి, మార్క్సిస్టు కాబట్టి విమర్శలకి గురి కాకుండా తన వారినే హత్య చేయిస్తూ తప్పించుకోగలుగుతున్నాడు ఈమధ్యనే అయన మనుషులు హరారేలోని మురికివాడలపై విరుచుకుపడి వరుసగా ఒకదాని తర్వాత మరొక దానిని పరశురామప్రీతి చేశారు అక్కడ ఉంటున్న వారిని ఊళ్లోనించి బయటికి తరిమి కొట్టారు తమ దేశంలోనే ఎంతో మంది ప్రజలు చంపబడటమో, వికలాంగులుగా చేయబడటమో జరుగుతున్నా ఆయన మాత్రం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల గురించి మాట్లాడుతున్నారు ప్రపంచ శాంతి గురించి మనకి ఉపన్యాసాలు ఇవ్వాలనుకుంటున్నాడు

ఇలాంటి ముగాబేలు తృతీయ ప్రపంచంలో వందలాది మంది ఉన్నారు గత సంవత్సరాలలో బోదా వంటి వాళ్లు ఎటువంటి ఖ్యాతి గడించారో ఆ రకమైన చెడ్డ పేరుని ముగాబే లాంటి వాళ్లు మూడో ప్రపంచానికి తీసుకు వస్తారనటంలో సందేహం లేదు నియంత పాలనలో లేని దేశం అఫ్రికా ఖండంలో ఒక్కటి కూడా లేదు నేను లిబియాలోని గడ్డాఫీ గురించి మాత్రమే చెప్పటం లేదు ఉగాండా, అంగోలా, లేదా మొజాంబిక్‌లనే తీసుకోండి ఒకప్పుడవి అఫ్రికాలో సంపన్నదేశాలు అమాటకి వస్తే నైజీరియా ఆ ఖండంలోని ధనవంతమైన దేశాలలో రెండవది ఇప్పుడా దేశాలన్నీ నిరంకుశులైన నియంతల పాలనలో ఉన్నాయి వాళ్లందరూ ఇదీ అమీన్ లాంటి వ్యక్తులే అనకూడదు కానీ నస్సావ్‌కి అయన కూడా ఒక ప్రభుత్వాధినేతగా వచ్చి ఉంటే సమానత్వం స్వేచ్ఛ, జాతుల మధ్య సదవగాహనల గురించి అద్భుతమైన కథలు చెప్పి శ్రోతలని ముగ్ధుల్ని చేసేవాడు అదే సమయంలో ఆయన తన దేశంలోని పిల్లలని, స్త్రీలని ఎడతెరిపి లేకుండా వధిస్తూ వాళ్ల శవాలని తన రెఫ్రిజిరేటర్లలో కుక్కుతూ ఉండేవాడు మన రోజులు బాగుండ బట్టి ఆయన సౌదీ అరేబియాలో ఎక్కడో తల దాచుకుని విశ్రాంతి పొందుతున్నాడు ఆదేశం కూడా క్రౌర్యం విషయంలో ఉగాండాకి ఏమీ తీసిపోదు ఇదీ అమీన్‌కి ముగాబేకి ముఖ్యమైన తేడా ఒకటి ఉంది ముగాబే ఇదీ అమీన్ కన్నా నేర్పుగా హత్యలు చేయిస్తాడు అంతేకాకుండా మార్క్సిస్టు అవడం వల్ల అంత తేలికగా దొరికిపోడు

నస్సావ్‌లో ముగాబే రెండు చెంపలనీ ముద్దు పెట్టుకుని ఆయనతో విందారగించిన మన ప్రదానమంత్రి తర్వాత ఏం చేస్తారు? మానవాళి రక్షణ కోసం కంకణం కట్టుకున్న మరో మహావ్యక్తి ఫైడల్ కాస్ట్రోని కలుసుకోటానికి అయన హవానా కూడా వెళ్తారు మరిదేన్ని గురించి అయనతో మన ప్రధానమంత్రి చర్చిస్తారు? ప్రపంచ శాంతి తీవ్రవాదం నించి ప్రపంచాన్ని ఎలా కాపాడాలన్న విషయాల గురించి కావచ్చు ప్రపంచంలో తీవ్రవాదానికి మూల పురుషుడు, అఫ్రికాలోని నియంతలకి బారి ఎత్తున కిరాయి సైనికులని సరఫరా చేసే వ్యక్తితో ఈ విషయాలు చర్చించడానికి వెళ్తారు ఈయన కాంపర్‌ని గురించి, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో అయిన నడుపుతున్న స్కూలుని గురించి మనం పెద్ద రభస చేస్తాము అలా చెయ్యడానికి మనకి హక్కు ఉంది కానీ సంవత్సరాల తరబడి అంగోలా, మొజాంబిక్‌లకి రష్యా డబ్బుతో కిరాయి సైనికులని సరఫరా చేస్తున్న కాస్ట్రో లాంటి వ్యక్తి గురించి చెప్పేందుకు మన దగ్గర మంచి మాటలు తప్ప మరేమీ ఉండవు ఆయన దేశం దివాలా తీసింది కాబట్టి రష్యా ప్రతి ఏడూ అయనకి రు 2400 కోట్లు సహాయం దనరూపేణా అందచేస్తుంది కొన్నేళ్లుగా రష్యా చేతిలో కీలుబొమ్మగా ఉన్న అయన తటస్థ రాజ్యాల సమావేశానికి అద్యక్షుడిగా దాని కోసమే పుట్టినట్లు ఉండగలిగాడు తటస్థ రాజ్యాల సమావేశం కానీ, కామన్‌వెల్త్ దేశాధినేతల సమావేశం కానీ ఈ ప్రపంచంలో ఏమీ సాధించలేవు. ఎందుకంటే ముగాబే, కాస్ట్రో లాంటి వారు ఏ ఎండకి ఆ గొడుగు పట్టే స్థాయి వ్యక్తులు కాబట్టి

అలాంటి వ్యక్తులతో కలిసి భారతదేశం వంటి దేశాలు సాదించగలిగేదేమిటా అని నా కెప్పుడూ ఆశ్చర్యం కలుగుతూ ఉంటుంది బోథాల వంటి వాళ్లు తమ హద్దులని ఎప్పుడో అతిక్రమించారు ప్రస్తుతం వాళ్లు ఉన్న చోట ఉండే హక్కు వారికి

(65 వపేజీ చూడండి)



గ్యారంటీగా ఫలితాలు లేకపోతే మీరు చెల్లించేదేం లేదు!

వదిలించుకోండి ఉబ్బిన పొట్టను సులభంగా!



బుల్ వర్కర్ వారి

టమ్మీ ట్రిమ్మర్


ఏ గొడవ లేకుండా మీ ఇంట్లో 14 రోజుల ఉచిత పరీక్షకోసం నేడే ఈ కూపన్‌ని పోస్ట్ చేయండి.
దిన్ని నమ్మకంగా వాడండి. ప్రపంచమందంతటా 20 లక్షల మందికి పైగా దీనిని వాడి చూసారు. పనితనం చూసి సంతృప్తి చెందారు! ఇప్పుడిది పనిచేస్తుంది మీకోసం కూడా!

సన్నటి
నడుముకు
మీకే గెలుపు!

ఇది విప్లవాత్మకమైన కొత్త కార్యక్రమం టమ్మీ ట్రిమ్మర్ యొక్క ఫలితం. ఇది రోజుకి కేవలం కొద్ది నిమిషాలే తిరిగి తిరిగి చేయాల్సిన సులభమైన ఐసోటోనిక్ కార్యక్రమం. దీని వలన మీ శరీరంలో ఉబికిన భాగాలు సరి అయి ఈ మధ్య సంవత్సరాలలో ఏనాడూ లేనంత యవ్వనం, ఆరోగ్యం, పొంకము సాధించిన అనుభూతి కలుగుతుంది మీలో. ఒకే ఒక రాత్రిలోనే. ఇది రుజువైన నిజం!

విజయం లేకపోతే
మీకు ఖర్చేం
లేదు.

మామూలు పద్ధతులకన్న టమ్మీ ట్రిమ్మర్‌తో ఫలితాలు త్వరగా వస్తాయని పరీక్షలలో రుజువు కాబడింది.




టమ్మీ ట్రిమ్మర్ మీ పూర్తి శరీరాకృతిని సరిదిద్దుతుంది పొట్టను చదును చేస్తుంది తొడల్ని చక్కపరుస్తుంది. మీరు మరింత ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. మీ రూపు రేఖల్ని మెరుగుపరచి మీలో మీపై మరింత నమ్మకాన్ని కలిగిస్తుంది. అన్ని వయస్సులలోని స్త్రీ పురుషులకూ అనుకూలమైనది.

మొట్టమొదటి రోజు నుంచే ఫలితాలను చూడగలిగే, అనుభవింప చేసే. కొలుచు కొనగలిగేలా చేసే అత్యంత సులభమైన, అమోఘమైన సరికొత్త కార్యక్రమం టమ్మీ ట్రిమ్మర్.

దీన్ని ఏ ఇబ్బంది లేకుండా ఓ 14 రోజులు వాడి చూడండి 14 రోజులలో, మార్కెట్లో దొరికే వాటితో పోలిస్తే టమ్మీ ట్రిమ్మర్ త్వరితమైన, అత్యంత అమోఘమైన ఫలితాలనిచ్చేదని మీకు నమ్మకం కుదరకపోతే, మీ డబ్బును వాపస్ కోసం (నిర్వహణ, రవాణా ఖర్చులు మినహాయించి) మాకు పంపించండి. మేం మిమ్మల్ని ఏం ప్రశ్నలూ వేయము.

వివిపి ద్వారా రూ 224/-కు దొరికే చోటు బుల్ వర్కర్ డిపార్ట్‌మెంట్ టిటి/85, మెహతా మహల్, 15 మేథ్యూ రోడ్, బొంబాయి-400 004



అన్ని ప్రముఖ స్పోర్ట్స్ దుకాణాలు మరియు డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌లోనూ దొరుకుతుంది

ఈ కూపన్‌ని నేడే పోస్ట్ చేయండి!

బుల్ వర్కర్ డిపార్ట్‌మెంట్ టిటి/86 — TT 301 RR TEL SW-44
మెహతా మహల్, 15, మేథ్యూ రోడ్ బొంబాయి-400 004

మా 14 రోజులు ఇంట్లో ఉచిత పరీక్ష సదుపాయం క్రింద నాకు వెంటనే టమ్మీ ట్రిమ్మర్‌ని పంపండి. ఫలితాలతో నాకు సంతృప్తి కలగకపోతే నేను దాన్ని పరీక్ష సమయానికి గల గడువు తీరేలోగా వెంటనే డబ్బు (నిర్వహణ, రవాణా ఖర్చులు మినహాయించి) వాపస్ కొరకు అన్నిటినీ తిరిగి పంపించి వెయ్యవచ్చు ఏ ప్రశ్నలూ వేయబడవు

తగిన గడి ☑ లో టిక్ చేయండి.

☐ రిజిస్టర్డ్ పోస్ట్ పార్సెల్ ద్వారా పంపండి నేను బుల్‌వర్కర్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున రూ 224/-కు డ్రాఫ్ట్/ఐపిఒ/ఎమ్ ఓ నం తేదీది పంపిస్తున్నాను

☐ వివిపి ద్వారా పంపండి నేను పోస్ట్‌మ్యాన్‌కి రూ 224/- చెల్లిస్తానని వాగ్దానం చేస్తున్నాను

పేరు ______________________

ఎడ్రసు ______________________

పిన్ ______________ సంతకం ______________

చిన్నారి ఉడుతలను చూడని వారు, చూచి ఆనందపడని వారూ ఎవ్వరూ ఉండరు. కొన్ని నెలల వయస్సున్న పసిపాపలకి కూడా చిట్టి ఉడుతలని చూస్తే ఎంతో సంతోషం కలుగుతుంది. ఉడుతా! ఉడుతా! హూచ్! అంటూ ఐదారేళ్ల పిల్లలు ఆడుకోవడం ప్రపంచ వ్యాప్తంగా కనిపించే దృశ్యం! చక్కగా కూర్చొని ముచ్చటగా జాంపండు తింటుంటే ఉడుత ఎంత అందంగా ఉంటుందో అందరికీ తెలిసిన విషయమే..


ఉడుతలు అన్నిదేశాలలోనూ కనిపిస్తాయి. అడవుల్లో ఉంటాయి. ఎడారుల్లో విహరిస్తాయి. పీఠభూముల్లో పరుగులు తీస్తాయి. సుందర వనాలలో పాటలు పాడుతాయి. పంట చేలల్లో గంతులు వేస్తాయి. మన ఇళ్లల్లో గమ్మత్తులు చేస్తాయి. కాబట్టి ఉడుతలు అన్ని ప్రదేశాలలోనూ ఉన్నాయని చెప్పక తప్పదు. ఈ ఉడుతల్లో 50 ప్రజాతులు ఉన్నాయి. వాటిలో 260 జాతుల దాకా ఉన్నాయి. జంతుశాస్త్రజ్ఞులు వీటిని "రోడెన్షియా" క్రమంలో చేర్చారు. అంటే ఎలుకలు వీటికి దగ్గరి బంధువులని తెలుస్తుంది. ఉడుతల కుటుంబాన్ని "స్క్యూరిడే" అని పిలుస్తారు. ఉడుతలన్నీ వృక్ష నివాసులే కావు. కొన్ని భూమిని ఆశ్రయించుకొని బొరియల్లో జీవిస్తాయి. ఇలాంటివి ముఖ్యంగా ఐరోపాలో – అందులోనూ ప్రత్యేకించి గ్రేట్ బ్రిటన్‌లో ఉన్నాయి. ఇవి శీతాకాలపు నిద్ర, వేసవి నిద్ర వగైరా గడుపుతాయి.వణకు పుట్టించే చలికాలంలో ఐరోపాలోని ఉడుతలు అసలు బయటికే రావు. చలికాలమంతా సరిపోయే ఆహారాన్ని ఈ ఉడుతలు వేసవిలోనే జమ చేసుకొంటాయి! కొన్ని ఉడుతలైతే ఒకటి, రెండు అడుగుల దూరం వరకు ఎగురుకొంటూ చెట్ల కొమ్మల మీద తిరుగాడుతూ ఉంటాయి.

మామూలుగా ఉడుతలు 4 అంగుళాల పొడవు నించి 35 అంగుళాల పొడవు వరకు ఉంటాయి. ఉడుత పొడవు 8 అంగుళాలు ఉంటే దాని అందమైన తోక పొడవు 7 అంగుళాల వరకూ ఉంటుంది. అంటే మొత్తం దేహం ఎంత పొడవుగా ఉందో, దాదాపు తోక కూడా అంతే పొడవు ఉంటుందని తోస్తుంది. ఈ ఉడుతలు 4 నించి 7 ఏళ్ల వరకు బ్రతకగలుగుతాయి. కొన్ని జాతుల్లో మినహాయింపులు ఉండవచ్చు. ఆరు నెలల వయస్సులోనే ఉడుతలు ప్రౌఢ దశకు చేరుకొని సంతానాన్ని వృద్ధి చేసుకొంటాయి! ప్రతి ఆడ ఉడుతా సంవత్సరానికి ఒకటి లేదా రెండు సార్లు కంటుంది. నాలుగుసార్లు కన్న సందర్భాలు కూడా ఉన్నాయి! ప్రతి కాన్పులోనూ 1 నించి 15 ఉడుత పిల్లలు పుట్టవచ్చు. సాధారణంగా ఉడుత గర్భం ధరించిన 22 రోజుల నించి 45 రోజుల లోపు పిల్లలని కంటుంది.

ఉడుతలు గింజలు, కాయలు, పళ్లు తిని బ్రతికే శాకాహారులు మాత్రమే కావు. బల్లి గుడ్లనీ, పక్షి గుడ్లనీ, చిన్న చిన్న పురుగులనీ, క్రిమికీటకాలనీ ఇవి నిరాక్షేపంగా భక్షిస్తాయి. ఇవి సంఘ జీవనం గడుపుతాయి. నాయకత్వం ప్రశ్న లేదు. ఈ జంతువులలో వావి, వరుసలు లేవు. ఇవి పిరికి జంతువులు. ఇవి పగటి పూట మాత్రమే తమ జీవన కార్యకలాపాలని – చివరికి సంభోగ ప్రక్రియని కూడా నిర్వహించుకొంటాయి. రాత్రిపూట గూళ్లల్లో నిశ్శబ్దంగా నిద్రపోతాయి. తెలతెల వారకముందే కేరింతలు కొడుతూ ఆహార సముపార్జనకి గుంపులు గుంపులుగా బయలుదేరుతాయి!

చిన్నారి ఉడుతలు!

(ఫొటో : ఒడయార్)



ముదురు ఎరుపు రంగులో కాని, బూడిద రంగులో కాని ఉడుతలు ఉంటాయి. మామూలుగా కనిపించే ఉడుత శాస్త్రీయ నామం "స్క్యూరస్ వల్గారిస్" ఇవి ఉత్తర ఆసియా, ఐరోపా ప్రాంతాలలో అధికంగా ఉంటాయి. బూడిద రంగు గల ఉడుతని – దీనినే నక్క ఉడుత అని కూడా పిలుస్తారు – శాస్త్రీయ పరిభాషలో "స్క్యూరస్ కరోలి నెన్సిస్" అని పిలుస్తారు. ఇది ఉత్తర అమెరికాకి చెందిన జాతి అయితే 19 వ శతాబ్దం ప్రారంభంలో ఇవి అక్కడి నించి గ్రేట్ బ్రిటన్‌కి కూడా వచ్చేసాయి. మనదేశంలోని అన్ని ప్రాంతాలలోనూ కనిపించేవి బూడిద రంగు ఉడుతలే! అయితే ఇవి "కరోలి నెన్సిస్" తెగవి కావు! బహుశా "వల్గారిస్" తెగ ఉడుతలకి "కరోలినెన్సిస్" తెగ ఉడుతలకి పుట్టి కాలక్రమంలో సరికొత్త తెగగా రూపొందినవై ఉండవచ్చు. ఇది ఒక సూచన మాత్రమే!

ఉడుత మన సంప్రదాయంలో కూడా చోటు చేసుకొంది. రామాయణం మన సంస్కృతికి ప్రతిబింబం అని చెబుతారు కదా! ఈ రామాయణంలో ఉడుతా సేవ ప్రసక్తి ఉంది. రాముడికి ఉడుత లంకకి వారధి కట్టేటప్పుడు సేవ చేసినట్టు చెబుతారు. ఆప్యాయంతో రాముడు ఉడుత వీపు నిమరగా మూడు తెల్లటి గీతలు పడినట్టు మనం కథలు వింటూ ఉంటాము. వాస్తవానికి వాల్మీకి రామాయణంలో ఉడుతా సేవ ప్రసక్తే లేదు. ఉడుతల పట్ల కూడా మనం దయని కలిగి ఉండాలని చెప్పడానికి ఈ ఉడుతా సేవ ఒక ప్రయత్నం కావచ్చు. అంతమాత్రమే! 1940 ప్రాంతంలో ఉడుతల వల్ల పంట పొలాలకి పెద్ద ప్రమాదం వచ్చినట్టు బ్రిటన్ వార్త! అందుకని 1947 వ్యావసాయిక చట్టాన్ని అది రూపొందించింది. ఈ చట్టం ప్రకారం ఉడుతలని నిర్మూలించే కార్యక్రమం ప్రోత్సహించబడింది కూడా! మనదేశంలో పరిస్థితి వేరు. ఉత్తర భారతంలో ఉడుతల అల్లరి ఎక్కువని ఎవరైనా చెబుతారు. అంత మాత్రం చేత వాటిని చంపాలని నిర్ణయించడం అవివేకం. ప్రకృతిలో జంతుజాతుల మధ్య స్పష్టమైన అవగాహన, సమతుల్యత ఉంటాయి. ఏ కారణం చేతనైనా సరే మనిషి కల్పించుకొని ఏదైనా జంతు జాతిని నిర్మూలిస్తే ప్రకృతిలో అవ్యవస్థ తారసిల్లి మనిషికే ప్రమాదం ఏర్పడుతుంది.

ఉడుతలను నిర్దాక్షిణ్యంగా చంపడాన్ని ఎటువంటి పరిస్థితులలోనూ అనుమతించరాదు. మన చిన్నారి బుడుతలకి మల్లే చిట్టి ఉడుతలని కూడా కాపాడటం విద్యుక్త ధర్మంగా భావించాలి. అందుకోసం పాటుపడాలి!

– డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938-1972)

శుక్రవారం 22-28 నవంబరు, 1985

శ్రీ క్రోధన నామ సం కార్తీక శు దశమి

సంపుటము 78 : సంచిక 11

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	2-50
పోస్టులో 6 నెలల చందా	రు	71-50
పోస్టులో 12 నెలల చందా	రు	143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

నటి రాధ

(ఫొటో :పి రవిచందర్)

కథలు


అమృత హస్తం	16
(అ) ప్రయోజకుడు	32
ఆబ్దికం	38
తల్లి తండ్రులూ మారండి	51
పురుషులందు పుణ్య పురుషులెవరు ?	60

సీరియల్ నవలలు:

నీడలు-నిజాలు (ప్రారంభం)	8
కాంచన సౌధం	24
అంతరాలు-అంతర్యాలు	42
ప్రతిభ	56

వ్యాసాలు, శీర్షికలు :

న్యూఢిల్లీలేఖ-4. చిన్నారి బుడతలని మురిపించే చిట్టిఉడుతలు!-6, వ్యక్తిగతం వారఫలం-14 స్త్రీల హక్కులు- బిడ్డల సంరక్షణ-22 మరుగునపడ్డ కళాకారుడు-31 ఈ'వేమన పద్యాలు-36, ప్రశ్నావళి-50, సరాగమాల-54, ఫాలాక్షుని - డైరీ-55 డాక్టర్ సలహాలు-59 హైదరాబాద్ నోట్‌బుక్-63 సినిమా విశేషాలు-66



ముఖచిత్రం

20-26 సెప్టెంబరు నెలలో ఆంధ్రసచిత్ర వారపత్రికలో నా అబిమాన తార నటి విజయశాంతిని ప్రచురించినందుకు నా కృతజ్ఞతలు

గాడి కృష్ణారెడ్డి కువైట్

రంజింపచేసింది

11 17 అక్టోబర్ ఆంధ్రసచిత్ర వారపత్రిక నటి రాద ముఖచిత్రంతో సర్వాంగసుందరంగా వుండి మా హృదయాలను రంజింపచేసింది

జిట్టా రమణిమోహన్ కడప

చాలా బాగుంది

18-24 అక్టోబర్ 85 ఆంధ్ర సచిత్ర వారపత్రిక శ్రీ దుర్గ ముఖచిత్రంతో వెలువడి మమ్ము ముగ్ధులను గావించింది సంచిక ప్రతి పేజీలోను దసరా ప్రత్యేకత గోచరించింది దసరా పర్వదిన విశిష్టతను విశదపరిచే ప్రత్యేక వ్యాసాలు 'నవరాత్రులలో పూజింపబడే అంబ' నవరసాలు జాలువారు మైసూరు మరియు 'దేశవ్యాప్తంగా జరుపుకొనే దసరా వేడుకలు వాటికి సంబందించిన ఛాయా చిత్రాలు చాలా బాగున్నాయి

స్వరాజ్యలక్ష్మి ఆనందగజపతిరావు, తెట్టంగి

దసరా సంచిక

18-24 అక్టోబర్ 85 సంచికలో ప్రచురితమైన ఏ వి శేషారత్నం గారి 'వెల్లువ' కథ వరకట్న పిశాచులకు కనువిప్పు కాగలదు ఎదుటివారి సమస్య మాటిలా వున్నా తమ సమస్య మాత్రం పరిష్కరింపబడితే చాలు అనే నైజంతో సమాజాన్నే పావులా ఉపయోగించుకొబూనె సాంబశివం గారిలాంటి వ్యక్తులకు నేటి యువతీయువకులు తమ నిరసనను ఆచరణ ద్వారా తెలియజెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది

కార్టూన్లు కడుపుబ్బ నవ్వించాయి ముఖచిత్రం పత్రికకు వన్నె తెచ్చింది

పాట్నీడి చక్రరావు విశాఖపట్నం

మలుపు

పెద్ద కథ మలుపు మొదటికే మమ్మల్ని మలుపు తిప్పింది కథ చదువుతున్నంతసేపు మేము మమ్మల్నే మరిచిపోయాం

బందిగి బాలరాజు నారాయణపేట

చాలా బాగుంది

11-17 అక్టోబర్ సంచికలోని మలుపు పెద్ద కథ చాల బాగుంది వేరే బాగం చదవాలని ఎంత ఆసక్తిగా ఉందో

ఎం సురేందర్‌నాద్ మహబూబాబాద్

కథలు

రాధ ముఖచిత్రంతో వచ్చిన 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' అత్యంత శోబాయమానంగా ఆహ్లాదకరంగా, రమ్యంగా వుంది ఇందులోని 'అద్దె ఇల్లు' గొడుగు, 'నేను తెలుసుకున్న నిజం' కథలు చాల బాగున్నాయి

టి వి ఎల్ నరసింహారావు, విశాఖపట్నం

(64 వపేజీ చూడండి)

కొత్త సీరియల్ ప్రారంభం!

"శారదా! శారదా!"

గదిలో మంచం మీద పడుకుని నవల చదువుకుంటున్న శారద తండ్రి పిలుపు విని చటుక్కున లేచింది. నవలని అలాగే పుచ్చుకుని హాల్లోకి వచ్చింది.

హాల్లో తండ్రి వెంకట్రామయ్య పడక్కుర్చీలో కూర్చుని వున్నాడు. ఆయన చేతిలో ఏదో వుత్తరం గాలికి రెపరెపలాడుతోంది. ఆయన తీవ్రంగా దేన్ని గురించో ఆలోచిస్తున్నాడు ఆ స్థితిలో వున్న తండ్రిని చూసి ఆశ్చర్యపోతూ

సీరియల్
నీడలు-నిజాలు
వెన్నకోట సుశీలాదేవి

'నాన్నా' ఎందుకు పిలిచావు? అనడిగింది శారద వెంకట్రామయ్య తలతిప్పి కూతురి వేపు చూసి

'మావయ్య వుత్తరం రాశాడమ్మా!' అన్నాడు ఆ మాట విని తెల్లబోయింది ఎప్పుడూ వుత్తరం వ్రాయని మావయ్య వ్రాశాడంటే - ఏదో పెద్ద విశేషమే వుంటుంది, అనుకుంది

ఏమని వ్రాశారు నాన్నా'

మీ బావకి స్కూటర్ ఏక్సిడెంటయిందిటమ్మా' హాస్పిటల్లో జాయిన్ చేశారట''

శారద వులిక్కిపడింది'

ఏమిటి' బావకి స్కూటర్ ఏక్సిడెంటా? ఎప్పుడు జరిగింది? బాగా దెబ్బలు తగిలాయా? బావ ఇప్పుడెలా వున్నాడు? ప్రశ్నల వర్షం కురిపించింది శారద!

ఎమోనమ్మా' ఆ విషయాలేమి రాయలేదు?

బావ ఎలా వున్నాడో' పాపం అత్తయ్య ఎంత బాధపడుతోందో' బావంటె ఆవిడకి ఆరో ప్రాణం కాస్త తలనొప్పి వస్తేనే కంగారుపడిపోయేది ఇప్పుడెంతగా ఏడుస్తోందో స్వగతంలా అనుకుంది

శారదకు వెంటనే వెళ్ళి అత్తయ్యను చూడాలనిపించింది

నాన్నా' నేను హైదరాబాదు వెడతాను' అంది హఠాత్తుగా!

వెంకట్రామయ్య శారద వేపు ఆశ్చర్యంగా చూశాడు

శారదా నువ్వు వాళ్ళింటికి వెళతావా?' శారద ఆ మాట అన్నదంటె నమ్మశక్యం కాకుండా వుంది.

అవున్నాన్నా'

శారదా

నాన్నా' మిరేం చెప్పబోతున్నారో నాకు తెలుసు కానీ నేను వెళ్ళలేకుండా వుండలేను'

కానీ శారదా ఆ రోజు జరిగింది. తండ్రి మాటలు పూర్తి కాకుండానే శారద అందుకుంది

ఎప్పుడో' ఏదో జరిగిందని ఇటువంటి కష్ట సమయంలో కూడా దాన్ని పట్టుక్కూర్చుంటే ఎలా నాన్నా' పాపం అత్తయ్య ఎలా వుందో' ఆవిడకి మనం తప్ప ఎవరున్నారు? అత్తయ్యకి మనమంటే ఎంత అభిమానమో మికూ తెలుసుకదా' అత్తయ్య కోసమైనా వెళ్ళాలి నాన్నా' అంది

వెంకట్రామయ్య మనసులో చెల్లెలు లక్ష్మిదేవి మెదిలింది లక్ష్మికి తనన్నా తన కూతురన్నా పంచప్రాణాలు శారద చిన్నప్పుడే తల్లి పోయింది తల్లిలేని పిల్ల అని చిన్నప్పట్నించి ఎంతో గారాబంగా చూసింది

లక్ష్మి మాత్రమే కాదు బావ రాఘవయ్య కూడా తామంటే ఎంతో అభిమానంగా వుంటాడు

ఏది వక్రించి ఆ రోజు అలా జరిగి వుండకపోతే - తమ జీవితాలీనాడు ఎంతో హాయిగా వుండేవి తమ మధ్య ఇంకా గట్టి బంధుత్వమేర్పడేది

ఏమిటి నాన్నా' ఆలోచన

ఏం లేదమ్మా' నీ ఇష్టం'

మిరూ రాకూడదూ'

నాకెక్కడ తీరుతుందమ్మా' పంట కోతకొచ్చే సమయం

అయితే' నేను ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకుంటాను అని లోపలకు వెళ్ళింది శారద

వెంకట్రామయ్య కుర్చీలో వెనక్కి వాలాడు అతడి కళ్ళ ముందు రవి మెదిలాడు ఒకప్పుడు రవంటే తనకు ప్రాణం అతడి కాలులో ముల్లు గుచ్చుకుందంటేనే తను విలవిలాడిపోయేవాడు ఒకసారి చెల్లెలు రవికి జ్వరంగా వుందని వ్రాస్తే తను పనులన్నీ వదిలి చూడడానికి వెళ్ళాడు రవి తన మేనల్లుడని - అతడి గురించి అందరికి ఎంతో గర్వంగా చెప్పేవాడు

ఒకప్పుడు రవిని తలచుకుంటేనే చాలు తన మనస్సు ఆనందంతో పొంగిపోయేది కాని ఈనాడు రవి గుర్తుకొస్తే శరీరం బగబగమంటుంది కోపం కట్టలు తెంచుకు వస్తుంది రవికి యాక్సిడెంటయిందని తెలిసినా తనకే బాధా కలగడంలేదు అసలు చూడటానికే వెళ్ళాలని లేదు శారదకి ఎదురు చెప్పనూ

లేదు ఆమె చిన్నబుచ్చుకుంటే తను భరించలేడు.

'నాన్నా' అలా కూర్చున్నావే' పొలం వెళ్ళవా?" అంటూ వచ్చింది శారద

ఈ పూట పొలానికి వెళ్ళకపోయినా ఫర్వాలేదులేమ్మా! ఎలాగూ ఆరుగంటల బండికి నిన్ను ఎక్కించాలిగా" అన్నాడాయన.

'సరేలే నాన్నా' నేను పెందరాళే వంట చేస్తాను " అని లోపలకు వెళ్ళింది'

అయిదు గంటలవుతుండగా- శారద సూట్కేస్ పుచ్చుకొని బయటకు వచ్చింది వెంకట్రామయ్య కూడా కూతురితో పాటు భోజనంచేసి - బండి సిద్ధం చేశాడు

రైలుస్టేషన్ వూరికి రెండు మైళ్ళు వుంటుంది.

"ఎక్కమ్మా' త్వరగా వెళ్ళకపోతే రైలు అందదు ..." తొందర చేశాడు తండ్రి.

"ఇల్లు జాగ్రత్త నాన్నా! నువ్వు చెయ్యి కాల్చుకోకు సీతమ్మగారిని పిలువు' ." ఇంకా ఏదో చెప్పబోతున్న శారదని చూసి నవ్వాడు ఆయన.

"నాకు తెలుసులేమ్మా' నువ్వు బండి ఎక్కు'

శారద ఎక్కి కూర్చుంది'

రైలుస్టేషన్ చేరుకున్నాక - రైలు అరగంట లేటని తెలిసింది.

ఇద్దరూ ఆ స్టేషన్లో వున్న సిమెంటు బెంచిమీద కూర్చున్నారు

"శారదా' ఒక్కదానివీ రాత్రిపూట వెళ్ళగలవా? తల్లీ'" ఆయన ఆందోళనగా అడిగాడు


"ఏం భయం నాన్నా' రైల్లో ఇంకా ఆడవాళ్ళు చాలామందే వుంటారుగా'"

"ఏమో తల్లీ! రోజులసలేం బాగాలేదు ఈ కాలంలో ఆడవాళ్ళనే నమ్మలేకుండా వున్నాం వాళ్ళల్లోనూ మోసగాళ్ళున్నారు ఈ కాలంలో ఎవరినీ నమ్మలేం' జాగ్రత్త తల్లీ' వెళ్ళగానే వుత్తరం వ్రాయి అప్పటివరకూ నా మనస్సు స్థిమితంగా వుండదు'"

"అలాగే నాన్నా!"

ఇద్దరూ మౌనంగా కూర్చున్నారు!

శారద మనస్సులో రవి మెదిలాడు. పాపం! బావ ఎలా వున్నాడో? నాన్నకి బావ మీద చాలా కోపంగా వుంది. తనూ ఒకప్పుడు అతడిని మోసగాడనీ- స్వార్థపరుడనీ తిట్టింది.



నీడలు - నిజాలు

కానీ తర్వాత్తర్వాత తన మనస్సు మారింది. అంతా తన "కర్మ" అని సరిపెట్టుకుంది.

"నాన్నా! బావ మీద ఇంకా నీకు కోపంగా వుంది కదా!" అనడిగింది.

"నేను బ్రతికున్నంతవరకూ వుంటుంది!"

క్షణం ఆగి మళ్ళీ అంది:

"బావ హాస్పిటల్లో వున్నాడంటే నీకేమి బాధగా లేదా నాన్నా!"

"ఎంతయినా రక్త సంబంధం కదా! బాధ వుంటుంది. కానీ అతడిని తక్షణం వెళ్ళి చూడాలని మాత్రం లేదు!" అన్నాడు.

శారద చిన్నగా నిట్టూర్చింది.

"నాన్నా! మీకున్నది కేవలం రక్త సంబంధమే! నాన్నా! కానీ నాకు అంతకన్నా ఎక్కువ. బావ నా ప్రాణం. అతడెంత స్వార్థంతో వ్యవహరించినా, అతడిపై నాకు కోపం కలగదు. అతడిని నేను ద్వేషించలేను. ఎందుకో తెలుసా! బావ నా మనసులో తొలి ప్రేమ దీపాన్ని వెలిగించిన వ్యక్తి– తొలి ప్రేమనూ– తొలి ప్రేమికుడినీ మరిచి పోవడం అంత తేలిక కాదు నాన్నా!" తండ్రికి చెప్పినా అర్థం చేసుకోలేడని మనసులోనే అనుకుంది శారద!

ఇంతలో రైలు వచ్చింది. వెంకట్రామయ్య శారదని రైలు ఎక్కించాడు. రైలు కదిలే వరకూ కూతురికి జాగ్రత్తలు చెప్తూనే వున్నాడు!

★ ★ ★ ★ ★

"ఏ వూరు వెళ్ళాలమ్మా?"

కిటికీలో నుండి బయటికి చూస్తున్న శారద ఆ మాటకి తల తిప్పింది.

ఎదురుగా.... యాభై ఏళ్ళ స్త్రీ కూర్చుని వుంది. పచ్చగా పండు తమలపాకులా వుంది! జరీబార్డరున్న ఎర్ర చీర! నుదుట ఎర్రని బొట్టు. చూడగానే గౌరవం కలిగించే రూపం!

"హైద్రాబాదండీ" అంది శారద.

"ఒక్కదానివీ ప్రయాణం చేస్తున్నావేమ్మా?"

"ఒక్కదాన్నేమిటండీ! నాకు తోడుగా మీరందరూ లేరా?" అంటూ నవ్వింది శారద.

శారద మాటకి ఆవిడా నవ్వి –

"నిజమేనమ్మా.... మంచి మాట చెప్పావు!" అంది.

శారద చుట్టూ కలయ చూసింది. కంపార్ట్‌మెంటులోని అందర్నూ ఎవరి లోకంలో వాళ్ళున్నారు. ఆవిడ సంచీలోంచి రెండు అరటిపళ్ళు తీసి– ఒకటి శారద కిస్తూ.... "తీసుకోమ్మా!" అంది.

శారద చెయ్యి చాపింది.

ఆవిడ ఆశ్చర్యంగా చూసింది. శారద చేతినీ– ముఖాన్ని మార్చి మార్చి చూడసాగింది. శారద చేతిమీద, ముఖం, మెడల మీద నల్లటి మచ్చలు.

"ఏమిటమ్మా ఆ మచ్చలు?"

శారద ముఖం నల్లబడింది.

"ఇవా.... ఇవి...."

"కాలిందా?"

"ఆఁ! అవునండీ!"

"ప్చ్! ఏమిటో నమ్మాయ్. ఈ మాయదారి స్టవ్‌లు వచ్చి ఇటువంటి ప్రమాదాలు మరి ఎక్కువయ్యాయి" ఆవిడ వాపోయింది.

శారద సమాధానం చెప్పలేదు. తలొంచుకుని కూర్చుంది.

"విచారించకమ్మాయ్! శరీరం పైన మచ్చలుంటే ఏం తల్లీ! మనసు మంచిదైతే చాలు. మనసు బంగారమైతే– బ్రతుకు కూడా బంగార మవుతుంది!"

ఆవిడ మాటలు విని నవ్వుకుంది శారద. "బంగారం" తన బ్రతుకు బంగారమవుతుందా! అది ఒట్టిమాట!

చిన్నప్పుడు తనూ బంగారంలా మెరిసిపోతూ వుండేది! తుమ్మెద రెక్కల్లా నల్లగా నిగనిగలాడుతూ మోకాలి వరకూ వేలాడే జడ. చెంపకు చేరడేసి కళ్ళు.... ఒకసారి తనని చూసినవారు మళ్ళా చూడకుండా వుండలేకపోయేవారు. నిజం చెప్పాలంటే తన అందం తననే సమ్మోహపరచేది.

అటువంటి అందం– అందర్ని మైమరపించే అందం– తోటివాళ్ళను అసూయతో ముంచిన అందం– ఏమైంది? ఎలా పోయింది? తానిలా కురూపి నవుతానని కలలో కూడా అనుకోలేదు.

తన జీవితాన్ని గురించి తాను ఎన్నో కలలు కంది. ఎన్నో వూహించుకుంది. కానీ అన్నీ ఎండమావులయ్యాయి.

శారద కళ్ళ నుండి నీళ్ళు జారి చెంపల మీదికి జారాయి. వాటిని తుడుచుకుంటూ శారద ఆవిడ వేపు చూసింది! ఆవిడ నిద్రతో తూగుతోంది. కిటికీలో నుండి వస్తున్న చల్లటి గాలికి శారదకు కూడా కళ్ళు మూతలు పడసాగాయి!

★ ★ ★ ★ ★


శారదకి రెండు సంవత్సరాల వయసప్పుడు శారద తల్లి చనిపోయింది. వెంకట్రామయ్యని రెండో వివాహం చేసుకొమ్మని బంధువులు చాలా మంది బలవంతం చేశారు.

కానీ వెంకట్రామయ్య చేసుకోనని ఖచ్చితంగా చెప్పాడు. "నా కూతురికి సవతి తల్లి బాధ వుండకూడదు" అన్నాడు.

"అన్నయ్యా! చిన్న పిల్లతో ఒంటరిగా ఏం ఇబ్బంది పడతావ్! పిల్లని నాతో తీసుకెడతాను" అంది లక్ష్మీదేవి.

వెంకట్రామయ్య దానికి అభ్యంతరం చెప్పాడు.

"శారద కూడా లేకపోతే నేను మరి ఒంటరి వాడినయి పోతానమ్మా! అయినా



నీడలు – నిజాలు

వంటావిడ వుంది పని వాళ్ళున్నారు ఇక నాకేం ఇబ్బంది!" అన్నాడు

ఆవిడ ఇంకేం మాట్లాడ లేదు

తల్లిలేని శారదకి తానే తల్లీ, తండ్రీ అయి అల్లారు ముద్దుగా పెంచాడు శారద తోడిదే అతని లోకం. శారద ఎలిమెంటరీ స్కూలు చదువు ముగిసింది! ఆ వూళ్ళో హైస్కూలు లేదు

ఆ పరిస్థితిని గ్రహించిన లక్ష్మీదేవి – శారదని హైద్రాబాద్ పంపమని వుత్తరం వ్రాసింది

ఈసారి వెంకట్రామయ్య తప్పని సరిగా శారదని హైద్రాబాద్ పంపాల్సి వచ్చింది. శారదని తీసుకుని హైద్రాబాద్ వెళ్ళాడు. కానీ శారదని వదిలి రావడానికి బాధపడసాగాడు అది చూసి లక్ష్మీదేవి –

"అన్నయ్యా! శారదెక్కడో పరాయింట్లో లేదు. నా దగ్గరే వుంది శారదంటే నాకెంత ఇష్టమో నీకు తెలుసు. నీకెప్పుడు చూడాలనిపిస్తే అప్పుడు రావచ్చు నీకు రావడానికి వీలులేకపోతే కార్డు ముక్క రాసి పడెయ్. నేను తీసుకొస్తాను నీవు దాన్ని గూర్చి బెంగ పెట్టుకోకు! అన్నయ్యా! నా కోడల్ని ఎంత జాగ్రత్తగా చూసుకోవాలో నాకు తెలుసులే!" అంది.

వెంకట్రామయ్య వెళ్ళిపోయాడు.

శారద కొన్నాళ్ళపాటు దిగులుగా వున్నా అత్తయ్య చూపులకున్న ఆదరణ– అభిమానం తండ్రి మీది బెంగని తొందరగానే పోగొట్టాయి

ముఖ్యంగా రవి శారదని క్షణం కూడా వదిలేవాడు కాదు అప్పటికే అతడు టెన్త్ పాసయి ఇంటర్‌లో చేరాడు తన కాలేజీ– శారద స్కూలుకు చాలా దూరంగా వున్నా ముందు శారదని స్కూల్లో దించి తర్వాత తను కాలేజీకి వెళ్ళేవాడు. ఇక ఇంటికి వచ్చాక శారదని తన వెంటే తిప్పుకునే వాడు

శారద లేకుండా అన్నం కూడా తినేవాడు కాదు. తన స్నేహితులకు శారదని గర్వంగా పరిచయం చేశాడు.

సానపెట్టిన వజ్రంలా మెరిసిపోయే శారద వేపు ఆశ్చర్యంగా చూసేవారు కుర్రాళ్ళు.

పట్నం వచ్చాక శారద అందం మరింత ఇనుమడించింది. లక్ష్మీదేవి "శారద తన కాబోయే కోడలని" ఇంటి కొచ్చిన వాళ్ళందరికీ చెప్పేది

కాలం గడుస్తోంది!

వయసు పెరుగుతున్న కొద్దీ శారద– రవిల మధ్య అనుబంధం కూడా పెరగసాగింది

శారద ఇంటర్‌లో చేరింది. రవి బి. కామ్ సెకండ్ ఇయర్లో వున్నాడు.

వెంకట్రామయ్య సంక్రాంతి సెలవులకి పిల్లల్ని పంపమని వ్రాశాడు

శారదా – రవీ శెలవులు ఇవ్వగానే పల్లెటూరికి బయలు దేరారు.

రైలు దిగేసరికి చీకటి పడింది.

వెంకట్రామయ్య స్టేషనుకు బండి తీసుకొచ్చాడు. రైల్లోంచి దిగిన రవిని– శారదని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని – బండి ఎక్కించాడు.

పగలల్లా ప్రయాణం చేసి వుండటం వలన ఇంటికి చేరగానే– భోజనం చేసి నిద్రకి ఒరిగారు రవీ– శారదా.

తెల్లవారింది

శారద లేచి ముఖం కడుక్కుని వంటింట్లోకి వచ్చింది పొయ్యి ముందు తండ్రి కనిపించాడు. ఆయన కాఫీ కాచే ప్రయత్నంలో వున్నాడు.

'నాన్నా! నువ్వు కాఫీ పెడుతున్నావేం?" అనడిగింది శారద.

"వంటావిడ జ్వరంగా వుందని కబురు చేసిందమ్మా! అయినా నాకు వంట చెయ్యడం అలవాటే! ఆవిడ రానప్పుడు నేనే చేసుకుంటూ వుంటాను."

"నేను లేనపుడు చేసుకుంటే చేసుకున్నావు గానీ. .. నేను వున్నప్పుడు నువు చెయ్యడానికి వీల్లేదు నువ్వు పొయ్యి ముందు నుండి లే నాన్నా!"

"ఎందుకు లేమ్మా! రాక రాక వచ్చావు. నీకు శ్రమ దేనికి?"

"శ్రమేం లేదు నాన్నా! వంట చెయ్యడం నాకెంతో ఇష్టం నువ్వు అక్కడ నుండి లేముందు."

"ఫర్వాలేదు లేమ్మా!"

"కాదు లేవాలి!" అంటూ తండ్రి చెయ్యి పుచ్చుకుని అక్కడి నుండి లేపింది శారద!

ఆ పూట వంట శారదే చేసింది భోజనం చేస్తున్నంతసేపూ వెంకట్రామయ్య కూతురి వంటను మెచ్చుకుంటూనే వున్నాడు

'ఇంత బాగా వంట చెయ్యడం ఎక్కడ నేర్చుకున్నావ్ తల్లీ! వంకాయకూర ఎంత బాగుందో తెలుసా! వంటావిడ చేసే వంట తిని నా నోరు చచ్చిపోయిందమ్మా! నీకింత బాగా ఎవరు నేర్పారమ్మా!"

ప్రక్కన కూర్చుని భోజనం చేస్తున్న రవి–

"నేనే నేర్పాను మావయ్యా!" అన్నాడు నవ్వుతూ!

"ఏమిటీ తినడమా!" అంది శారద వెక్కిరింపుగా

"అది రాదుగా అమ్మాయి గారికి! సరేగానీ మధ్యాహ్నం పకోడీలు చెయ్యి" అన్నాడు రవి ఆర్డరు వేస్తున్నట్టు!

"నేనేం చెయ్యను. నువ్వు చెయ్యమనగానే నేనెందుకు చెయ్యాలి?"

"అదేం ప్రశ్న! నేను చెయ్యమన్నాను నువ్వు చెయ్యాలి అంతే!వుల్లిపాయలు బాగా వేసి చెయ్యి!" అన్నాడు రవి పెరుగు వేసుకుంటూ.

అతని అధార్టి చూసిన శారదకి మండిపోయింది

"నేను చెయ్యనంటే చెయ్యను!" అంది చేతిలో ని గరిటె గిన్నెలోకి విసిరేస్తూ!

"సరేగానీ! కారం ఎక్కువ వెయ్యకుండా చెయ్యి!" రవి నవ్వుతూ చెయ్యి కడుక్కుని లేచాడు

'నాన్నా! చూడు!" ఇంకేం చెయ్యాలో తోచక తండ్రికి ఫిర్యాదు చేసింది శారద

"చూస్తూనే వున్నానమ్మా! మీ ఇద్దరికీ రేపు మాఘమాసంలో పెళ్ళి చేస్తే బాగుంటుందని చూస్తున్నా!" అన్నాడాయన సీరియస్‌గా.

శారద ఆ మాటలకు సిగ్గుపడింది.

సంగతము

శివుని భుజసీమ సర్పమ్ము చెలగుచుండు
కృష్ణుసిగజేరి బర్హమ్ము కెరలుచుండు
వల్కలము రాము మెయిమీద వఱలుచుండు
మఘవ కరమున ఒక ఎమ్ము మలయుచుండు

పిడక జత తట్ట ఆతప పీడనుండు
అశ్మసార సాంగత్యమ్ము నందినంత
అగ్ని సమ్మెట వ్రేటుల నందుచుండు
కుకవులను జేరి కవితలు కుములుచుండు

పూల సంగతి దారమ్ము పుణ్యసతుల
కొప్పులను జేరి నవ్వుల కులుకుచుండు
నల్లి నేస్తాన మంచమ్ము నలగుచుండు
సంగతము బట్టి యోగమ్ము సాగుచుండు

– కనమలూరు వెంకట శివయ్య

ఛో! నాన్నా!' అంటూ చేతుల్లో ముఖం దాచుకుంది శారద

మూడు గంటల వేళ!

శారద రవి చెయ్యమన్న పకోడీలు వెయ్యడానికి స్టౌ ముందు కూర్చుంది

రవి చెప్పినట్లుగానే కారం తక్కువ వేసి- పుల్లిపాయలు ఎక్కువ వేసి చెయ్యసాగింది

రవి నిద్రలేచి వంటింట్లోకి వచ్చాడు

'ఏయ్! శారదా! పకోడీలు అయ్యాయా?' అనడిగాడు

అయ్యాయి కానీ అవి నీకోసం కాదు నాకూ, నాన్నకూ' అంటూ నవ్వుతూ పళ్లెం స్టౌ ప్రక్కన పెట్టింది

నాకు పెట్టకుండా తింటావా! ముందిటివ్వు!' రవి శారదని ప్రక్కకు నెట్టి పకోడీల పళ్లెం తీసుకుని నవ్వుతూ .

'నాకు పెట్టకుండా ఇప్పుడెలా తింటావో చూస్తాను' అన్నాడు

శారద ఆ తోపుకి వెళ్లి మూకుడు మీద పడింది మూకుడు తిరగబడింది వేడి వేడి నూనె శారద ముఖం మీద, చేతుల మీద చిందింది

శారద ఆ బాధకి 'కెవ్వు' మని కేకవేసి వెనక్కి పడిపోయింది

శారదా! నా మూలంగానే నీకిలా ...ంది నన్ను క్షమించవా" అన్నాడు దీనంగా రవి!


'చ! ఏమిటి బావా! ఆ మాటలు ... వుంది ... కావాలని చేశావా! అలా ఎప్పుడూ అనుకోకు!' అంది శారద నొప్పులుంటూ!


తన మీద కోపంతో- తనని బాగా తిడుతుందనుకున్న- శారద అలా అనేసరికి శారద మీద మరింత అభిమానం కలిగింది రవికి

'శారదా! నువ్వెంత మంచిదానివి!' అన్నాడు

రవి ఇప్పుడు – కాలేజీకి వెళ్లిన సమయం తప్ప మిగిలిన సమయమంతా శారద దగ్గరే గడుపుతున్నాడు తన వలన శారద అలా అయింది కాలేజి చదువుకు దూరమైంది అనే బాధతో రవి శారదని పూర్వం కంటె రెట్టింపు ప్రేమతో చూస్తున్నాడు

నెల రోజులకు శారద పుండ్లు పూర్తిగా తగ్గాయి కాని ముఖంమీద మెడమీద- చేతుల మీద నల్లటి మచ్చలు ఏర్పడ్డాయి ఆ మచ్చలతో అందమైన ఆమె శరీరం అతి వికారంగా తయారయింది స్టౌ ముందు పడ పొడవాటి జడ సగం కాలిపోయింది





వూహించని ఈ సంఘటనకి రవి కంగారు పడిపోయాడు చేతిలోని పళ్లాన్ని అవతలకు విసిరేసి క్రింద పడిపోయిన శారదని ఎత్తి పట్టుకుని

'మావయ్యా! మామయ్యా!" అంటూ బిగ్గరగా అరిచాడు.

అప్పటికే శారద పూర్తిగా స్పృహ తప్పింది!

★ ★ ★ ★ ★

తిరిగి శారద కళ్లు తెరిచేసరికి హాస్పటల్ తెల్లటి గోడలు కనబడ్డాయి తల త్రిప్పి చూసింది తన వేపే ఆత్రంగా చూస్తున్న అత్తయ్య- మావయ్య- తండ్రి- రవి కనబడ్డారు

శారద కళ్లు తెరవడం చూసి అందరి ముఖాలు వికసించాయి రవి- శారద చేతిని పట్టుకుని. ..

శారదా! ఎలా వుంది?" అనడిగాడు

శారద ఏదో చెప్పబోయింది కానీ మాట రాలేదు వెంకట్రామయ్య శారద ప్రక్కన కూర్చుని తల నిమరసాగాడు శారద నీరసంగా కళ్లు మూసుకుంది.

వారం రోజుల తర్వాత శారదని ఇంటికి తీసుకొచ్చారు కాలిన పుండ్లు కొద్దిగా తగ్గాయి కొన్నాళ్లపాటు బెడ్‌మీదే వుండాలని చెప్పారు డాక్టర్లు

శారద ప్రాణాలతో తిరిగొచ్చినందుకు అందరికీ చెప్పరాని ఆనందంగా వుంది

తనిలా అందవిహీనంగా తయారయినందుకు- శారద మొదట బాధపడినా రవి చూపే అభిమానం- ఆప్యాయతలో ఆ బాధని మరచిపోయింది

తనెలా వుంటే ఏం? తన బావ తనని ప్రేమిస్తున్నాడు తన కది చాలు! అనుకుని తృప్తిపడింది

శారదని ఒంటరిగా వుంచడం లేదు రవి ఒంటరిగా వుంటే- అనవసరమైన ఆలోచనలతో క్రుంగి పోతుందని- శారదని సినిమాలకూ, షికార్లకూ తీసుకెళ్లేవాడు రవి సాహచర్యంతో శారదకి రోజులు క్షణాల్లా గడుస్తున్నాయి తన బాధని- దిగులుని- పూర్తిగా మర్చిపోయింది

రవి బి కామ్ పాసయ్యాడు

యూనివర్సిటిలో ఎమ్ కామ్‌లో చేరాడు క్రొత్త స్నేహితులు- క్రొత్త వాతావరణం! క్రొత్తగా స్కూటర్ కొనుక్కున్నాడు! క్రొత్త యూనివర్సిటీ వాతావరణానికి పూర్తిగా అలవాటు పడకముందే- ఒక సంఘటన జరిగింది! ఆ సంఘటన అతని జీవితాన్ని ఒక సరిక్రొత్త మలుపు తిప్పింది!

(ఇంకాఉంది)

వ్యక్తిగతం



ఫ్రెంచి నవలా రచయిత క్లాడ్ సైమన్ (72)కి చిట్ట చివరికి ఈ ఏడాది సాహిత్యంలో నోబెల్ బహుమతిని స్వీడిష్ అకాడెమి వారు ప్రకటించారు గత రెండు దశాబ్దాలుగా ఆయనకి ఈ బహుమతి కొద్దిలో తప్పిపోతూ ఉండటం వల్ల ఇప్పుడిది కొత్తగా ఏమి అనిపించలేదు 1950వ దశకంలో, 60వ దశకంలోని తొలి సంవత్సరాలలో రచయితగా ఆయన పేరు మారు మ్రోగింది పారిస్‌లో చదువుతున్న సైమన్ పెయింటర్ కావాలనుకున్నారు స్పానిష్ అంతర్యుద్ధంలో పనిచేశారు అనంతరం ఫ్రెంచి సైన్యంలోని అశ్విక దళంలో చేశారు 1940లో బందిగా జర్మనీ వారికి పట్టుబడినా తప్పించుకుని తిరిగి ఫ్రెంచి ప్రతిఘటన ఉద్యమంలో చేరారు ఈ అనుభవాలని అన్నిటినీ ఆయన తమ నవలలలో ప్రతిబింబింప చేశారు □



డేవిడ్ హువాంగ్ (9) అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని హూస్టన్‌లో ఉన్న సెయింట్ థామస్ విశ్వ విద్యాలయంలో రెండవ సంవత్సరం విద్యార్థి మొదటి ఏడాది కూడా ఇతను మంచి మార్కులతో ఉత్తీర్ణుడైనాడు ఇతనికి ఈ సెమిస్టర్‌లో 16 గంటలు ఆర్గానిక్ కెమిస్ట్రీ, జీవశాస్త్రం కాలిక్యులస్, మైక్రో కంప్యూటర్ (గ్రాఫిక్స్) ఉంటాయి శస్త్ర వైద్యుడు కావాలన్నది ఇతని ఆశయం కానీ ఆ వృత్తిని చేపట్టటానికి తనకి 21 ఏళ్ళు వచ్చేవరకూ ఆగాలికదా అంటున్నాడు. అమెరికా వలస వెళ్ళిన థాయ్ దంపతులొకరి ఏకైక సంతానం ఇతను మాట్లాడటం కూడా సరిగా రాని రెండేళ్ల వయసులోనే చదవగలిగేవాడు నాలుగేళ్ళ ప్రాయంలో ఇతని ఐ క్యూ 159 ఉన్నట్లు తేలిందట సాధారణంగాబాగా తెలివైన వారిలో ఇది 140 ఉంటుంది ఎనిమిదేళ్ళు నిండేసరికి హైస్కూలు చదువు పూర్తి చేశాడు స్నేహితులలో అన్ని వయసులవారూ ఉన్నా అయిదారు ఏళ్ల పిల్లలతో కలిసి, సైకిల్ తొక్కుతూ ఉంటాడు కార్టూన్‌లంటే ఇష్టపడే ఇతనికి ఉడీ ఉడ్ పెకర్, హీ – మాన్ స్కూబీ దూ అంటే మరి ఇష్టం □

వారఫలం

22–11–1985 శుక్రవారం నుండి 28–11–1985 గురువారం వరకు

★ **మేషం :** అయినదేమో అయింది ఇకనైనా వ్యాపార విషయంగా జాగ్రత్త వహించాలని, నిశ్చయించు కొంటారు శుభ సూచనయేగా' వ్యాపార సంబందంగా అఖండమైన మేలు జరుగేవారం స్త్రీలకు విద్యా సంబందంగా పెంపు, కొందరకు ఉద్యోగరీత్యా ప్రమోషన్' కలదు

★ **వృషభం :** ముఖ్యులను కలసి కొంటారు, కోరిక ప్రకారం, అంతా సుముఖంగా జరుగుతుంది ఏదో పోగొట్టుకొన్నట్లు వారమంతా బాధపడుతారు, మీ యత్నాలు వైజ్ఞానికరంగాన, వ్యాపారరంగాన శుభదాయకంగా నెరవేరగలవు స్త్రీలకు సుఖశాంతులు, ఆనందం ఉత్సాహాలకు లోపం లేదు

★ **మిధునం :** దూరపు బంధువులు యింటికి రావటం వారి కొరకు వారమంతా శ్రమించటం, ధన రూపంగా కూడా వ్యయించటం అనుభవానికి రాగలదు చాల మందికి అనుకోకుండా ప్రయాణాలు తగులుతాయి స్త్రీలకు ఉద్యోగ పెంపుకై చేసే యత్నాలు ఫలిస్తాయి

★ **కర్కాటకం :** ఆరోగ్యభాగ్యానికి తోడు, వ్యాపారరీత్యా లాభించే మార్గమున్నది పత్రికా విలేఖరులకు ఉద్యోగ యత్నాలకు దిగే వారికి, శుభ కార్య ప్రస్తావనలు జరుప ఉవ్విళ్ళూరే-వారికి అనుకూల దినాలు స్త్రీలకు అనవసరంగా గొడవలు రావచ్చు, ఒకవేళ బంధువర్గ రీత్యా కావచ్చు

★ **సింహం :** ఎంత యత్నించినా, యిదివరకు ఒక్క అడుగైనా ముందుకు పోని వ్యవహారాలు, ఎంత యత్నించినా రావలసిన డబ్బు అందకపోవటం లాంటి అవరోధాలు ఈ వారంలో తొలగి పోతాయి స్త్రీలకు అప్రయత్న ధనలబ్ధి, ఉద్యోగరీత్యా ప్రగతికి అనుకూలం

★ **కన్య :** నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది అయినవారితో మాట పట్టింపులు రానున్నవి బాగా ధనాదాయం గల వారమే వారాంతాన ఆశించిన డబ్బు అంది, అవసరాలు తీరుతాయి అన్ని విధాలా విజయవంతమయిన వారంగా గ్రహించాలి స్త్రీలకు వృత్తి ఉద్యోగాలందు ప్రగతి కనిపించి తీరుతుంది, గ్రహించండి

★ **తుల :** నూతనాంశాలు గ్రహిస్తారు నూతన వ్యక్తులు అనుకొనని సాయం చేస్తారు, మిమ్ము విమర్శిస్తారుకూడ అయిన వారి సంబంధం కొరకు కొందరు తాపత్రయ పడి విఫలు లవుతారు స్త్రీలకు కొందరకు వాహనయోగ మున్నది, దనాదాయ మున్నది

★ **వృశ్చికం :** మీవలన సాయం పొందుతూ మిమ్ము విమర్శించే వారుంటారు వ్యాపారరీత్యా చాల మంది యిబ్బంది పడగల వారం చిత్ర నిర్మాతలు, భారీ వ్యాపారస్తులు జాగ్రత్తగా సంచరించాలి స్త్రీలకు ఉద్యోగరీత్యా ఆశించిన విధంగా మేలు జరుగ నున్నదని గ్రహించాలి

★ **ధనుస్సు :** విద్యార్థులకు విలేఖరు లకు, కళారంగాన ప్రసిద్ధి గలవారికి, గాయక వర్గానికి సర్వానుకూలమయిన వారం చాల మంది యింట శుభ ప్రస్తావన లుంటాయి అన్నివిదాలా విజయవంతమైన వారం స్త్రీలకు ఊహించని విధంగా మేలు జరుగ గలదనీ, డబ్బు చేతికి అందగలదనీ గ్రహించాలి

★ **మకరం :** గత కొన్ని వారాలుగా జరుగని కొన్ని విషయాలు ఈ వారం సానుకూలం కాగలవు చాల కాలంగా అందని డబ్బు అనుకోకుండా అందనున్నది భారీ వ్యాపారం చేసేలాగైనా జాయింటు వ్యాపార మయినా జాగ్రత్త పడాలి ఏదో ఆపద వెన్నాడు చున్నదని గ్రహించాలి స్త్రీలకు రచయితలకు, గాయనీ వర్గానికి అనుకూల వారం

★ **కుంభం :** సుఖశాంతులకు, ధనా దాయానికి సాహితీ రంగాన ప్రగతికి అవకాశం గలవారం శుభం మీ యింట జరుపు కొనుటకు అవకాశ మున్నది వ్యవహార రీత్యా కూడా అనుకూలం స్త్రీలకు ఉద్యోగ రీత్యా సదవకాశాలు లభ్యం కాగలవు

★ **మీనం :** అనుకూల వారం, ఆదాయ మున్నది, అయినవారితో వివాహ సంబంధాల విషయం ప్రస్తావనకు రాగలదని చెప్పుటకు ఆక్షేపణ లేదు చాల మందికి ఉద్యోగ వృత్తులందు ప్రగతి ఏర్పడనున్నది ఏదైనా ప్రభుత్వం నుండిగాని, యితరుల నుండిగాని రాదగిన మొత్తం ఉంటే రానున్నది స్త్రీలకు వస్తువులు సేకరించు కొనుటకు, సాహితీ రంగాన పెంపు పొందుటకు అవకాశం గల వారం

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



వనభోజనాలు
సేఖర.. చిత్తుల.
ఈసారి కాకి ఎత్తుకెళ్ళిందంటే నా పూరీ కాదయ్యా... ...!?!
నువ్ వనభోజనాలకి గొడుగెందుకు తెచ్చుకున్నావో ఇప్పుడర్థమైంది!!
ఇక్కడయినా నువ్ వడ్డించవోయ్... ...!!!
వనభోజనాలకని తీసుకొచ్చి ఇలా అడవిలో వదిలేతే— యుడం నీకు న్యాయం కాదు లక్ష్మణా!!
పూర్కో మావా.. మనకి వనభోజనాలేంది.. మనం రోజూ చేసేది అదేగా...?!!
వనభోజనాలంటూ అందరు అడవుల్లోకి పోతున్నారుగా! మనం ఈ నెల రోజులు పట్నంలో భోజనం చేద్దాం!!
బార్ & రెస్టారెంట్
స్వాగతం
FOREST DEPT

అమృతహస్తం

ద్విభాష్యం రాజేశ్వరరావు

కామాక్షమ్మగారి ఆనందానికి అవధుల్లేవు!!!

ప్రకాశం దగ్గరనుండి ఉత్తరం వచ్చింది!

పోస్ట్‌మేన్ చేతిలోని కవరు అందుకొని, చింపుతూ వుంటే హర్షాతిరేకంతో ఆమె చేతులు వణికేయి! ఉత్తరంలోని విషయం అవగతమయ్యేసరికి మనసు పురివిప్పిన నెమలికి మల్లే నృత్యం చేసింది!

ఆలోచనలు అందాల హరివిల్లులయ్యాయి!!

ఉత్తరం మరోసారి చదువుకుంది ఆవిడ!

"అమ్మకు నమస్కారములు

నేనూ, మీ కోడలు, చిరంజీవి ఇందు కలిసి బెంగుళూరు వెళ్తున్నాం దారిలో 'బ్రేక్ జర్నీ' చేసి మన వూళ్ళో ఒక పూట ఆగుతాము ఈ విధంగానయినా నిన్నూ, నాన్నగారినీ చూడటం అవుతుంది ఇరవై అయిదో తారీఖు ఉదయం మెయిల్లో దిగి, అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి వెళ్ళిపోతాం. నాన్నగారు ఆరోగ్యంగా వున్నారని తలుస్తాను. ఆయనకి నా మీద కోపం తగ్గిందనుకుంటాను - ప్రకాశం'

ఉత్తరం మడిచి గబగబా అడుగులేసుకుంటూ లోనికి వెళ్ళింది కామాక్షమ్మగారు!

వెనుక వరండాలో కవాచీ బల్లమీద తీరుబడిగా కూర్చుని, పొగాకు కాడకు ఈనె తీసి, పొత్తి జాగ్రత్తగా తయారుచేసి దానిని ఆకు మధ్యలో ఉంచి, దివిటీలా పెద్ద చుట్ట తయారుచేసే ప్రయత్నంలో వున్నారు విశ్వనాథంగారు!

రెండు మైళ్ళ దూరంలోని పట్నం హైస్కూల్‌లో తెలుగు పండితుని హోదా వెలిగించి, పదేళ్ళ క్రితం రిటైరయ్యేరాయన! అర్జనలో వున్నంత కాలం ఆయన సంపాదనలో నాలుగో వంతు లంకపుగాకు చుట్టలకు ఖర్చయ్యేది! రిటైరయిన తర్వాత పింఛను డబ్బులో సగం వీటికే ఖర్చవుతోంది అయితే గ్రామంలో స్వంత లోగిలివుండటం వలన, ఇతర బాదరాబందిలు ఏవీ లేకపోవటం వలనా - సంసారం సుఖంగానే గడిచిపోతోంది!

విశ్వనాథం గారికీ, కామాక్షమ్మగార్కి ఏకైక సంతానం ప్రకాశం!

ప్రకాశం మెరికలాంటి కుర్రాడు!

ప్రతి క్లాసులోనూ 'ఫస్టు రేంకు'లో నిలబడి ఇంజనీరింగు సీటు సంపాదించాడు! కోర్సు పూర్తయిన వెంటనే బొంబాయిలో ఒక ప్రవేటు కంపెనీలో చేరి తొందరలోనే మూడువేల రూపాయల జీతగాడయ్యేడు!

అంతవరకూ విశ్వనాథం గారికి ఏ విషయంలోనూ పేచీ లేకపోయింది! అయితే - ప్రకాశం ఉద్యోగంలో చేరిన ఏడాదిలోనే అసలు గొడవ ఆరంభమయింది! మంచి సంబంధం చూసి కొడుక్కి పెళ్ళి చెయ్యాలని తపనపడిపోయారు ఆయన తాను ఎన్నో ఉత్తరాలు రాసినా పెళ్ళి విషయం వాయిదా వేస్తూ వుండటం చూసి మనసులో కాస్త అనుమానం కలిగింది ఆయనకు!

తన అనుమానం నిజమే అని తెలిసిన రోజున విశ్వనాథంగారు ఆగ్రహోదగ్రులయ్యారు!

కొడుకు తన మాట కాదని, అదెవతో బెంగాలీ అమ్మాయిని పెళ్ళి చేసుకున్నందుకు అగ్నిహోత్రావధానుల్లా మండిపడ్డారు!

'ఆ వెధవ నా కడుపున చెడబుట్టేడు' అంటూ ధుమధుమలాడేరు!

'వాడికీ నాకూ ఇక ఏ సంబంధంలేదు' అంటూ వీరావేశంతో ఊగిపోయేరు

'వాడికి తర్పణ విడిచి తద్దినాలు పెట్టేస్తాను!' అంటూ విరుచుకుపడ్డారు.

భర్త కోపం చూసిన కామాక్షమ్మగారు గజగజ వణికిపోయింది.

ఆయన కోపం సంగతి ఆమెకు బాగా తెలుసు!

ఆ తర్వాత -

కొత్త పెళ్ళాంతో వారం రోజులు గడుపుదామని ఇంటికొచ్చిన ప్రకాశం - ఒక్క గంటలోనే - తిరుగు ప్రయాణం కట్టాల్సి వచ్చింది!

విశ్వనాథంగారు ప్రకాశం వైపు కన్నెత్తి చూడలేదు! పన్నెత్తి పలుకలేదు!!

ప్రకాశం ఆ పరిస్థితిని భరించలేకపోయాడు!

అమ్మా! నేనూ మా ఆవిడా ఇక్కడ ఒక వారం రోజులు గడుపుదామని వచ్చేం! కానీ నాన్న కోపం చూస్తే ఈ ఇంట్లో మాకు స్థానం లేనట్లే కనిపిస్తోంది! ఆయన కోపం తగ్గేక వీలు చూసుకుని మళ్ళీ వస్తాం." అంటూ ఎంత బతిమిలాడినా వినకుండా భార్యను తీసుకుని, వచ్చిన గంటలోనే బయలుదేరి బొంబాయి వెళ్ళిపోయేడు ప్రకాశం!

ఆ రోజున కుమిలి కుమిలి ఏడ్చింది కామాక్షమ్మగారు! తర్వాత – అయిదు సంవత్సరాలు కాలగమనంలో కలిసిపోయేయి! ఈ అయిదు సంవత్సరాలలోనూ భర్తకు ప్రకాశం మీద కోపం తగ్గించటంలో కృతకృత్యురాలయింది ఆవిడ

దాని పర్యవసానంగానే మూడు నెలల క్రితం నుండీ ప్రకాశాన్ని బయలుదేరి రమ్మనమని పదేపదే ఉత్తరాలు రాయసాగింది – అదీ భర్త అనుమతితోటే!!

ఇదిగో – ఇన్నాళ్ళకు ప్రకాశం, కోడలు, మనవరాలు కలిసి బయలుదేరి వస్తున్నారు!!

చుట్టిన పొగ చుట్ట పళ్ళ మధ్య బిగిస్తూ విశ్వనాథంగారు తల ఎత్తి కామాక్షమ్మ వంక చూసేరు! అరక్షణంలో ఆమె చేతిలోని ఉత్తరాన్నీ, ఆమె ముఖంలోని ఆనందాతిశయాన్నీ గ్రహించేరు!"సుపుత్రుడు ఉత్తరం రాశాడేమిటి?" అన్నారు యథాలాపంగా.

"అబ్బాయీవాళ్ళు రేపు ఉదయం మెయిల్లో వస్తున్నారు " అంటూ విషయం వివరించి చెప్పింది. ఆ తర్వాత మెల్లగా "...ఆఖరి రోజుల్లో వున్నాం .వాడి మీద కోపం చూపించకండి..." అంటూ ఏదో చెప్పబోయేలోగా " . నీ ఒక్కతెకే వాడి మీద ప్రేమ ఒలికి పోతున్నట్లు మాట్లాడకు.. " అంటూ మరి ఆ సంభాషణ పొడిగించటం ఇష్టం లేనట్లు కవాచీ బల్ల మీద నుండి లేచి, కండువా భుజం మీద వేసుకుని వీధిలోకి వెళ్ళిపోయేరు! భర్త అమాత్రం మాట అన్నందుకే ఆమె మనసు ఆనందంతో ఉప్పొంగి పోయింది!

ప్రకాశం, వాళ్ళూ రావటానికి ఇంకా పదహారు గంటలు మాత్రమే వ్యవధి వుంది! మధ్యాహ్నం ఒక్కపూటా భోజనం చేసి వెళ్ళిపోతారు వాళ్ళు! వాడి కిష్టమయినవన్నీ రేపే చేసి పెట్టాలి!

తన చేతులతో వండి, వాడికి తినిపించి ఎంత కాలమయిందో!? ప్రకాశానికి ఇష్టమయిన పదార్థాలన్నీ జ్ఞప్తికి తెచ్చుకుని, చకచకా కార్యరంగంలోకి దిగింది ఆవిడ! ఆ వడల కోసం చాయమినపప్పు నానబెట్టింది! బొబ్బట్లు చెయ్యటానికి శెనగపప్పూ నానబోసింది! పచ్చిమిర్చి, అల్లం తరిగేసి, కరివేపాకు తురిమి పులిహోర కలపటానికి రంగం అంతా సిద్ధం చేసింది. కందిపప్పు వేయించి కందిగుండ విసిరి, ఉప్పుకారం సమతూకంలో కలిపింది! ఎర్రగోంగూర మిరపళ్ళతో కలిపి పచ్చడి చేసింది! వెళ్ళేటపుడు సీసాల్లో సర్ది ఇవ్వటానికి వీలుగా మరింత తయారు చేసింది! నెలరోజులు నిలవ వుండటానికి ఇంగువ కాచిన నూనె ఓ అర్ధ పావు పోసి, పచ్చడి సీసాల్లోకి సర్దింది!!!

రేపు, కూర ఏం వండాలి?!

కాకరకాయల్లో గింజలు తీసేసి, ఉల్లి కారం కూరి వండితే - ఎంతో ఇష్టంగా తింటాడు ప్రకాశం! మెంతికారం పెట్టి గుత్తి వంకాయ కూర వండితే, మరి ఇష్టం వాడికి!!

శెనగపప్పుకు కొబ్బరి కోరు చేర్చి, పోపు తగిలిస్తే వదలకుండా తింటాడు! బెండకాయ వేపుడంటే ప్రాణం వాడికి!!

ఆనవకాయ తెలకపిండి పెట్టి వండితే సరేసరి!!!

వీటిలో ఏవేవి వండటం???

అంతలోనే ఆమెకు చటుక్కున గుర్తుకు వచ్చింది - అరటిదూట కూర, ఆవపెట్టి వండితే ప్రకాశానికి మహా ఇష్టమని!! పట్నంలో చదువుకునే రోజుల్లో - ఇంటికి వచ్చినప్పుడల్లా అరటి దూట కూర వండమని వేధించుకు తినేవాడు ప్రకాశం!

బొంబాయిలాంటి మహానగరంలో అరటి దూట ఎక్కడ దొరుకుతుంది? ఎన్నాళ్ళయిందో వాడు ఆ కూర తిని!

ఆ ఆలోచన రావటమే తరువాయి పనిమనిషి చేత పెరట్లో అరటిచెట్టు కొట్టించి బోదెలు వలిపించేసింది. నవనవలాడుతున్న దూటను బయటకు తీయించింది.

విశ్వనాథంగారు చీకటి పడ్డాక ఇంటికి వచ్చి మండువాలో కామాక్షమ్మగారు పడుతున్న హైరానా చూసి విస్తుపోయారు! ఒక వారగా తిరగలి చుట్టూ గోనె పట్టామీద ఒలికిపోయిన కందిగుండ, మరో మూల తుంపి పారేసిన ఎర్ర గోంగూర కాడలు, వలిచి పారేసిన అరటి దొప్పలు; గిన్నెలలో నానబెట్టిన రకరకాల పప్పులు; మరొక వంక పళ్ళెంలో సిద్ధం చేసిన మిర్చి, అల్లం ముక్కలు, ఇదంతా చూసి విశ్వనాథం గార్కి మతిపోయినట్లయ్యింది!

"ఏమిటి హడావుడి?' అంటూ భార్య వంక చూసేరు

పనిలో నిమగ్నమయిపోయిన కామాక్షమ్మ గార్కి భర్త మాటలు విన్పించలేదు

అరటిదూట చకచకా చక్రాల్లా తరుగుతూ, బయటకు వస్తున్న దారాలాంటి పీచును చూపుడు వేలికి చాకచక్యంగా చుట్టుకుంటూ, మోచేత్తో నుదుట పట్టిన చెమట ఒత్తుకొంటూ, ఒగరుస్తూ, కత్తిపీట ముందు కూర్చున్న కామాక్షమ్మగార్ని చూస్తే జాలి కలిగింది విశ్వనాథం గార్కి!

"కాముడూ! ఏమిటిదంతా?" అన్నారు

కామాక్షమ్మగారు మెల్లగా తలెత్తి చూసేరు!

చెమటకు ముక్కు మీదుగా జారిపోతున్న కుంకుమను చిటికెన వేలికి చీర చెంగు తగిలించి సుతారంగా తుడుచుకున్నారు! తుడవగా మిగిలిన కొద్దిపాటి కుంకుమ పొడి, చెమటతో కలిసి ముక్కుకు బిగించిన తెల్లని ఒంటి రాయి పొడి నత్తుమీద నిలబడి కెంపులా మెరుస్తోంది!

ఆవిడ కన్నులనిండా వెలుగు!!

అంతవరకూ పనివలన కలిగిన అలసటను - భర్త 'కాముడూ' అని పిలవటంతో - మరిచిపోయారు! తనపై ఎంతో జాలి కల్గిన క్షణంలో తప్ప తనను అలా సంబోధించడని ఆవిడకు తెలుసు!!

"కాముడూ! నీకు మతిపోలేదు కద! ఏమిటీ హైరానా అంతా?" మళ్ళీ అడిగారాయన

"రాక రాక ఎన్నేళ్ళ తర్వాతో వస్తున్నాడు వాడికి ఇష్టమైనవి నాలుగూ చేసి పెడదామని!"

"బాగుంది నీవరుస! వాడు వుండేది ఒక్క పూట! ఆ ఒక్క పూటలోనూ వాడి చేత అయిదు సంవత్సరాల తిండీ తినిపించేద్దామనుకుంటున్నావేమిటి? . ' మాటలు క్షణంసేపు ఆపి చేతిలోని చుట్ట నుసి దులుపుతూ " అయినా, నీ వెర్రిగానీ, ఈ పల్లెటూరి తిళ్ళు వాడు తింటాడా? ఇవన్నీ ఏనాడో మరిచిపోయి వుంటాడు!" అన్నారు

ఈ మాటలతో కామాక్షమ్మగారు డీలాపడిపోయారు కొంతసేపు! అంతలోనే మళ్ళీ ధైర్యం పుంజుకొని "పట్నవాసంలో వున్నంత మాత్రాన




వంటలు.......

బాంబినో పాయసం

1 కప్పు బాంబినో వెర్మిసెల్లిని
1/4 కప్పు నెయ్యి
5 కప్పుల కాచిన పాలు
3 చుక్కల ఏలక్కాయల రసం
1/4 కప్పు డ్రై ఫ్రూట్ ముక్కలు
రుచికి చక్కెర

బంగారు గోధుమ చాయ వచ్చే బాంబినోను నేతిలో వేయించాలి. కాచిన పాలు పోసి సన్నసెగ మీద పాలూ బాంబినో బాగా మెత్తబడే వరకు ఉంచాలి. చక్కెర, ఏలక్కాయలు రసం 3 చుక్కలు వేసి బాగా కలిపాలి. డ్రైఫ్రూట్ ముక్కలు మీద పరచాలి



వాడికి ఇష్టమయిన రుచులు మారిపోతాయేమిటి? మీరు మరీ చెబుతారు" అంది నిరసనంగా

విశ్వనాథంగారు చిన్నగా నవ్వుతూ అన్నారు" మన ప్రాణాలన్నీ వాడి మీదే పెట్టుకుని పెంచి పెద్దవాణ్ణి చేశామా? చివరకు ఏం చేశాడు? బెల్లం ముక్కలాంటి బెంగాలీ అమ్మాయి కనుపించగానే మనల్ని మరిచిపోయేడు హు! ఈపాటికి వాడు ఏ ఎండు చేపలో తిని అఘోరిస్తూ వుంటాడు! నీ అరటి దూట కూర ఎవడిక్కావాలి?"

మాటలు ముగించి గబగబా పెరట్లోకి వెళ్ళిపోయారు

కామాక్షమ్మగారి మనసు కొంతసేపు విలవిల్లాడింది అంతలో నే-

'ప్రకాశం అలా మారిపోడు!' అని మనసుకు సర్ది చెప్పింది!

ఇల్లంతా ఊడ్చి ముగ్గులు పెట్టి నడుం వాల్చేసరికి రాత్రి పన్నెండు దాటి పోయింది!

* * * * *

ఉదయం నాలుగ్గంటలకు పక్కమీద నుండి లేచిందే తడవు వంటింట్లో కర్రల పొయ్యి రాజేసింది కామాక్షమ్మగారు!

పట్నానికి ఎనిమిదిన్నరకు రైలు వస్తుంది! అంటే - తొమ్మిదో గంటకల్లా వాళ్ళు ఇక్కడకు చేరుకుంటారు. అప్పటికి వంట తెముల్తుందో, తెమలదో అని ఆవిడ భయం!

వంటయిపోతే, ఆ నాలుగ్గంటల సేపూ వాడితో కబుర్లు చెప్పొచ్చు! కోడలు భాష నేర్చుకుందో, లేదో!

ఇందూకి తెలుగు వచ్చునో, రాదో!!

అయిదు గంటల సమయంలో - కంచు గ్లాసుడు కాఫీ గటా గటా త్రాగేసి - పై మీది ఉత్తరీయం సవరించుకుని, చుట్ట ముట్టిస్తూ బయటకు వెళ్తున్న భర్త వంక చూస్తూ "తొందరగా వచ్చెయ్యండి, అబ్బాయీ వాళ్ళూ తొమ్మిది గంటలకు

"అమృతహస్తం"

వచ్చేస్తారు కదా!" అంది ఆవిడ

"ఒసి నీ ఇల్లు బంగారంగానూ, నేను వెళ్ళేది బహిర్దేశానికి! బెంగుళూరు కాదు!" అన్నారు నవ్వుతూ

"వచ్చేటప్పుడు ఎవరితో నో మాటల్లో పడి ఇల్లు మరిచిపోతారు! అందుకని చెప్తున్నాను .. అయ్యో .. నా మతిమరపు మండ! .. మరిచేపోయాను చూశారా? , ఎనిమిది గంటలకు బట్టల కొట్టు తెరుస్తారు . కోడలికి మంచి చీర, రవికెల గుడ్డ తీసుకురావాలి ఆ చేత్తోనే మనవరాలికి ఓ గౌను గుడ్డ మరిచిపోవద్దు . " అంటూ పొగనిండి పోతున్న పొయ్యి ఊదటానికి వంటింట్లోకి పరుగు పెడుతున్నట్లే వెళ్ళిందామె !

భార్య వెళ్ళిన వంకే రెండు క్షణాలు వింతగా చూస్తూ వుండిపోయారు విశ్వనాథంగారు!

తర్వాత వీధి వైపుకు కదిలిపోయారు!!!

* * * * *

రావల్సిన సమయం రానే వచ్చింది! టాక్సీలో ప్రకాశం, కోడలు, మనవరాలు దిగేరు! గుమ్మం దగ్గర వాళ్ళను ఆపి దిష్టి తీసి లోనికి తీసుకువచ్చింది కామాక్షమ్మగారు

ప్రకాశం బాగా చిక్కిపోయినట్లు కన్పించేడు ఆమె కంటికి!

కోడలు "నమస్తే కామాక్షి అత్తయ్యగారూ" అంటూ ఆరంభించి మాటలు తడుముక్కుంటూ తెలుగులో నే మాట్లాడింది

బుట్టబొమ్మలా వున్న ఇందూని చూస్తూ వెర్రిదానిలా వుండిపోయింది కామాక్షమ్మగారు కొంతసేపు

"నాన్నా! మీ ఆరోగ్యం బాగుందా?" అన్నాడు ప్రకాశం.

'ఆ! ఆ! ఏదో! బాగానే వుంది' అన్నారు పొడిగా విశ్వనాథంగారు

మనసు రాజీ పడినా మాటలు బయటకు రావటానికి కొన్ని సెకనులు అవసరమయ్యాయి

ఆ టాక్సీ ఎందుకు? పంపించెయ్!" అన్నారు మళ్ళీ

'వుండేది నాలుగ్గంటలే కదా! వెయిటింగ్ చార్జెస్ ఇచ్చేస్తాను! ఫర్వాలేదు!' అన్నాడు ప్రకాశం

కామాక్షమ్మగారు మూడు గ్లాసులతో కాఫీ తెచ్చారు!

"కాఫీ ఆయన వంటికి పడదు! నేనూ -ఇందూ అసలే తీసుకోం!" అంది కోడలు. కామాక్షమ్మగారు విస్తుపోయారు!! 'అర గంటకోసారి కాఫీ త్రాగే ప్రకాశానికి కాఫీ పడకపోవటమేమిటి?' అనుకున్నారు

"ఆయన కాంప్లాన్ తాగుతారు నేనూ, ఇందూ బోర్నవిటా త్రాగుతాం పాలు వుంటే పంచదార వేసి ఇవ్వండి, చాలు!" అంటూ బేగ్‌లోంచి కాంప్లాన్, బోర్నవిటా డబ్బాలు తీసి పైన పెట్టింది కోడలు

కామాక్షమ్మగారు తెచ్చిన పాలుతో కాంప్లాన్ కలిపి భర్తకు ఇచ్చింది

తర్వాత తనూ, ఇందూ బోర్నవిటా కలుపుకుని త్రాగేరు

ఆ దృశ్యం చూసి రెండు క్షణాలు కామాక్షమ్మగారి మనసు బాధతో మూల్గింది! – అయితే స్నానాలు పూర్తయ్యాక వంటింట్లో భోజనం ముందు కూర్చున్నాక, కోడలు పిల్ల చేసిన హడావుడి మాత్రం, కామాక్షమ్మగార్కి మతిని పోగొట్టింది!

కంచంలోనూ, ప్లేట్లలోనూ సర్దిపెట్టిన వంటకాలన్నీ చూసి "కామాక్షి అత్తయ్యగారూ!ఇవన్నీ ఏమిటి?' అంది అదోలా ముఖం చిట్లించుకొంటూ!"

ప్రకాశం ఆమెకు పేరు పేరునా వంటకాలను గురించి వివరాలు అందించేడు

"మైగాడ్! ఇవన్నీ మీరు తింటారా? నో నో . అత్తయ్యగారూ! ఇవి ఆయన వంటికి పడవు!" అంటూ బాంబు పేల్చింది. క్షణం ఆగి

'బ్రింజాయిల్ అయనకి ఎలర్జీ . టేమరిన్ రైస్ అసలే పడదు . బొబ్బట్లు! మిన్స్ . టెరిఫిక్ స్వీట్ అసలే షుగర్ కంప్లెయింట్ వచ్చే ఏజ్ ఓహ్! రెడ్ ఛిల్లీస్ ఇన్ చెట్ని డైరెక్ట ఛిల్లీస్ . ఎలా తింటారు? . అల్సర్ ఫారమ్ అయిపోతుంది . . వద్దె .. మిన్స్ వెరి ఇన్ డైజెస్టివ్ సబ్‌స్టెన్స్! ." అంటూ పేరు పేరునా ప్లేట్లలోని వస్తువుల వంక చూపుడు వేలితో చూపుతూ వాటిని దూరంగా తోసేసింది!!!

ఆఖరున దూటకూర వంక చూపిస్తూ "ఇది ఏమిటి?" అంది.

"అది అరటి దూట . ఐ మీన్! ..." అంటూ దానికి సరియైన ఇంగ్లీషు బెంగాలీ పదాలు తెలియక కొంతసేపు బుర్ర గోక్కుని తర్వాత అరటి చెట్టుని చేత్తోనే వలిచినట్టు నటించి దూట ఎలా తీస్తారో,


మొదలెట్టండి యివాళే– 6 వారాల్లో చూడండిక–

వంటిఛాయను మెరుగుపరిచే క్రీమ్

క్లియర్-టోన్

మీ రంగురూపాల్ని కొత్తదనంతో రూపొందిస్తుందిక

1వ వారం




కోమలమైన చర్మం కేవలం మూడు రోజుల్లో!

2వ వారం



మొటిమల గుర్తులు పోతున్నాయి...
అబ్బ ఎంత హాయి!

3వ వారం




చూసావా, మోచేతులు నిగనిగలాడుతున్నాయి
అప్పుడే,

4వ వారం



"నీ ముఖానికి చాయవచ్చి మెరుస్తోంది"
అంది ఓ మిత్రురాలు.

5వ వారం



ఎందరిలోకెళ్ళినా, నాదిటే చర్మం.

6వ వారం



ఇప్పుడు నేనున్నా క్లియర్.టోన్ బృందంలో!

క్లియర్-టోన్‌లోని అద్వితీయ సూత్రీకరణ, మీ చర్మానికి మరింత మెరుపునిస్తూ మరింత మెరుగైన చాయతో రూపొందిస్తుంది. సున్నితంగా. అంతేకాదు. క్లియర్-టోన్‌లో గల ఒక ప్రత్యేకమైన పదార్థం, అసహ్యమైన ఆ మచ్చల్ని పోగొడుతుంది. దీనిలోగల ప్రభావమైన 'మాయిశ్చరైజర్' మీ చాయను ఇతరులు మెచ్చుకునేంతగా మెరుపునూ, మృదుత్వాన్నీ ఇస్తుంది. ఇదంతా కేవలం 6 వారాల్లో!

చర్మాని ఆ ఫలితాలు అలాగే వుండటానికోసం క్లియర్-టోన్‌ని రోజుకు రెండుసార్లు రాసుకుంటూ వుండండి, ఇంట్లోనూ, ఎండలో బయటికి వెళ్ళినప్పుడూ.

మెరుగైన ఫార్ములా
తిరుగులేని ఫలితం



క్లియర్-టోన్ మెరుగైన వంటిఛాయలోని రహస్యం—సహజమైన రీతిలో

లండన్ • పారిస్ • న్యూయార్క్

daCunha/NICL/76/85-TL-R

అమృతహస్తం

దూట అంటే ఏమిటో, ఆమెకు అర్ధమయ్యేలా చెప్పేడు ప్రకాశం!

ఆ వివరాలు వినగానే అతి అసహ్యంగా ముఖంపెట్టి, దాదాపు కెవ్వున కేక వేసినంత పని చేసింది కోడలుపిల్ల!!!

"బఫెలో ఫీడ్ అది! మీరు తింటారా?" అంటూ భర్త వంక నిరసనగా చూసి, ఆ ప్లేటు దూరంగా జరిపేసింది ఆమె.

ప్రకాశం ఒక్క నిమిషం దెబ్బతిన్నట్టు ఆమె వంక చూసి, మౌనంగా వుండిపోయాడు. కోడలు పిల్ల మాటలకు అర్థాలు పూర్తిగా బోధ పడకపోయినా, వాటిలో తినటానికి వచ్చేవి ఏమీ లేవని నిర్ధారించిందని మాత్రం కామాక్షమ్మగార్కి అర్థమయిపోయింది!! జరిగే తతంగం అంతా తనకేమీ పట్టనట్టు పుగాకు ఈనెలు తీస్తూ కవాచీ బల్లమీద కూర్చుని చూస్తున్నారు విశ్వనాథంగారు!

కోడలుపిల్ల కంచందగ్గరనుండి లేచి చకచకా వెళ్ళి తన ఎయిర్‌బేగ్‌లోనుండి నాలుగు ఏపిల్సు, ఒక పాదవాటి బ్రెడ్, జామ్ సీసా బయటకు తీసింది!

"బొత్తిగా కేలరీస్ లేని తిండి తింటే ఎలాగ? అసలే మీ ఆరోగ్యం అంతంత మాత్రం! డాక్టర్ సతీష్ ఘోష్ మొన్న ఏమి చెప్పారో గుర్తు లేదా మీకు?!" అంటూ గబగబా ఆపిల్సు తరిగి పళ్ళెంలో సర్దింది. తర్వాత బ్రెడ్ స్లయిసెస్‌కు జామ్ అతి తక్కువగా రాసి రెండేసి కలిపి కంచాల్లో పేర్చి పెట్టింది!

"అవి తినేసి, కొంచెం కర్డ్ రైస్ తినండి!" అంటూ, "కామాక్షి అత్తయ్యగారూ! ఇవన్నీ వండినందుకు థేంక్స్! ఇవేవీ ఆయనకు సరిపడవు!.... కాస్త "కర్డ్" ఇవ్వండి!" అని మాట్లాడటం ముగించి ఇందూకి ఆపిల్ ముక్కలు అందించింది

కామాక్షమ్మ గార్కి కాళ్ళ కింద భూమి చీలిపోతున్నట్టు అన్పించింది.

"నిన్న సాయంకాలం నుండీ తాను పడిన కష్టమంతా వృధాయేనా?" అనుకుంటూ కొంతసేపు కొయ్యలా నిలబడి పోయింది!

"పెరుగు తెచ్చి వడ్డించు!" విశ్వనాథం గారి మాటలతో ఈ లోకంలోకి వచ్చి వంటింట్లోకి కదిలింది! పెరుగు గిన్నె తెచ్చి వాళ్ళ దగ్గర పెట్టింది!! కోడలు పిల్ల పెరుగు గిన్నె దగ్గిరకు తీసుకుని, ముట్టుకుంటే కందిపోతుం దన్నట్టు, పై మీగడను జాగ్రత్తగా తొలగించి, లోపలి పెరుగు మాత్రం రెండే రెండు చెమ్చాలు ప్రకాశం కంచంలోనూ, మరొక చెంచా ఇందూ కంచంలోనూ విదిల్చింది!!!

మూలుగుతున్న మనసును మరి సంబాళించుకో లేకపోయింది కామాక్షమ్మ గారు! "ఆ పైమీగడ తీసి ప్రకాశానికి వడ్డించమ్మా! మీగడ ప్రకాశానికి ఎంతో ఇష్టం! నువ్వు కూడా తిను.... ఎంతో రుచిగా వుంటుంది! ఎదిగే పిల్లలకు మరీ మంచిది!.... ఇందూకి పెట్టు! ..." కాస్త కటువుగానే అంది ఆమె ఈ మాటలు!

కోడలు పిల్ల చిరునవ్వు నవ్వేసింది!!

"కామాక్షి అత్తయ్య గారూ! థేంక్యూ!! మీగడ నిండా "ఫేట్" వుంది! అది తింటే "కెలొస్ట్రల్ వేల్యూ" పెరిగి పోతుంది!" అంది సుతారంగా!

చక్కగా పిడకలతో "దాలి" పెట్టి కాచిన కమ్మని గేదెపాలు తోడుపెడితే, దానిమీద ఎర్రగా ఇంత మందాన గూడు కట్టే మీగడలో, అద్భుతమయిన్న రుచి వుందని మాత్రమే కామాక్షమ్మ గార్కి తెలుసు కానీ, "ఫేట్" వుందని తెలీదు!!

కమ్మని పెరుగూ అన్నం తృప్తిగా తింటే పెరిగేది ఆరోగ్యమే కానీ, మరేదో పెరిగి పోతుందంటోంది కోడలు పిల్ల!! అదేమిటో అసలు అంతు చిక్కలేదు కామాక్షమ్మగార్కి!

భోజనాలు పూర్తయిపోయాక –

"అమ్మా! నువ్వూ, నాన్నా బొంబాయి వచ్చెయ్యండి!" అన్నాడు ప్రకాశం!

"యూ ఆర్ వెల్‌కం అత్తయ్యగారూ!" అంది కోడలు పిల్ల!

"ప్లీజ్! డూ కమ్ గ్రేండ్‌మా!" అంది ఇందూ!

"ఈ వూరికి అలవాటు పడిన వాళ్ళం! వదిలేసి రావటం అంత సులువా?" అంటూ తేలిగ్గా నవ్వేశారు విశ్వనాథం గారు.

సామాన్లు సర్ది టేక్సీలో చేర్చేడు ప్రకాశం!

బయలుదేర బోయేముందు కామాక్షమ్మగారి పాదాలకు వంగి నమస్కరించేరు ఇద్దరూ! కొత్త బట్టలు పెట్టి కన్నీళ్ళతో సాగనంపేరు వాళ్ళని కామాక్షమ్మ గారు!

టాక్సీ కదిలి పోయింది!!!

దిగులుగా లోనికి వచ్చిన కామాక్షమ్మ గార్కి, వంటింట్లో గిన్నెల నిండా మిగిలి పోయిన పదార్థాలు చూస్తే కళ్ళ నీళ్ళపర్యంత మయింది!

"కావుడూ!...." భర్త పిలుపు విని చీర చెంగుతో కళ్ళు ఒత్తుకుంది!

".... వయసొచ్చేవరకూ వాడి అవసరాలు,

రుచులు నువ్వు చూసుకున్నావ్! ఇపుడు వాడి పెళ్ళాం చూసుకుంటోంది! ఇందులో దిగులు పడటానికి ఏమి లేదు" అన్నారు విశ్వనాథం గారు, భార్యను అనునయించే ధోరణిలో.

"లేదండీ! వాడెప్పుడూ నాకు అద్దాల్లో బిడ్డడే! తిండి సరిగ్గా కుదరక చిక్కి సగమయ్యాడు చూడండి! .." అంది గొణుగుతున్నట్టు!

"సర్లే. అనవసరంగా దిగులుపడకు!.. . నేను పెద్దిరాజు గారింటికి వెళ్ళొస్తాను!.... నువ్వు భోజనం కానియ్! .." అంటూ కండువా పైమీద వడేసుకుని, బయటకు నడిచేరు విశ్వనాథంగారు!

వంటింటి గుమ్మం గడప దగ్గర అలాగే కూలబడి పోయారు కామాక్షమ్మ గారు, వండిన వంటకాల వంక చూస్తూ!!

అలా ఎంత సమయం గడిచి పోయిందో, ఆవిడకే తెలీదు!!!

వీధిలో కారు హారను "ఖయ్యి"మని మ్రోగటంతో ఆలోచనల నుండి తెప్పరిల్లి అటు చూసేరు!

హడావుడిగా లోనికి వచ్చేడు ప్రకాశం!

కాలి బూట్లు విప్పి ఒక వారగాపడేస్తూ, "అమ్మా! అన్నం వడ్డించు నాక్కు! నా అదృష్టం కొద్దీ రైలు రెండు గంటలు లేటు! పర్సు మరిచి పోయానని చెప్పి చక్కా వచ్చేను! అరటిదూట కూర వేసి నువ్వే కలుపు! ఎన్నాళ్ళయిందో నీ వంట తిని!!.... బొంబాయిలో చప్పిడి వంటతో జిహ్వ చచ్చి పోయిందనుకో! .. బొబ్బట్లలో నెయ్యి వెయ్యటం మరిచి పోకు! . ఇందాకటి మిగడపెరుగు కూడా కంచం దగ్గర పెట్టు . కాళ్ళూ చేతులూ కడుక్కుని వచ్చేస్తాను!..." అంటూ హడావుడిగా తువ్వాలు తీసుకుని పెరట్లోకి పరుగెత్తిన ప్రకాశం వంక మతి పోయినట్లు చూస్తూ వుండిపోయారు కామాక్షమ్మ గారు!

అది "కలయో, వైష్ణవ మాయయో" అనిపించింది కొంత సేపు!

తర్వాత – కామాక్షమ్మ గారి మదిలో ఆనందతరంగాలు ఉవ్వెత్తున లేచిపడ్డాయి! సంభ్రమంతో ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగేయి!

గబగబా లేచి వెళ్ళి పీట వాల్చి, కంచం పెట్టి, అన్నం వడ్డించేరు!

మూడు నిమిషాలు తర్వాత –

వీధిలో ఆగి వున్న కారు వంక సంభ్రమంగా చూస్తూ, ఇంట్లో అడుగు పెట్టిన విశ్వనాథం గారు, వంటింట్లోని దృశ్యం చూసి కొంతసేపు అలాగే నిలబడి పోయారు!

కూర అన్నం కలిపి ముద్దలు చేసి ప్రకాశం నోటికి అందిస్తోంది కామాక్షమ్మ గారు!!

ఊహ తెలిసేక, సుమారు యాభయి అయిదేళ్ళ జీవితంలో, ఆయన కంట నీరు తిరిగిన గుర్తు లేదాయనకు!!!

కానీ– ఆ క్షణంలో, ఇందుపగింజలంత కన్నీటి బొట్లు కనుకొలకుల్లో నిలిచి, ఆయన కనులు మసక బారేయి!!! □

స్త్రీల హక్కులు—బిడ్డల సంరక్షణ

భారత రాజ్యాంగ పీఠికలో దేశ ప్రజలకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కలుగజేయవలెనని ఆశయం వెలిబరచబడింది.

జాతి, కుల, మత, స్త్రీ, పురుష, విచక్షణలు లేకుండ అందరు ఎన్నికలలో పాల్గొనటం, బీదవారికి వైద్య సౌకర్యాలు, చదువులు చెప్పించటం మొదలయినవి ప్రభుత్వం చాలా చేసింది. ఇంకా చేయటానికి ప్రయత్నిస్తున్నది. ఇవి రాజకీయ, ఆర్థిక న్యాయాలు. అందరికి సమాన హక్కులు కల్పించబడినవి. సాంఘిక న్యాయం అనే శీర్షిక క్రింద నిబంధన 15, 16, లలో జాతి, కుల, మత, స్త్రీ, పురుష భేదం లేకుండ ప్రభుత్వం ఉద్యోగాలలో అవకాశాలు కల్పించ గలుగుతున్నది. స్త్రీ, పురుషులు ఒకే ఉద్యోగం చేస్తుంటే వారికి ఒకే జీతం ఇవ్వవలెనని చట్టాలున్నవి. స్త్రీ, పురుషుల మధ్య హెచ్చు తగ్గులు లేకుండుటకై కొన్ని చట్టాలు చేయబడినవి. హిందూ సాంప్రదాయానుసారం స్త్రీకి తండ్రి ఆస్తి మీద హక్కులేదు. పిల్లలులేని విధవకు తనకు సమ్మతమైన పిల్లను కాని, పిల్లవాన్ని కాని దత్తత తీసుకొనుటకు హక్కులేదు. ఇటువంటి లోపాలను తీర్చేందుకు చాలా చట్టాలు చేయబడినవి. ఆదేశాలు ఏవిధంగా ఉన్నను కొన్ని చట్టాలు స్త్రీలను చిన్నచూపు చూస్తునే ఉన్నవి పురుషులకే ప్రముఖ పాత్ర నిస్తున్నవి ఇటువంటివాటిలో హిందూ మైనారిటీ అండ్ గార్డియన్ షిప్ చట్టం 1956 ఒకటి

సెక్షను '6' ప్రకారం భార్యా, భర్తల మధ్య కలహాలు వచ్చి కుటుంబం విచ్చిన్నమైనప్పుడు మైనరు బిడ్డల పర్యవేక్షణ తండ్రికే ఇచ్చారు. ఈ సెక్షను క్రింద భార్యా, భర్తలు విడిపోయినప్పుడు మైనరు మగపిల్లవాని, లేక అవివాహిత ఆడపిల్ల పర్యవేక్షణ తండ్రి క్రింద ఉంటుంది. అనగా ఈ విషయంలో స్త్రీల హక్కు పురుషుల హక్కులతో సమానంగా లేదు.


భర్తలేని స్త్రీ కఠిన ఆర్థిక దుస్థితిలో కూడ పిల్లలను ప్రేమతో పెంచగలదు కాని, భార్యలేని పురుషుడు ఆర్థికంగా మంచి పరిస్థితిలో ఉన్నప్పటికి పిల్లలను అంత ప్రేమతో పెంచలేడు. ఇది లోకంలో మనం చూచేదే. సెక్షన్ '6' ప్రకారం తల్లి ఆర్థికంగా మంచి పరిస్థితిలో ఉన్నప్పటికి, తండ్రి ఆర్థికంగా దుస్థితిలో ఉన్నా పిల్లల సంరక్షణ తండ్రికే ఇవ్వబడింది. ఇటీవల వచ్చిన కోర్టు కేసులలో భార్యాభర్తల మధ్య కలహాలు వచ్చి భర్త, భార్యను ఇంటినుండి గెంటివేసి పసిపిల్లలను తనదగ్గర ఉంచుకొని భార్యను హింసించినవి చాలా ఉన్నవి. భర్తచేత నిరాకరించ బడటమే కాక స్త్రీ బిడ్డల ప్రేమకు కూడ దూరమవుతుంది. ఆమె జీవితం దిశదిశల అంధకార బంధురమే.

ఢిల్లీలోని వర్షామల్హోత్రా అనే 30 ఏండ్ల స్త్రీ ప్రేమ వివాహం చేసుకుంది. ఆమె నెలకు 1500 రు. సంపాదిస్తుంటే అతను నెలకు 10,000 రు. ఆర్జించుతున్నానని చెప్పి ఆమెను మోసగించి పెండ్లి చేసుకున్నాడు. ఇది అతని తల్లి, దండ్రులకు నచ్చలేదు పెండ్లి ఐన మొదటి సంవత్సరము నుండే అత్తమామలు, భర్త ఆమెను హింసించటం మొదలు పెట్టారు. పుట్టింటి నుండి పదివేల రూపాయలు ఇంకా తెమ్మని నిర్బంధ పెట్టారు. ఆమె తన ఆఫీసులో అందరితో మాట్లాడు తున్నదని పరపురుషులతో స్నేహం చేస్తున్నదని అనుమానంతో ఆమెను ఉద్యోగం మాన్పించాడు. కాన్పు తర్వాత ఆడపిల్ల పుట్టినదనే నెపంతో ఇంకా హింసించారు. రెండు నెలల పసికందును తామే ఉంచుకుని భర్త, అత్తమామలు వర్షను కట్టు బట్టలతో ఒక నాటి ఉదయం ఇంటి నుండి నెట్టి వేశారు. ఆమె పుట్టిల్లు చేరింది.

వర్షకు ఏమి చేయవలెనో తోచక కోర్టులో దావా వేసింది. ఒక స్నేహితుని సలహా ప్రకారం సుప్రీంకోర్టుకు ఒక అర్జీ పెట్టింది ఆమె అర్జీలో "పిల్లకు తానే పాలిస్తున్నానని, తన పాలు ఎండిపోకుండ యంత్ర సహాయంతో ఆ పాలను పిండి వేయుస్తున్నానని" ఆమె వ్రాసింది. ఆమె ఆరోపణలను నమ్మి ఆ అర్జీని హెబియస్ కార్పస్ పిటీషన్ క్రింద తీసుకుని సుప్రీంకోర్టువారు తండ్రిని పిలిపించి చంటి బిడ్డను తల్లికి ఇప్పించారు. కనీసం వారానికి రెండు రోజులు అయినా తనకు పిల్లను ఇప్పించవలెనని అడిగిన తండ్రి కోరికను కూడా వారు నిరాకరించారు

1956 చట్టరీత్యా బిడ్డల సంరక్షణ తండ్రి కిచ్చినా తండ్రి అవినీతి చేష్టలు, దుండగిడు తనాన్ని చూపించితే సుప్రీంకోర్టు వారు బిడ్డ సంరక్షణ తల్లి కిచ్చారు. సురేందర్ కేసులో భార్య, భర్తలు ఇంగ్లండులో ఉద్యోగాలు చేసేవారు. వీరికొక కొడుకు పుట్టాడు ఇద్దరి మధ్యలో తీర్చరాని అంతఃకలహాలు ఏర్పడినవి. భార్యను హత్య చేయించవలెనని ప్రయత్నం చేశాడని నేరం మీద ఇంగ్లండులో అతనికి మూడేండ్లు శిక్ష వేశారు ఆమె అతనిని "జామీను" మీద విడిపించింది. ఆమె ఉద్యోగానికి వెళ్లినప్పుడు పిల్లవాడిని తీసుకుని దొంగ పాసుపోర్టు మీద దొంగతనంగా ఇండియాకు వచ్చాడు. భార్య వేసిన కేసులో హైకోర్టు వారు భర్త తల్లిదండ్రులు స్థితిమంతులని, చిన్న ఉద్యోగం చేస్తున్న తల్లి కొడుకును తగు జాగ్రత్తలో చూడలేదని, అందువలన పిల్లవాని సంరక్షణ సెక్షను '6' క్రింద తండ్రికి ఇచ్చారు. ఈ తీర్పును గర్హిస్తూ సుప్రీంకోర్టు తండ్రి అవినీతి పరుడనిన్ని, భార్య భర్తపై చాలా ఉదార బుద్ధి చూపినా ఆమెను మోసగించి ఆమె ఇంట్లోలేని సమయంలో పిల్లవానిని తీసుకుని వచ్చాడని, ఈ కారణాల వల్ల, తండ్రి కొడుకు రక్షణకు అనర్హుడని అన్నారు. సెక్షన్ '6' తండ్రిని సంరక్షకుడుగా చేసినా మైనరు బిడ్డ క్షేమం దృష్ట్యా తండ్రి అనర్హుడని, తల్లికి ఆర్థిక స్తోమత లేకపోయినా ఆమె ప్రేమతో బిడ్డను అభివృద్ధిలోనికి తీసుకు రాగలదని ఆ బిడ్డకు ఆమె ప్రేమయే సకల ఐశ్వర్యాలని అంటూ కుర్రవానిని తల్లికిచ్చారు.

రాజేష్కుమార్—అమరవతి భారతి, ల కేసు ఇంకొక ఆశ్చర్య కరమైంది. భార్య కాలేజీ లెక్చరరు, భర్త కూలివాడు. వీరికి ఒక కొడుకు పుట్టాడు. భర్త ఆమెను చాలా హింసించేవాడు. ఒకనాడు నెలల




కొడుకును తీసుకుని భర్త ఇల్లు విడిచి పారిపోయాడు. ఆమె హైకోర్టులో 'హెబియస్ కార్పస్ పిటిషన్' వేస్తే దానికి జవాబుగా కొడుకు ఎక్కడ ఉన్నది తనకు తెలియదని అబద్ధం చెప్పాడు. అప్పు సుప్రీం కోర్టుకు వచ్చింది. సుప్రీం కోర్టు వారు పోలీసు ఎంక్వయిరీ చేయించితే పిల్లవాడిని ఢిల్లీలో అతని చెల్లెలు దగ్గర దాచినట్లు తేలింది. కోర్టులో అసత్యం చెప్పి కోర్టు ఆజ్ఞను ధిక్కరించాడనే ఆరోపణతో కారాగార శిక్ష విధిస్తారని భయపడి భార్య కాళ్ళపైన పడ్డాడు. ఆమె ఔదార్యాన్ని ప్రకటించి తన భర్తను రక్షించమని కోర్టును కోరింది. ఆమె ఔదార్యాన్ని ఎంతగానో ప్రశంసిస్తూ సుప్రీంకోర్టు ఇకముందైనా సత్ప్రవర్తన చూపమని మందలిస్తూ భర్తను క్షమించారు.

బిడ్డ సంరక్షణ తండ్రిదా? తల్లిదా? అనే ప్రశ్నపైన కొన్ని కోర్టులు బిడ్డయొక్క క్షేమమే గాని తదితర విషయాలేవీ పరిశీలించరాదని అన్నారు. కాని కొన్ని హైకోర్టులు తండ్రికే మైనరు సంరక్షణ ఇస్తున్నారు. ఒక కేసులో 16 ఏండ్ల కుర్రవాడు పుట్టినప్పటి నుండే తల్లితో ఉండేవాడు. తండ్రి శ్రీమంతుడు. తల్లి ఉదరపోషణకై బట్టలు కుట్టుకొనేది. కుర్రవాడిని కోర్టువారు అడిగితే తల్లితోనే ఉంటానన్నాడు. కాని హైకోర్టు వారు తండ్రికే అతని సంరక్షణ నిచ్చారు.

1956 చట్టం హిందువులకే వర్తిస్తుంది. ఇతర మతాల వారికి గార్డియన్సు అండ్ వార్డ్సు చట్టం 1890 వర్తిస్తుంది. హైదరాబాదులోని ఒక ముస్లిం భార్య, భర్త విడిపోయారు. విడాకులప్పుడు కుర్రవాడిని తల్లికిచ్చారు. ముస్లిం 'లా' ప్రకారం 7 సంవత్సరముల వయస్సు తర్వాత పిల్లవాని సంరక్షణ తండ్రికి వస్తుంది. తండ్రి కుర్రవాని సంరక్షణకు అసమర్థుడని నిరూపించినప్పుడే తల్లికిస్తారు.

ఈ కేసులో తల్లి విడాకుల తర్వాత మరొక వివాహం చేసుకుని దేశం వదిలి వెళ్ళింది. పిల్లవాడు మాతా, మహుల ఇంట్లో ఉండేవాడు. వారు శ్రీమంతులు. వారు అతని సంరక్షణ భారం వహిస్తామన్నారు. కుర్రవాడు కూడ తండ్రి-- సవతితల్లి దగ్గరకు వెళ్ళను సమ్మతించలేదు. తల్లి అతనికి అరేబియా నుండి డబ్బు పంపేది. అయినప్పటికి హైకోర్టు వారు అతని సంరక్షణ తండ్రికిచ్చారు. ఈ తీర్పును చాలామంది వ్యాఖ్యానించారు.

సుప్రీంకోర్టు , కొన్ని హైకోర్టులు , బిడ్డ యోగక్షేమం దృష్ట్యా బిడ్డను తల్లికి యిచ్చినా క్రింద కోర్టులు సెక్షన్ '6' ను **అక్షరాల** అమలుపరుస్తూ **బిడ్డను తండ్రికే** ఇస్తారు. మర్కట, కిశోర న్యాయం, **కచ్ఛప కిశోర** న్యాయం వలె బిడ్డలు తల్లి **సంరక్షణలో,**



తల్లి పెంపకంతో అభివృద్ధికి వచ్చినంతగా **తండ్రి,** సవతి తల్లుల సంరక్షణలో అభివృద్ధికి రారు. **స్త్రీ,** పురుషులకు సమాన హక్కులున్నవని పదే పదే నొక్కి వక్కాణించినా కొన్ని చట్టాలలో స్త్రీకే అన్యాయం జరుగుతున్నది. అమర భారతి కేసువంటి కేసులలో తల్లి బిడ్డను పెంచి పెద్దవాడిని చేయగల విద్య, ఉద్యోగము, ఆర్థిక స్తోమత, ఉన్నా తండ్రి నిరక్షరకుక్షి, అవినీతి పరుడైనా సెక్షను '6'ను అక్షరాల చదివితే తండ్రే బిడ్డ సంరక్షణకు అర్హుడౌతాడు. చాలా పరిస్థితులలో తల్లి నుండి విడదీయబడిన బిడ్డ మానసికంగా మిక్కిలి దెబ్బతింటాడు. తండ్రి ఐశ్వర్యవంతుడయినా, పరస్త్రీతో కాని, లేక రెండవ భార్యతో కాని కాపురం చేస్తున్నప్పుడు బిడ్డ జీవితం దుర్భరమవుతుంది. పద్మజ వంటి కేసులో సుప్రీం కోర్టు కాబట్టి మిగిలినవి ఏం విచారించకుండా బిడ్డను ముందుగా తల్లికప్పగించారు. ఈ పరిస్థితిలోని ప్రతి సుప్రీంకోర్టు, హైకోర్టులకు వెళ్ళటం దుర్లభం. చట్టంలోనే తగిన సవరణలు చేసి కట్టుదిట్టాలను చేయటం చాలా ముఖ్యం.

పార్లమెంటు ఈ విషయాన్ని గురించి దీర్ఘంగా పరిశీలించి సెక్షను '6'లో తగిన మార్పులు తీసుకొని రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

—పాలపర్తి భుజంగరావు.

ఢిల్లీ మెరిలో తెలుగు సాంస్కృతిక సంఘం వారు వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు. సందర్భంగా తీసిన చిత్రం.



సీరియల్

కాంచన సౌధం

రాపినూతల సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

కాలం భారంగా దొర్లిపోతోంది.

విశ్వం హాస్పటల్ 'ఇనాగ్యురేషన్' ఫంక్షన్ బ్రహ్మాండంగా జరిగిపోయింది

అయితే ... ఆ సమయంలో చౌదరి, మమతా యాత్రల నెపంతో వారం రోజుల పాటు ఎటో వెళ్లిపోయారు హతాశుడైపోయాడు విశ్వం

ఫంక్షన్ కొచ్చిన అతని తల్లిదండ్రులు కూడా ఆశ్చర్యపోయారు విషయం ఆ నోటా ఈ నోట చూచాయగా విన్నారు కానీ ఎందుకో. విశ్వం రాయుడి గారింట్లో చేరడం 'మాత్రం' వాళ్ళిద్దరికీ ఏమాత్రం నచ్చలేదు. అదే చెప్పారు కొడుకుతో

అన్నింటికీ మౌనంగా వుండిపోయాడతను. అతనికి ఆ పరిస్థితి ఎంత నరకంగా ఉందో ఎవరికీ తెలియదు మమత కోసం అతని కళ్ళు అనుక్షణం వెతుకుతూనే ఉంటాయి అయితే ఆమె అతని కంట పడనే లేదు!

ఒక్కసారి ఆమెను కలిసి కరువు తీరా మాట్లాడనీ, తిట్టినా సరే . ఆమె దగ్గర కాసేపు గడపాలనీ చేసిన అతని ప్రయత్నాలన్నీ ప్రయత్నాలుగానే ఉండిపోయాయి!

చుట్టుపక్కల పల్లెలందరికీ అతను దేవుడు! అయినా అతనికి తృప్తిగా లేదు! ఏదో వెలితి!

తల్లిదండ్రులు అనేక రకాలుగా చెప్పి మావయ్య వచ్చాక మళ్ళీ వస్తామని వెళ్ళిపోయారు

ఆ మర్నాడే చౌదరి, మమతా దిగారు

చౌదరి మానసికంగా బాగా కృంగిపోయాడు కూతురి కోసం ఉత్సాహం నటిస్తున్నా మనసులోని సుడిగుండాలు మాత్రం పోలేదు

ఆయన్ని కనిపెట్టి వుండటమే మమతకి ముఖ్యమైన పని!

అలాంటి సమయంలో మమతకి జ్వరం వచ్చింది

ఒకటి రెండు రోజులు అదే పోతుందన్నట్టు అశ్రద్ధ చేసింది అయితే జ్వరం తగ్గలేదు. ఎక్కువైంది.

మమతా! బావ దగ్గిరి కెళ్దామా?" మెల్లిగా అన్నాడు చౌదరి

"ఛీ! గభాల్న అంది మమత

"మీరెలాగమ్మా! అంతకన్న మనూళ్లో ఎవరున్నారు?" జాలిగా అన్నారాయన పరవాలేదు నాన్నా! ఈ మాత్రం జ్వరానికే ఏం అయిపోను!" మమత గొంతు బిగిసింది

"అలా కాదమ్మా! "

ప్లీజ్! నాన్నా! . నేనతని మొహం చూడను "

"పోనీ పట్నం వెళ్దాం! "

ఎందుకు నాన్నా "

అంటూ ఏదో చెప్పబోయింది మమత అయితే కూతురి మాటలు విన్లేదు చౌదరి ఆ రోజే జీప్‌లో కూతుర్ని పట్నం తీసికెళ్ళి ఓ నర్సింగ్‌హోమ్ డాక్టర్‌కి చూపించాడు

ఆయన మమతని ఎగ్జామిన్ చేసి –

"టైఫాయిడ్ అనీ, నర్సింగ్‌హోమ్‌లో చేర్చాలనీ అన్నాడు చౌదరి అలాగే చేర్చాడు

కూడా వచ్చిన దాసుని ఆమె దగ్గరుంచి తను ఇంటి కెళ్ళాడు కావల్సినవి తెస్తానని

* * * *

విశ్వం హాస్పిటల్లో బిజీగా ఉన్నాడు

పేషెంట్స్ పెద్ద క్యూలో వున్నారు

అలాంటి సమయంలో మంగి వచ్చిందతని దగ్గరికి

"ఏమిటి మంగి?" చిన్నగా నవ్వుతూ అన్నాడు విశ్వం తన పని చూసుకుంటూనే. మంగి నవ్వలేదు

'మీతో మాటాడాలి బాబూ! . ముందు పని కానీండి!" అంది ముభావంగా బైటికెళ్తూ

ఆశ్చర్యంగా చూశాడతను అయినా మాట్లాడకుండా అందర్ని చూసి పంపేశాక... మంగిని పిల్చాడు

"ఈ సంగతి మీకు తెలుసా బాబూ?" లోనికొస్తూనే అంది మంగి.

"ఏ సంగతి?"

"మన మమతమ్మగోరి సంగతి!"

"మమత సంగతా?" హటాత్తుగా అతని కళ్ళల్లోకి కాంతి వచ్చింది మమత పేరు వినగానే

"అవునయ్య!. .మమతమ్మగారి సంగతే!"

"ఏమిటి?"

"ఆరికేం బాగాలేదయ్యా!' బాధగా అంది మంగి

"ఏమైంది?" కంగారుగా అన్నాడతను

"టైపాడ్ జొరమట!"

"అలాగా.. పద! . చటుక్కున లేచాడు విశ్వం

"ఎక్కడికి బాబూ?" గంభీరంగా అంది మంగి

"మమతని చూసి ఏదైనా మందు '

"ఆ అవసరం మీకు లేదు బాబూ!"

జరిగినకథ - 8: మమత, విశ్వంలకు ఒకరంటే ఒకరికి ఆరాధన రాయుడి కూతురు డా. కల్పన కొన్ని రోజులు విశ్వం దగ్గర అసిస్టెంట్‌గా పనిచేస్తానని అడిగితే విశ్వం ఒప్పుకుంటాడు. మమత తన పుట్టిన రోజునాడు సరదాగా పట్నం వెళ్లి రావాలని ప్లాను వేస్తుంది. విశ్వం అందుకు ఒప్పుకుంటాడు కానీ హాస్పిటల్‌లో కల్పనతో మాటల్లోపడి ఆ మాట మరిచిపోతాడు మమతకి బావపై కోపం వస్తుంది విశ్వం కల్పన ప్రేమించుకున్నారని, పెళ్ళికూడా చేసుకోవాలనుకుంటున్నారని దాసు మమతతో చెబుతాడు. ఆమె అతని మాటలు నమ్మింది విశ్వం దగ్గర కల్పన ఫోటో, కల్పన దగ్గర విశ్వం ఫోటో ఉండటంతో మమత వాళ్ళని ఆ విషయం నిలదీసి అడుగుతుంది చౌదరి విశ్వాన్ని శత్రువులా చూస్తున్నాడు. విశ్వం రాయుడిగారింట్లో భోజనం చేస్తున్నాడు ఎలక్షన్‌లలో రాయుడు నెగ్గాడు చౌదరి ఓడాడు మమతకు విశ్వం మీద పగ రెట్టింపయింది

'మంగి!' "

"అవును బాబూ! మమతమ్మగార్ని పట్నం తీసుకెళ్లారంట సౌదరి బాబుగారు!' దిగులుగా అంది

విశ్వం మొహం పాలిపోయింది

"నన్ను ఇంత పగవాడిలా ఎందుకు చూస్తున్నారో అర్థం కావటం లేదు!' నీరసంగా అన్నాడు


"ఆ పరిస్థితుల్లో ఎవరున్నా అలాగే అనుకుంటారు బాబూ!" గంబీరంగా అంది మంగి

చిత్రంగా చూశాడు విశ్వం

'ఏమిటి మంగీ! ఇవాళ చిత్రంగా మాట్లాడుతున్నావ్! వాళ్ళేవో కథలు వూహించుకుని బాధపడితే అది నా తప్పా?' కాస్త ఆవేశంగా అన్నాడు

బాబూ! తమకి చెప్పేపాటి దాన్ని కాను! కానీ . ఒక్క మాటడుగుతాను! కోప్పడరుగా? సూటిగా చూస్తూ అంది మంగి

ఏమిటి?"



అసలు కల్పనమ్మగారికి, తమకీ ఏటి సంబంధం?"

మంగి!" ఆ ప్రశ్నకి బిత్తర పోయాడు విశ్వం.

"కోప్పడమాకండి బాబూ! తెలిసి తెలియందాన్ని అడిగాను మీరు కాస్త ఇవరంగా సెప్తే తృప్తిగా ఎల్లిపోతాను!"

విశ్వం క్షణం ఆలోచించి –

'నాకూ, కల్పనకి కేవలం వృత్తి సంబంధమైన పరిచయం అంతే! చిన్నప్పుడు తెలిసినా ఇటీవల ఆమెతో నేను మాట్లాడనే లేదు ఆమెగా వచ్చి పనిచేస్తానంది! సరే అన్నాను అయినా నా వృత్తిలో ఇదేం తప్పుకాదు!" అన్నాడు గంభీరంగా

బావుంది! అలాటప్పుడు ఆరి పోటో మీకాడెందుకుంది?"

'అది నాకు తెలియదని ఆనాడే చెప్పాను! నమ్మకపోతే వాళ్ళ 'కర్మ!" కాస్త ఆవేశంగా అన్నాడు విశ్వం

పోనీ . ఇది సెప్పండి! మీ పోటో కల్పనమ్మ మెళ్లోకెలా ఎల్లింది?'

అది అది నాకెలా తెలుస్తుంది?" తడబడ్డాడు విశ్వం

'నిజమే బాబూ! మీమి మనసుల్లో ఏం వున్నయో ఆ పిచ్చి తల్లికి తెలవ్వుగదా! కనిపించేదంతా సూసింది మనుసిరిగిపోయింది దానికి తోడు సౌదరి బాబుగారోడి పోవటం, ఉరేసుకోబోవటం ఇవన్ని సూశాక మరి ఇరక్తి పుట్టిందామెకి!'

మావయ్య ఉరేసుకోబోయాడా?' తృళ్ళి పడ్డాడు విశ్వం

"అవును బాబూ! ఇయ్యన్ని తమకి తెలవక పోవచ్చు కానీ ఇంకా శానా జరిగాయి బాబూ! అందుకే మమతమ్మ అంత ఇరక్తి సెందింది!' గంభీరంగా అంది మంగి

విశ్వం మనసంతా భారంగా అయిపోయింది. భారంగా వెనక్కి వాలబోయి తృళ్ళిపడి చూశాడు

గుమ్మంలో పాలిపోయిన మొహంతో కల్పన!

ఆమెని చూసి మంగి కూడా క్షణం తికమక పడింది తేరుకుని –'దణ్ణాలమ్మా!' అంది

కాంచనసౌధం

"రండి కల్పనా' అన్నాడు విశ్వం కూడా లేచి ఆమె లోపలి కొచ్చింది

"నేనొస్తాను బాబుగారూ!. మవ(తమ్మగోరి సంగతాలో సించండి'. అరికేవైనా అయితే ఆ సౌదరి బాబుగోరు కూడా బతకరు!" నోట్లో పైట కొంగు కుక్కుకుంటూ వెళ్ళిపోయింధి మంగి

కూర్చోండి కల్పనా!" అన్నాడు విశ్వం అతని హృదయంలో తుఫాను మొదలైంది

కల్పన మౌనంగా కూర్చుంది.

ఆమె ఈమధ్య అక్కడికి రావడం లేదు

"కల్పనా' మెల్లిగా పిల్చాడు విశ్వం రెండు నిమిషాల తర్వాత

'ఏవి(టి?" అన్నట్టు చూసింది కల్పన.

"ఎన్నాళ్ళ నుంచో ఒక మాట అడగాలనుకుంటూనే అడగలేక పోతున్నాను!"

"మిరేం అడగాలనుకుంటున్నారో నాకు తెలుసు' తడారిన గొంతుతో మెల్లిగా అంది కల్పన

'ఏవి(టి?"

"మి ఫోటో నా ఛైన్ లాకెట్‌లో కి ఎలా వచ్చింది! అనేగా?"

"అవును!" అన్నట్టు తలూపాడతను.

"ఈ ప్రశ్న మీ నుంచి ఎప్పుడో ఒకప్పుడు వస్తుందని నాకు తెలుసు కానీ ..'

'చెప్పండి' "

"ఆ. ఫొటో. నేనే దాచుకున్నాను!"

"కల్పనా!"

'అవును డాక్టర్'. నేనే స్వయంగా దాచుకున్నాను' అది మీరు చూపించిన ఆల్బంలో ంచి దొంగిలించి!"

'ఎందుకు?" అతని స్వరంలో కాస్త కఠినత్వం చోటు చేసుకుంది

"ఎందుకంటే. ఏం చెప్పను?. మీరంటే నాకు ఇష్టం!..." నిర్జీవంగా నవ్వింది

'నేనంటే. మీకు ఇష్టమా? నాకు మమతంటే ఇష్టమనీ, ఆమె కూడా నన్ను ప్రాణప్రదంగా ప్రేమిస్తోందనీ. మీకు తెలియదా?"

"తెలుసు!"

"చిన్నతనం నుంచి. ఏమెన్ని కలలు కన్నామో మా పెద్దలు మా మిద ఎన్ని ఆశలు పెట్టుకున్నారో తెలుసా?"

"ఆ!"

ముఖం చిట్లించాడు విశ్వం.

అతనికి మొదటిసారిగా కల్పనంటే ఒక రకమైన ఏహ్యత కలిగింది.

"ఏమైనా కల్పనా! మీరు చేసిందంత మంచి పని కాదు!" అన్నాడు తీక్షణంగా.

"అది నాకు తెలుసు!..'

"తెలిసే నాకు దగ్గిర కావాలని చూశారా?"

". .."

"ఇన్ని తెలిసున్న మీరు .. చిన్ననాటి స్నేహితురాలు అనైనా చూడకుండా ఓ అమాయకురాలికి ద్రోహం చెయ్యాలని ప్రయత్నించారన్న మాట! "

"నేనెవరికీ ద్రోహం చెయ్యలేదు!"

"మరి.. దీన్నేవంటారు?"

"మిస్టర్ విశ్వం! . ఒక్కటడుగుతాను చెప్పండి!" సీరియస్‌గా అంది కల్పన.

"ఏమిటి?"

"నేను మమతగ్గానీ, మరొకళ్ళకి గానీ చేసిన ద్రోహం ఏమిటి?"

" .. "

"ఒక్క ఆ ఫొటో ని గుండెల్లో దాచుకోవడం తప్ప నేను చేసిన మరో అపరాధం చెప్పండి!"

"అది మాత్రం! ."

"తప్పుకాదు! . నా ప్రేమ, ఆరాధన నాలోనే దాచుకున్నాను! దానివల్ల ఎవరికీ నష్టం లేనప్పుడు నా ఆరాధనలో అపరాధం ఏం వుంది? .'

"నష్టం ఎందుకు కాదు! ..ఇప్పుడొచ్చిన మార్పులన్నీ దాని వల్లేగా?"

"కాదు!... నా ఫొటో మి పుస్తకంలో కొచ్చినందుకు!" తీక్షణంగా అంది కల్పన.

"కల్పనా! .. నిజంగా ఆ ఫొటో సంగతి నాకు తెలియదు!" కంగారుగా అన్నాడు విశ్వం.

"మీకు తెలియదని నాకు తెలుసు!" బాధగా నవ్వింది కల్పన.

ఆమెకి విశ్వం మొహంలో అదోలాంటి రిలీఫ్ కనిపించింది

"మరి నా పుస్తకంలో కెలా వచ్చిందది?" తనలో తనే అనుకుంటున్నట్టు అన్నాడు

"నా అంచనా కరెక్ట్ అయితే వీటన్నింటికీ ఆ దాసే కారకుడు!. . అతనికి మి మీద చాలా మంటగా ఉంది!"

"నిజమే... కానీ.. అతను. నా గదిలో కొచ్చి. ."

"ఏం వుంది... ఈ మధ్య మి మావయ్యగారి దగ్గరా, మమత దగ్గరా .. సానుభూతి సంపాయించాడుగా అదిగాక .. ఏ పిల్లల కిచ్చైనా ఆ పని చేయించుండచ్చు!"

"నిజమే!...." అనిపించింది విశ్వానిక్కూడా.

కల్పన కేసి చూడలేనట్టు తల వంచుకుని మౌనంగా కూర్చున్నాడు. రెండు నిమిషాల తర్వాత –

"డాక్టర్!" మంద్రస్వరాన అంది కల్పన.

"ఏమిటి?" అన్నట్టు చూశాడతను.

"ఒక్క మాటడుగుతాను... నిజం చెప్తారా?"

"అడగండి!"

'నాతో నవ్వుతూ ఎంతో సరదగా కబుర్లు చెప్పారు! ఆనందంగా గంటల తరబడి కబుర్లతో కాలక్షేపం చేశాం! అవునా?"

"అవును!. అయితే?"

'అదంతా కేవలం నా ప్రోద్భలం వల్లే జరిగిందా? మీరు వెళ్ళిపోతానంటే బలవంతంగా ఏనాడైనా ఆపానా?" సూటిగా అంది కల్పన


కలం కార్మికులతో కాస్సేపు!


కలం కార్మికులారా,
శబ్ద శిల్పులారా,
మాటల మూర్తులారా!!
మీ మండే ఆలోచనల

మరిగే ఆవేశాల ఆక్రోశాన్ని
నిప్పుల్లా నిగ్గుదేలే పదాలను
సాన బెడుతున్న దెవరు?
నిత్యం బతుకు కొలిమిలో

కాకలు తీరే చేతుల బలం
రగిలి రగిలి
అడుగడుగునా అచ్చుపడే జీవితాక్షరాలు.
మీరు ఏరి పేర్చేవి మాత్రం
ఇప్పటికీ వొట్టి నీడలు!!

-నిఖిలేశ్వర్





"ఛ! ఛ! అదేం కాదు! కంగారుగా అన్నాడతను.

"ఇష్టంగానే కబుర్లు చెప్పారు!"

"అవును కానీ '

"నాకు ప్రేమ లాంటిదేం లేదు! అంటారు అంతేనా?"

విశ్వం మాట్లాడలేదు

"విశ్వం! కంగారు పడకండి! .మీరు నన్ను ప్రేమించలేదనీ, ఎన్నడూ ప్రేమించరనీ నాకు బాగా తెలుసు! .కానీ నా సాన్నిధ్యం మాత్రం మీక్కాస్త హాయినిచ్చింది! దీన్ని మీరు కాదనలేరు!" నమ్మకంగా అంది కల్పన.

విశ్వం సిగ్గుగా తల వంచుకున్నాడు

"ఇందులో సిగ్గు పడాల్సిందేం లేదు డాక్టర్!. అదంతా ప్రకృతి ధర్మం!

నన్ను చూసిన క్షణం మీ కళ్ళల్లోకి వచ్చిన వెలుగు, నాతో మాట్లాడేటప్పుడు మీ వుత్సాహం! .నేను మెచ్చుకుంటుంటే మీరదోలా సిగ్గు పడ్డం నా దృష్టిని దాటిపోలేదు

కానీ నేనదంతా అంత సీరియస్‌గా తీసుకోనేలేదు కారణం అదంతా వయసు తెచ్చిన గిలిగింతేనని నాకు తెలుసు!.

అయినా మీ దగ్గర చేరాను! ఎందుకు?, పర్క్ నేర్చుకుందామని మాత్రమే కాదు! మిమ్మల్ని రోజూ కళ్ళారా చూసుకోవచ్చుని! కొన్నాళ్ళయినా మీ సాన్నిధ్యంలో గడపాలని!" ఒణుకుతున్న గొంతుతో అంది కల్పన

ఆమె కళ్ళ నుంచి నీటి చుక్కలు టపటపమంటూ రాలాయి

"అయామ్ వెరిసారి కల్పనా!" భారమైన గుండెతో అన్నాడు విశ్వం

కళ్ళు సాగరాలైనా పెదవులతో నవ్వింది కల్పన

"అదంతా మర్చిపోండి! జరగాల్సిందాలోచించండి!" అంది ఏదో ఆలోచిస్తూ

"మమతకి. జ్వరంట! '

"విన్నాను!. మీరో పని చెయ్యకూడదూ?"

"ఏవిటి?"

"మీరో సారి ఆమె దగ్గరి కెళ్ళి రండి!"

"నేనా?" భయంగా చూశాడతను.

"ఏమిటి? జీవితాంతం తోడుగా గడపాల్సిన వ్యక్తిని చూడ్డానికి అంత భయపడతారు?" అదోలా నవ్వింది కల్పన

'కానీ నన్ను చూస్తేనే "

"మండి పడుతుందంటారు! నిజమే! ఒకటికి రెండు సార్లు వెళ్తే ఆమె కోపం కచ్చితంగా పోతుంది ఆమె సంగతి నాకు తెలుసు! మిమ్మల్ని ప్రాణాధికంగా ప్రేమించిందామె "

"కానీ "

"డాక్టర్! ఇంకేం ఆలోచించకండి! ..అసలీ పని ఎప్పుడో చెయాల్సింది ఈపాటికి మమతకి మీరంటే ఉన్న అనుమానాలన్నీ పటాపంచలైపోయేవి! లేవండి! ' చనువుగా అంది కల్పన

మెల్లిగా లేచాడు విశ్వం

★ ★ ★ ★

"ఇదిగో! చౌదరిగారూ! మీ అమ్మాయిని కాపాడ్డం ఆ దేవుడి వల్ల కూడా కాదు!' అప్పుడే వచ్చిన చౌదరితో అన్నాడు నర్సింగ్‌హోమ్ డాక్టర్

ఏవిటండీ? ఏమైంది?' కంగారుగా అన్నాడు చౌదరి

"ఏమైందేమిటండీ! మీ అమ్మాయి ఒక్క కాప్స్యూల్ మింగటం లేదు! ఒక్క ఇంజక్షన్ చేయించుకోవడం లేదు! అలాంటప్పుడు ఇక్కడి కెందుకొచ్చినట్టు? చిరాగ్గా అన్నాడు డాక్టర్

'మందు వేసుకోవడం లేదా? తెల్లబోయాడు చౌదరి

అవునండీ! అదేవంటే ఏడుస్తుంది! . అసలేవిటండీ ఈ గొడవ! మందు వేసుకోపోతే .రోగం ఎలా తగ్గుతుంది? డాక్టర్లేం దేవుళ్ళు కాదుగా నోటి మాటతో రోగాలు నయం కావడానికి!"

"సారీ! నేను చెప్తానుండండి!' అంటూ కూతురి గది కేసి నడిచాడు చౌదరి

మమత మంచం మీద పడుకుని శూన్యంలోకి చూస్తోంది ఏడ్చినట్టు గుర్తుగా చెంపల మీద ఎండిన నీటి చారికలు కనిపిస్తున్నాయి

చైతన్యానికి మారు పేరులా ఉండే కూతురు అలా జీవచ్ఛంలా వుండేసరికి చౌదరి క్కూడా పుట్టెడు దుఃఖం ముంచుకొచ్చింది అయితే తన దుఃఖాన్ని అతి ప్రయత్నం మీద అవుకుని మెల్లగా కూతురి దగ్గరి కొచ్చాడు

చప్పుడుకి తల తిప్పి చూసింది మమత ఎదురుగా ఉన్న తండ్రిని చూసి చిన్నగా నవ్వింది

'ఎలా వుందమ్మా?" అన్నాడాయన ఆమె తల నివురుతూ

"బానే ఉంది నాన్నా!"

"మందులు వేసుకోకపోతే బాగా ఎలా వుంటుందమ్మా?"

"ఇప్పుడేమైంది నాన్నా!" మళ్ళీ నవ్వడానికి ప్రయత్నించింది మమత

"ఏం కాలేదు!. కానీ అవుతుంది!" భారంగా అన్నాడు చౌదరి

మమత మాట్లాడలేదు

"మమతా!"

"ఏం నాన్నా?'

"మందు వేసుకోవడం లేదట! ఎందుకమ్మా?" అనునయంగా అన్నాడు

'నాకు నాకు బతకాలని లేదు నాన్నా!' రెండు చేతుల్లో మొహాన్ని

కాంచనసౌధం

దాచుకుంటూ అంది మమత

చౌదరి మనసంతా మంచులా అయిపోయింది. కూతురి చేతులు పట్టుకుని-

"ఛ! ఛ! ఏమ్మాటలమ్మా అవి?" అన్నాడు.

"అవున్నాన్నా! . నాకు చచ్చిపోవాలనుంది!' భోరుమంది మమత.

"అలా మాట్లాడకమ్మా!" కండువాతో కూతురి కళ్ళు అద్దుతూ అన్నాడు చౌదరి ఆయన కళ్ళూ నీళ్ళతో నిండిపోయాయి.

"మరెలా మాట్లాడన్నాన్నా?.. ఎందుకో నాకు జీవితమంటేనే విరక్తిగా ఉంది క్షణం ఒక యుగంలా గడుస్తోంది! ఇంత నిరాశతో. నిండా నూరేళ్ళు ఎలా బతకమంటారో మీరే చెప్పండి నాన్నా!" జేలగా అంది మమత.

"అయ్యో!. అలా అనకమ్మా! .నువ్వు నా కోసం బతకాలి! నన్ను మృత్యుముఖం నించి కాపాడుకుంటూ ఏవన్నావ్? ఒకరి కోసం ఒకరం బతుకుదామనలేదూ? ఆ మాట మర్చిపోయి నీ దారి నువ్వు చూసుకుని ఈ ముసలి తండ్రిని దిక్కులేని వాణ్ణి చేస్తావా?

వద్దమ్మా వద్దు! నువ్వు బతకాలి తల్లీ! నా కోసం బతకాలి!... మనిద్దరం లోకం కోసం బతకద్దు! ఒకరి కోసం ఒకరం బతుకుదాం" పసివాడిలా భోరుమన్నాడు చౌదరి కూడా.

'బావుంది చౌదరిగారూ! చాలా బావుంది! ఇక్కడి కొచ్చి ఇదా మీరు చేస్తున్నది! ఆమెకి ధైర్యం చెప్పాల్సింది పోయి మీరూ ఏడుస్తున్నారా?" వాళ్ళెందుకు ఏడుస్తున్నారో తెలియని డాక్టర్ సున్నితంగా మందలించాడు

గభాల్న కళ్ళు తుడుచుకున్నాడు చౌదరి.

ఏమ్మా! మందులు వేసుకుంటావా?" నవ్వుతూనే అన్నాడు డాక్టర్

మమత మాట్లాడలేదు.

"ఎందుకమ్మా! ఎవరి మీద కోపం? అయినా ఎవరి మీదో కోపం వస్తే మాత్రం నువ్వు మందులు మానడం ఏవిఁటి? దీనివల్ల ఎవరికి నష్టం? ఆఁ? ' కబుర్లు చెప్తూనే ఇంజక్షన్ చేసేశాడు డాక్టర్

తడి కళ్ళతోనే నవ్వాడు చౌదరి

'థాంక్యూ!" గొణిగింది మమత

"దట్స్ గుడ్!" నవ్వేసి వెళ్ళిపోయాడు డాక్టర్. నర్స్ ఏదో కేప్స్యూల్ మింగించి వెళ్ళింది చౌదరి పక్కనే ఉన్న స్టూల్ మీద కూలబడ్డాడు

మమత మొహంలో అదో రకమైన ప్రశాంతత కనిపిస్తోంది. "తను తను బతకాలి!.. నాన్న కోసమైనా బతకాలి!" అన్న నిశ్చయం కూడా కనిపిస్తోంది

"మమతా!. ." బైట్నుంచి ఎవరో పిల్చారు.

ఆ పిలుపుకి ఇద్దరూ తృళ్ళిపడ్డారు

ఒంట్లోని రక్తమంతా మొహంలోకి చిమ్మినట్టు మమత మొహం ఎర్రగా కంది పోయింది!

తీక్షణంగా అతనికేసి చూసింది.

అతను విశ్వం.

"ఎలా వుంది మావఁయ్యా?" అంటూ లోపలి కొచ్చాడు.

"డాక్టరు ఇంకా ఏం చెప్పలేదు విశ్వం!" అన్నాడు చౌదరి ఎందుకో ఆ సమయంలో మేనల్లుడు రావడం కొండంత ధైర్యాన్నిచ్చినట్టయింది. కోపాలన్నీ తాత్కాలికంగా మర్చిపోయాడు.

మమతకి మాత్రం జ్వరం ఊదరకన్నా అతన్ని చూశాక మరింత ఊదర పుట్టింది.

"కూర్చో విశ్వం!" అక్కడే వున్న స్టూల్ తో స్తూ అన్నాడు చౌదరి

విశ్వం స్టూల్ని మంచానికి దగ్గరగా లాక్కుని కూర్చున్నాడు అతనికెలా మాట్లాడాలో అర్థం కావటంలేదు. మమతకేసి చూస్తూ కూర్చున్నాడు కొన్ని క్షణాలు

మమత కళ్ళు మూసుకుంది.

కోపం, నిస్సహాయత్వం, ఆవేశం, అసహ్యం ఇంకా ఇంకా చాలా భావాలు ఏకమై .. ఆమెకి దుఃఖాన్ని పెంచేస్తున్నాయి.

"ఛ! .. నేనితగాడి ఎదురుగా ఏడవడం ఏమిటి?" బలవంతాన ఏడుపుని అపుకోవాలని ప్రయత్నించినా, దాగని కన్నీళ్ళు చెంపల మీంచి జారి జుట్టుని, దిండును తడిపేస్తున్నాయి

"మమతా! " అనురాగపూరితమైన స్వరంతో పిల్చాడు విశ్వం

ఆ స్వరానికి మమత మనసు క్షణం పరవశించింది అయితే జరిగింది గుర్తొచ్చి మళ్ళీ కఠినంగా అయిపోయింది

"మమతా!"

"ఏఁమిటి?" కళ్ళు తెరవకుండానే అంధి మమత.

"ఒంట్లో ఎలా వుంది?"

"నిక్షేపంలా వుంది!"


"అదికాదు . ఈ జ్వరం కోసం ఇంత దూరం రావాలా? " మెల్లగా అన్నాడు.


ఎందుకో . అతనికి మమతతో మాట్లాడాలంటేనే ఓ రకమైన బెరుగ్గా ఉంది

"మరి బతకాలిగా?' అదోలా నవ్వింది మమత

"అంటే అక్కడుంటే బతకవనా?"

"ఏమో! చెప్పలేం! మా నాన్నకి నేను తప్ప దిక్కులేదు! నాకేదైనా అయితే ఆయన తట్టుకోలేరు?"







"నా ముద్దుల మనుమరాలికి నా పాతకాలపు కథలు వినడమంటే మహా సరదా! 12 సంవత్సరాల వయసులో జరిగిన నా పెళ్ళిగురించి చెబుతుంటే దానికి ఆపుకోలేనంత నవ్వు వస్తుంది. నా పెళ్ళికి వచ్చిన బహుమతుల గురించి ముఖ్యంగా స్టీలు సామానుల గురించి చెబుతుంటే చెవులు నిక్కబొడుచుకొని మరీ వింటుంది. నలభై సంవత్సరాలుగా నేను ఇప్పటికీ వంటకు ఉపయోగించే ఆ స్టీలు పాత్రలు ఎంత బావుంటాయని!

సేలం స్టెయిన్‌లెస్ స్టీలుతో తయారైన పాత్రలు చూసేంతవరకూ ఈ రోజుల్లో అంత మన్నికైన, నాణ్యమైన సామాన్లు రావడం లేదనే అనుకుంటుండేదాన్ని, నేను స్టీలు పాత్రలు చూడగానే అవి మంచివో కాదో ఇట్టే కనిపెట్టేస్తాను. ఆ కాలపు స్టీలు పాత్రలలాగే దళసరియైనవి సేలం స్టీల్‌తో తయారైన పాత్రలు. అరిగిపోకుండా, బిల్లులు పడకుండా, మచ్చలు పడకుండా, సంవత్సరాల తరబడి ఉపయోగించినా తళతళా కొత్త మెరుపుతో వుంటాయి.

అంతేకాదు జీవితకాలమంతా మన్నికగా వుంటాయి. నన్నెవరైనా పాత్రల విషయంలో సలహా అడిగితేమట్టుకు మా పాతకాలపు సామాన్లతో పోటీ చేయగలవి ఒక్క సేలం స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలే అని, నిస్సందేహంగా చెప్పగలను."

సేలం స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేయబడ్డ పాత్రలు అన్ని ముఖ్యమైన స్టీల్ షాపులలోను దొరుకుతాయి.

సేలం స్టెయిన్‌లెస్ తో
తయారైన పాత్ర సామగ్రి కొనుక్కునేటప్పుడు సందేహానికి తావేలేదు.

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్,

సేలం స్టీల్ కర్మాగారం,

సేలం-636 013 తమిళనాడు.

Sista's - SSP.364.85 TE C

చిన్నబుచ్చుకున్నట్టు కూర్చున్నాడు విశ్వం.

అతని మొహం చూస్తుంటే జాలేసింది చౌదరికి. మరుగునపడ్డ ప్రేమాభిమానాలు తిరిగి తలెత్తాయి.

"విశ్వం! ... అమ్మాయి మనసు ఏం బాగాలేదు! నువ్వేం బాధపడకు!" సంజాయిషీగా అన్నారు.

"ఇందులో అనుకోవడానికేం వుంది మామయ్యా?" ముభావంగానే అన్నాడు విశ్వం.

"ఎలా వున్నావ్? ... హాస్పిటల్ బావుందా?" ఏదో అడగాలన్నట్టు అడిగారు చౌదరి.

"బానే వుంది మామయ్యా!"

"ఎంతపిచ్చివారు నాన్నా" వచ్చిన నవ్వింది మమత.

"ఏమిటమ్మా?"

"చిన్నప్పట్నించి అనేక విధాల ... మంచి చెడ్డలు చూసి, ... కన్నకొడుకున్నా ఎక్కువగా చూసుకున్న మిమ్మల్ని కాదని మనకి శత్రువైన ఆ రాయుడిగారింట చేరి, మీ పదవిని, పరువుని ఏకకాలంలో సమాధి చేసిన ఈ పెద్దమనిషి క్షేమ సమాచారాలడుగుతున్నారా?"

చిన్నతనం నుంచి ప్రేమించినట్టు నటించి, మనసారా ... ఆరాధిస్తున్న నన్ను కాదని, నాకన్నా ... డబ్బుతో అధికురాలైన ఆ కల్పనకి చేరువైన అతగాడి హాస్పిటల్ విషయాలు మనకెందుకు నాన్నా! ...

ఏదో నలుగురూ నాలుగు రకాలుగా అంటారని మొహం చూపించడానికి వచ్చాడే తప్ప, మీ మీదా, నా మీదా ప్రేమతో మాత్రం కాదు నాన్నా ఈ పెద్దమనిషి వచ్చింది!" కఠినంగా అంది మమత.

విశ్వం ముఖం పాలిపోయింది.

"మమతా! ... చాలా మారిపోయావు! ... చాలా ఘోరంగా మాట్లాడుతున్నావ్!" అన్నాడు మెల్లగా.

"ఏం? ... నేనన్న దాంట్లో అబద్ధం ఏమైనా వుందా? ... సారీ! ... మరో సంగతి నీకు చెప్పనేలేదు!

నువ్వు చేసిన అవమానానికి నాన్న ఈ లోకాన్నించి ఏనాడో తప్పుకోవాలని చూశారు. ఏ దేవుడో నాయందుండి ... ఆయన్ని కాపాడుకోగలిగాను!" తీక్షణంగా అంది.

"జరిగిపోయిందాన్ని గురించి ఇప్పుడు తవ్వుకోవడం ఎందుకమ్మా! నలుగురూ వచ్చి చూసినట్టే విశ్వంకూడా వచ్చి చూశాడనుకో!" కాస్త మందలింపుగా అన్నాడు చౌదరి.

"అలాగే! ... చూశాడుగా?. ఇంక వెళ్ళమను!" సీరియస్‌గా అనేసి మరో వైపు తిరిగి పడుకుంది మమత.

విశ్వం మనసు బాధతో మూలిగింది.

"మమతా!" అన్నాడు ... అనునయ స్వరంతో.

మమత పలకలేదు.

"నా మాట ఒక్కటి విను.!"

"విను!" అరిచింది మమత.


"ప్లీజ్! ... ఒక్క క్షణం నా మాట విని ... ఆ తరువాత నీ ఇష్టం వచ్చినట్టు తిట్టు! ..."

"డాక్టర్!. అయ్ వాంట్ రెస్ట్! ప్లీజ్! లీవ్ మీ అలోన్!" టక్కున రెండు చేతులూ చప్పుడయ్యేలా జోడించి అంది మమత.

కందిపోయిన మొహంతో లేచాడు విశ్వం.

(ఇంకా వుంది)





తాము చిత్రించిన అయ్యదేవర కాళేశ్వరరావు తైలవర్ణ చిత్రంతో శ్రీ సోమయాజి

మరుగున పడ్డ కళాకారుడు

ఆ రోజు అక్టోబర్ 7వ తేదీ. విజయవాడలోని శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రంలో సర్దార్ దయ్యన వరదాభయరావుగారి ఆధ్వర్యంలో కాంగ్రెసు శత జయంతి ఉత్సవాలు. పూజ్య బాపూజీ 116వ జయంతి ఉత్సవం వైభవంగా జరుపుకుంటూ ఆ రోజు 101 మంది వివిధ రంగాలలోని ప్రముఖ కళాకారులను సన్మానించారు. ఆ సభకు అధ్యక్షత వహించే భాగ్యం నాకు కలిగింది. ఆ 101 మందిలో శ్రీ ఆత్మూరి బ్రహ్మానంద మోహన సోమయాజి ఒకరు.

శ్రీ సోమయాజి తండ్రిగారు క. శే. ఆత్మూరి రామమోహనరాయ 'ఆంధ్ర రవివర్మ' బిరుదాంకితులు. మహారాజ పోషకులు. సుప్రసిద్ధ చిత్రకారులు. శ్రీ రాయగారు గాంధీనగరంలో 1914వ సంవత్సరంలో రామమోహనరాయి స్టుడియోను వారి స్వంత భవనంలో స్థాపించారు. శ్రీ సోమయాజి శ్రీ రాయ గారి ద్వితీయ పుత్రుడు. తండ్రి వద్దనే కాకుండా, మద్రాసులోని 'స్కూల్ ఆఫ్ ఆర్ట్స్' లో చాలాకాలం చిత్రలేఖనం అభ్యసించారు. తైలవర్ణ చిత్ర రచనలో ఆయన అందె వేసిన చెయి. ఆయన వేసిన క. శే. అయ్యదేవర కాళేశ్వరరావు గారి తైలవర్ణ చిత్రపటం హైదరాబాదు అసెంబ్లీ హాలులో, అనాటి స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గారిచే ఆవిష్కరించబడింది. ఆ సందర్భంగా శ్రీ సోమయాజి గార్ని సత్కరించారు. ఆయన ఆ విధంగా యెన్నో తైలవర్ణ చిత్రాలను రూపొందించి విశేష ఖ్యాతి గడించారు. ఆయనే స్టుడియో అధినేతగా వుండేవారు.

శ్రీ సోమయాజి చిత్రలేఖనంలోనే కాక, ఛాయాచిత్ర కళలో కూడా సిద్ధహస్తులు. సుప్రసిద్ధ నాటక కళాకారులకు, సంగీత విద్వాంసులకు, సినీ కళాకారులకు ఆర్టిస్టిక్‌గా ఛాయా చిత్రాలు తీసి మెప్పు పొందారు. వీరి వద్ద ఛాయా చిత్ర కళలో తర్ఫీదు పొందిన కళాకారులు యీనాడు సినీరంగంలో ప్రముఖ స్థానంలో వున్నారు. ప్రఖ్యాత ఛాయా చిత్రకారులు శ్రీ వరప్ర వీరి శిష్యులే!

శ్రీ సోమయాజి సంగీతప్రియులు. హిందుస్థాని సంగీతం నేర్చుకున్నారు. హార్మోనియంలో సిద్ధహస్తులు. వీరి అభిప్రాయానుసారం వీరి స్టుడియోలోనే 1945లో కొందరు మిత్రులు కలసి 'హిందూస్థాన్ సంగీత మండలి' స్థాపించారు. వీరికి సహకరించిన వారిలో ముఖ్యులు మాజీ నాటక అకాడమి ఉపాధ్యక్షులు, కళాప్రియులు శ్రీ సుంకర కనకారావు. ఒక దశాబ్దంపాటు యీ సంస్థ అనేకమంది సంగీత విద్వాంసులను ఆహ్వానించి వారి కచేరీలను యేర్పాటు చేసింది. శ్రీయుతులు వినాయకరావుపట్వర్ధన్, రనడే, నారాయణరావువ్యాస్.

శ్రీ సోమయాజి అనేకమంది ప్రముఖ సంగీత విద్వాంసుల సరసన హార్మోనియం వాయించి అటు విద్వాంసుల చేత, యిటు శ్రోతల చేత శభాష్ అనిపించుకున్నారు. వీరి స్టుడియోలో అహో రాత్రులు సంగీత కార్యక్రమాలు జరుగుతూ వుండేవి. మినీ కచేరీలు, భజనలు స్టుడియో మారు మ్రోగేవి.

శ్రీ సోమయాజి సాహిత్యప్రియుడు. నవీన భావ సంభరితంగా నాటకాలు రచించి ప్రదర్శింపచేశారు. 'ఆ రాత్రి', 'స్మశానం', '15000 క్యాష్', 'నన్ను పెంచిన నాలుగు చేతులు' వీరికి మంచి పేరు తెచ్చాయి. వీటిలో కొన్నింటిలో నటించే భాగ్యం నాకు కూడా కలిగింది. నాటకం రిహార్సల్సు స్టుడియోలోనే జరిగేవి. డాక్టర్ వి. వి. ఆచారి వీరికి నాటకాలలో సహకరిస్తూ వుండేవారు. వీరి రచనల్లో కళా దృష్టితో పాటు, సంఘ సంస్కరణ దృష్టి కూడా గోచరిస్తుంది. అనాది నుంచి ఆత్మూరి వారి వంశం ఆధ్యాత్మిక చింతనకు పెట్టింది పేరు. ప్రతి శనివారం భజనలు స్టుడియోలో జరిగేవి. ఆ సుందర సుప్రసిద్ధ స్టుడియో యీనాడు లేదు. అన్యాక్రాంతమై భోజన హోటలుగా మారింది. రూపురేఖలు మారిపోయాయి!

శ్రీ సోమయాజికి 72 సంవత్సరాలు నిండినా యింకా తానేదో సాధించాలని తపనపడే కళాతపస్వి, సంఘసేవాపరుడు, నిరాడంబరుడు. స్నేహశీలి అన్నిటికన్నా మించిన ఆర్ద్ర హృదయుడు. 'బాబాయ్' అని ఆప్యాయంగా పిలుచుకునే నా ఆత్మీయుడు.

శ్రీ సోమయాజి 1938లో మద్రాసు ప్రెసిడెన్సీలో అత్యుత్తమ కళాఖండంగా యెంపికయ్యిన తమ 'వెన్నార్చుపా' తైల చిత్రాన్ని నా అనుకరణ ప్రవర్తనకు అభినందన సూచకంగా బహూకరించడం నా అదృష్టం.

—నేరెళ్ల లక్ష్మణరావు

(అ)ప్రయోజకుడు

కొండపల్లి వెంకటరామదాస్.

ఆ రోజు! పెన్షను తీసుకోటానికి పట్నానికి వెళ్ళిన యాజులుగారికి సబ్‌ట్రెజరీలో పని ముగించుకొని, మెడికల్ షాపులో భార్యకు మందులూ టానిక్కులూ కొని, హడావుడిగా బస్స్టాండు చేరుకునేసరికి సాయంత్రం 5 గంటలయ్యింది!

అప్పటికే! తమ వూరికి చేరవేసే ఆఖరి బస్సు ప్లాటుఫాం మీద సిద్ధంగా వుంది. నిండు చూలాలిలా ఆ బస్సు ప్రయాణీకులతో కిటకిటలాడుతూంటే, కింద ఎక్కవలసిన ప్రయాణీకులు చాలా మంది మిగిలిపోగా దిగవలసిన ప్రయాణీకులకూ, ఎక్కుతూన్న ప్రయాణీకులకూ మాటల, తోపుళ్ళ యుద్ధాలు జరుగుతూండగా, "చిల్లరలేని వాళ్ళు ఎక్కొద్దు" అంటూ కండక్టరు చేసే కేకిగోల ఆ ప్రయాణీకుల రంధిలో, అరటి పళ్ళు, జంతికలూ, వప్పులూ పువ్వులూ, సోడాలమ్ముకునే కుర్రాళ్ళ అరుపులలో మిళితమయి పోసాగింది.

బ్రహ్మాండం మీద చేతికి దొరికిన కడ్డీ పట్టుకుని లేని సత్తువ తెచ్చుకుని ఆ బస్సు ఆఖరి మెట్టుపై కాస్తంత పాదం మోపగల్గిన యాజులుగారు, ఆ తోపులాటలో బేలన్సు తప్పి పట్టు తప్పి కిందపడ్డారు. ఆ పడటంలో ప్లాటుఫాం అంచుకు తన బట్ట బుర్ర తగిలి సొమ్మసిల్లిపోయే పరిస్థితిలో, అదృష్టవశాత్తూ! "పాపం! పెద్దాయన" అనుకుంటూ యాజులుగారి దీనావస్థకు జాలిపడి, కదలబోతూన్న బస్సులోకి లాఘవంగా చేయూత నిస్తూ లోపలకి లాగుకున్నాడు ఎవరో ఒక పుణ్యాత్ముడు.."దెబ్బ తగిలిందా! మాష్టారూ?" అంటూ

"యిలాంటి దెబ్బ లెన్నో తిని వున్న ఘటం నాయనా" అని మనస్సులో అనుకున్న యాజులుగారు. కంపిత స్వరంతో తన కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కాస్త తేరుకున్న యాజులుగారి, పైకడ్డీ పట్టుకుని వణుకుతూన్న తన శరీరాన్ని అదుపులోకి తెచ్చుకుంటూన్న తరుణంలో తన చేతి సంచీ లేనట్టు గుర్తుకు వచ్చింది.

ఇదేమీ పట్టించుకోనట్టు స్పీడందుకున్న ఆ బస్సు పట్న పొలిమేరలు దాటుతూంది అప్పుడే!

"అయ్యో!యో! నా సంచీ! నా సంచీ! కనపడ్డంలా! కండక్టరు బాబూ! కాస్త బస్సు ఆపించు నాయనా!నీ పుణ్యముంటుంది" అంటూ అరచి గీపెడుతున్న యాజులుగార్ని తీక్షణంగా చూస్తూ వెనక నుంచి టిక్కెట్లు కొడుతూ ప్రయాణీకుల సమూహంలోంచి చొచ్చుకుని ముందు కొస్తూన్న కండక్టరు యిలా గద్దించాడు.

"అయ్యా! మేష్టారు గారూ! యిది ఎక్కడ పడితే అక్కడ ఆగే ఎద్దుల బండి కాదు సార్! మా సర్వీసు ప్రజాసేవకే అంకితం. అందుకు సాక్ష్యం – అవిగో తాటికాయంత అక్షరాల్లో– మీ సామాన్లు భద్రత మా బాధ్యత కాదు. ముందు టిక్కెట్టు తీసుకొండి సార్!"

బస్సులో చిల్లర లేకపోతే యిబ్బందన్న ముందు జాగ్రత్తలో అంతకు ముందు అరటి వళ్ళ అంగడిలో యిచ్చిన 5 రూపాయల బాపతు చిల్లరొకటి జేబులో భద్రంగా మిగలటంతో యాజులుగారు కుదుటబడి, గత్యంతరం లేక టిక్కెట్టు తీసుకోక తప్పలేదు.

తన దయనీయ స్థితికి యాజులు గారికి కళ్ళల్లో నీళ్ళు దిగినాయ్! ఏ నెల కానెల వచ్చే పెన్షను రాళ్ళతో చాలీచాలని జీవితాలు వెళ్ళ మారుస్తూన్న తమ రెండు జీవితాలకు. తన పెన్షన్ జీతం పోయినందుకు బాధ కంటె, ముప్ఫై ఏళ్ళు తనకు చేదోడువాదోడుగా వుండి, కష్టసుఖాల్లో సమానంగా పాలుపంచుకొంటూ, శారీరకంగా దీలాపడ్డ తన భార్యకు కొన్న మందులు కూడా ఆ సంచీలోనే వుండిపోయాయ్ అన్న తలంపు ఆయన మనసును మరింత క్షోభించసాగింది!

పక్క స్టాపులో దిగబోతూ, దయతల్చి, "పెద్దాయన్ని" తన సీట్లో కూర్చోపెట్టి దిగిపోయాడు ఓ ప్యాసింజరు మహాశయుడు.

"అమ్మయ్య! బ్రతికించావ్! నాయనా! వందేళ్ళు బిడ్డా పాపలతో సుఖంగా వుండు!" అంటూ మనసులోనే అతన్ని దీవిస్తూ సీటులో జారగిలబడ్డ యాజులుగారికి, గత జీవితం కళ్ళ ముందు ప్రత్యక్షమైంది

* * * * *

యాజులుగారి పూర్తి పేరు సోమయాజులు. అంటే యజ్ఞయాగాదులు చేసి సంపాదించుకున్న పేరు మాత్రం కాదు సాక్షాత్తూ తన తాతగారి పేరున తనకు సంక్రమింపబడిన నామధేయం అది!తన తండ్రి భానుమూర్తి కాస్త గౌరవ ప్రతిష్ఠలు కల కుటుంబానికి చెందిన వాడు సుక్షేత్రమైన 35 ఎకరాల మాగాణీ, పెద్ద దివాణం లాంటి భవనం, పాడీపంటా సమృద్ధిగా గల వంశం తనది– తనకి అయిదేళ్ళు వచ్చే సరికే అకస్మాత్తుగా తల్లి చనిపోయింది."

చిన్నతనం నుంచీ గారాబంగా పెరిగిన తన తండ్రి భానుమూర్తికి యీ ప్రపంచంలోని వ్యసనాలన్నీ సంక్రమించినై – అదే సమయంలో కొడుకు ప్రవర్తనకు దిగులుతో మంచ మెక్కిన తాతగారు కూడా దివంగతులవటంతో, భానుమూర్తికి పట్టపగ్గాలు లేకుండా పోయాయ్! పట్నాలలో గుర్రప్పందాలు, జూదాలు వగైరా విలాస జీవితాల కలవాటు పడిపోయిన తన తండ్రి యింటి పట్టున వుండటమే గగనంగా వుండేది. నౌకర్లూ చాకర్లే తన అలనాపాలనా చూచుకునేవారు. ఎప్పుడైనా ఇంటికొచ్చే వేళల్లో తనని దగ్గరకి తీసుకుంటూ, వద్దన్నా వినకుండా –"పాకెట్‌మనీ వుంచుకో బాబూ! బాగా చదువుకో!" అంటూ జేబులో చెయ్యి పెట్టి చేతికొచ్చిన నోట్లు కొడుకు జేబులో పెట్టేవాడు భానుమూర్తి.

కాని! యాజులు తండ్రి యిచ్చిన డబ్బు మాత్రం జాగ్రత్తగా కిడ్డీ బాంకిలో దాచుకుంటూ, చదువు సంధ్యల మీద అపారమైన శ్రద్ధ చూపుతూ స్కూలు ఫైనలు పరీక్షలో స్కూలంతటికీ ఫస్టున పాసయ్యాడు.

అనుకోని ఓ హఠాత్తు పరిణామం తన బాల్య జీవితాన్ని ఓ విచిత్రమైన మలుపు తిప్పేసింది. గుర్రప్పందేలకని మదరాసు వెళ్ళిన భానుమూర్తి గారికి బదులు ఆయన శవాన్ని ఒకరోజున యింటికి చేర్చారు భృత్యులు. అసరికే!పూర్వీకులిచ్చిన ఆస్తి తన వ్యసనాలకు హారతి కర్పూరంలా కరిగిపోతూంటే పట్టించుకోకుండా, మిగిలిన లంకంత యింటినీ ఏభై వేలకు ఫణంగా పెట్టి ఆఖరి సారిగా "హార్సు కోర్సు" కెళ్ళిన తన తండ్రి, ఆ పందేల్లో సర్వస్వం ఓడిపోయి, ఉన్న ఒక్క కొడుకునూ గాలికి వదిలేసి, నిత్యం తను తాగే మందులో మరో మందు కలుపుకుని తన వ్యర్థ జీవితానికి స్వస్తి పలికేశాడు తన తండ్రి

యీ సారాంశం నౌకర్ల వల్ల విన్న తన కాపిపత్కర పరిస్థితుల్లో ఏమి చేయాలో తోచని నిస్సహాయ స్థితిలో తన తండ్రి శవం మీద పడి భోరున ఏడ్వసాగాడు తను

ఊర్లో పెద్దలందరూ చేరి తనని సముదాయించి కర్తవ్యం భోదించారు. ఆ క్షణంలో తనకి తండ్రి యిచ్చిన "పాకెట్‌మనీ" గుర్తుకొచ్చి, బాంకిలో జమ చేసింది వడ్డీతో సహా డ్రా చేస్తే అరు వేల పైచిలుకే వచ్చింది దాంతో! కరణంగారి సలహాతో తండ్రికి చేయాల్సిన కర్మకాండలు సవ్యంగానే జరిపించేశాడు యాజులు

తండ్రి చనిపోయిన పదిహేను రోజులకే, బేటామీన్‌తో మార్వాడీ సేట్ వచ్చి, తరతరాలుగా మిగిలిన ఆ భవనాన్ని స్వాధీనం చేసుకోవటంతో, పూవులమ్మిన వూళ్ళో కట్టెలమ్మలేక, గత్యంతరం తోచక, తన స్కూలు సర్టిఫికెట్లు, నాలుగు దుస్తులూ, ఓ సంచీలో సర్దుకుని, తండ్రి కర్మకాండ చేయగా మిగిలిన రెండు మూడు వందల రొక్కంతో రైలెక్కాడు గమ్యం తెలీని తను!

ఆలా! పట్నం చేరిన తను వాళ్ళ కాళ్ళూ, వీళ్ళ కాళ్ళూ పట్టుకుని మెల్లగా టీచరు ట్రైనింగు స్కూల్లో చేరి, వారాలు చేసుకుంటూ, వీధి లైట్ల

వెలుతుర్లో పరాయి పంచన చదువు కొనసాగిస్తూ, సెకండరీగ్రేడు టీచింగు సర్టిఫికెట్టు, మెరిట్‌తో ప్యాసయ్యాడు అట్టే శ్రమ పడకుండా కేవలం ప్రతిభతోనే జిల్లాపరిషత్తు వారి ధర్మమా అని టీచరు వుద్యోగం సంపాదించగలిగేడు అనతికాలంలోనే తను

ఆ దొరికిన ఆధారాన్ని పట్టు సడలించకుండా, స్థిర నిశ్చయంతో, కొత్త జీవితానికి నాంది పలికించుకున్నాడుతను అలా వృత్తి రీత్యా'వూళ్ళూ, గ్రామాలూ తిరుగుతూ అయిదేళ్ళు గడిచేసరికి తన యిరవై అయిదవ ఏట, తన జీవితంలోకి ఓ సామాన్య మధ్యతరగతి కుటుంబీకురాలైన సుగుణమ్మ తన జీవిత భాగస్వామినిగా ప్రవేశించింది ఆమె కూడా' వున్న దాంట్లోనే గుట్టుగా సంసారం గడుపుతూ, తన కష్టసుఖాల్లో సమానంగా పాలుపంచుకొంటూ దొడ్డ యిల్లాలుగా సేవ చేస్తూ వచ్చింది

అయితే' తమకు చాలా రోజుల వరకూ సంతానం కలుగలా, తీరా తమ పెళ్ళయిన పదేళ్ళకి సుగుణమ్మ కడుపు పండింది కాని' ఆ ఫలాన్ని అందించటంలో ఆమె విఫలురాలు కావటంతో సిజేరియన్ ఆపరేషన్ సాయంతో అతికష్టం మీద ఆమె మగబిడ్డను కన్నది ధైవికంగా' తల్లీబిడ్డా బతికి బైటపడ్డార్ను గాని, ఆమె శాశ్వతంగా సంతాన యోగానికి దూరమవక తప్పలేదు లేకలేక తన కడుపు చించుకుని పుట్టిన కొడుకును "సుకుమార్" అని పిలుచుకుంటూ అతి సుకుమారంగా పెంచసాగింది, అంత కాలానికి తల్లి ననిపించుకున్న యాజులుగారి భార్య సుగుణమ్మ

"యాజులు మాష్టారు" అంటే కుర్రాళ్ళందరికి సింహస్వప్నం ఆయన పాఠాలు చెప్తూంటే మంత్రముగ్ధుల్లా వుండిపోయే వారు విద్యార్ధులు. నిశ్శబ్దంగా' ఆనాటి తన విద్యార్థుల్లో ఎందరో యీనాడు ఉన్నత శిఖరాల నందుకున్నారు తనని ఆదర్శ ఉపాధ్యాయుడిగా సన్మానించారు

కాని! తన ఒక్కగాని ఒక్క కొడుక్కి చదువు మీద శ్రద్ధ కల్గించలేకపోయిన అసమర్ధుడుతను వాడికి చదువు మీద కంటె, ఆటపాటల్లోనే ఆసక్తి చూపించటంతో యాజులు మేష్టారుకి తన తండ్రి గుర్తు కొచ్చేవాడు వెంటనే వెర్రి ఆవేశం పుట్టుకొచ్చేది ఆ కోపంలో కన్నకొడుకని



దీపికలు

యువతరం! యువతరం!! యువతరం!!
ఉర్వికే ఆధారం యువతరం
చిన్నం తరానికి – పెద్దం తరానికి
తర తరానికి – ఏ తరానికైనా
ఆధారం యువతరం

అలనాడు స్వాతంత్ర్య సమర
సంగ్రామంలో సారధి యువతరం
దేశమాత దాస్య శృంఖలాల్ని
చేదించింది యువతరం
అలనాటి యువతరం

క్రమశిక్షణకు, కార్యసాధనకు
నీతికి నిజాయితీకి ప్రతీక
నైతిక పోరాటాలకు న్యాయమైన మార్గాలకు
ఆల వాలం – అదో క మహాలయం
ఈనాటి యువతరం

కలుషిత ప్రభంజనంతో ప్రజ్వలిస్తున్న
మహానలం!
అనుకొంటె – ఈ మహానలం
అలజడుల్ని, అరాచకాల్ని
సజీవంగా దగ్ధం చెయగులుగుతుంది
మరి ఏ అదృశ్యభూతం ఆవహించిందో
ఏ స్వార్ధ పూరిత హృదయం ప్రేరేపించిందో
బస్సులు తగల బడుతున్నాయి
రైళ్ళు దగ్ధమవుతున్నాయి
విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో
సోడా బుడ్లు సైకిలు చైన్లు ఆడుకొంటున్నాయి
వర్గ పర వైషమ్యాలు
వయ్యారాలు పొలక పోస్తున్నాయి
గురు కులాలు కురుకుల సంగ్రామ క్షేత్రాలైనాయి

ఆనాటి యువతరం – ఈ దేశాన్ని
ఈ యువతరం చేతికిస్తే – ఈ యువతరం దేశాన్ని
కోతి చేతి పూమాలగా చేస్తున్నది!
విద్రోహక చర్యలతో విర్రవీగే ఈ యువతరం

గుండెల్లో విజ్ఞాన దీపికలు వెలిగించి
మనిషి మనిషిగా బతకడానికి
మానవుని మనుగడ సుఖప్రదం కావడానికి
దోహదం చేస్తే – అదే దేశ ప్రగతి!
నేను గళ మెత్తి ఆలాపించే ప్రబోధ గీతి!

–కుమారి కె. కుమారి

"(అ)ప్రయోజకుడు!"

ఆలోచించకుండా వాడ్ని చిదకబాదేస్తూంటే, సుగుణమ్మగారి మాతృప్రేమ అడ్డు తగులుతూండేది

"చూడు! సుగుణా! వీడ్ని ముద్దు చేసి పాడు చేస్తున్నావ్! నా వద్ద చదువుకొంటూన్న వీడి యీడువాళ్ళు బాగా చదువుకొంటూ వృద్ధిలోకి వస్తూంటే, వీడిలా రోజురోజుకూ దిగజారిపోతున్నాడు నీ అతి గారాబంతో వీడ్ని వెనకేసుకుని వస్తే, ముందు ముందు మనం చాలా బాధ పడాల్సి వస్తుంది" అంటూ తను హెచ్చరిస్తూండేవాడు

"ఊరుకొండి బాబూ! వాడి కొచ్చే చదువు వాడికెలాగూ రాకపోదు. ఒక్కగాని ఒక్క నలుసునూ గొడ్డును బాదినట్లు బాదితే వీడు కూడా మనకు దక్కడండీ! లేకలేక కల్గిన వీడ్ని నాకు దూరం చేయకండి– మీ మాటకెప్పుడూ ఎదురు చెప్పనిదాన్ని మీకో దండం వీడ్ని నాకు దక్కనివ్వండి!" అంటూ చేతులు జోడిస్తూ తన భార్య ప్రాధేయపడుతూంటే, ఆ తల్లి హృదయాంతరాళాల్లో నుంచి వస్తూన్న ప్రేమానురాగాలకు అవాక్కయిపోయేవాడు తను

క్రమక్రమంగా! తల్లి యిచ్చిన భరోసాతో, డబ్బులతో చిల్లర తిళ్ళు తింటూ, గోళీకాయలూ, బచ్చాలాటల్లో చదువు సంధ్యల జోలికి అట్టే వెళ్ళేవాడు కాదు తన కొడుకు "సుకుమార్"!

ఎలాగో! బొటాబొటే మార్కులతో పదవతరగతికి వచ్చేడు సుకుమార్ పబ్లిక్ పరీక్షల్లో కాపీ కొడ్తూన్న కొడుకుని పట్టుకుని డిబారు చేశారన్న వార్త విన్న తనని, తన తండ్రి మరణం ఆస్తి పోవటం, వీటన్నింటినీ మించి కలచి వేసింది ఇదిలా వుంటే ఈ విషయం తెల్సి తండ్రి ఒళ్ళు హూనం చేస్తాడన్న భయంతో వున్న ఒక్కగాని ఒక్క కొడుకూ కన్పించకుండా పోయి, మరి ఆ యింటి గడప ఆనాటి నుంచి యీనాటి వరకు తొక్కలేదు తన భార్యా, వూళ్ళోవాళ్ళూ, తోటి ఉపాధ్యాయులూ "పోలీసు రిపోర్టు యివ్వమన్నా, ధృఢ నిశ్చయంతో ఆ పని చేసి రచ్చకెక్కటానికి తనకి యిష్టంలేకపోయింది.

ఏ విష వాతావరణంలో తను పెరిగేడో, అలాంటి వాతావరణానికి దూరంగా తన కొడుకుని అన్నివిధాలా తీర్చిదిద్దాలని తనెంతగానో ఆశించాడు. విధి మరోసారి తనని చూచి వెక్కిరించింది తన యీ వైఫల్యానికి మనసులోనే కృంగిపోతూన్న తనని సమాజం మరింత బాధించసాగింది

"వెరి! సారి! మేష్టారూ! మీ అబ్బాయి కన్పించాడా!" "ఏంటో పాపం! మీలాంటి ఆదర్శ వుపాధ్యాయుడికి ఎలాంటి కొడుకు పుట్టాడో! పెద్దల నానుడి మీవాడు సార్థకం చేసినట్లున్నాడు."

ఇలా! తన మీద సానుభూతితో కొంతమంది, వృత్తిరీత్యా తన పేరు ప్రఖ్యాతుల మీద ద్వేషం వున్న మరికొంత మంది తోటి వుపాధ్యాయులూ, లోకులూ పలురకాలుగా తనని మాటల్తో వేధిస్తుంటే తట్టుకోలేకపోయాడు తను.

అందుకే వాళ్ళందరకీ దూరంగా వుండాలని, యీ మారుమూల పల్లెలో ప్రాథమిక పాఠశాలకు, అధికారులు తనని విడచి పెట్టటం యిష్టంలేక వద్దంటున్నా బదిలీ చేయించుకుని వచ్చేశాడు. అజ్ఞాతంగా తమశేష జీవితాలను యిక్కడే గడిపేయాలని నిశ్చయించుకున్నారు తనూ, తన భార్యా!

ముప్ఫై ఏళ్ళుగా తన సంసారం కోసం అహర్నిశలూ చాకిరీ చేసి చేసి శారీరకంగా అలసిపోయిన తన భార్యను కొడుకు దూరమయ్యాడన్న దిగులు మరింత కృంగదీసింది దాంతో శరీర రుగ్మతలు ఒక్కొక్కటిగా బయటపడ సాగేయి! అయినా! లేని ఓపిక తెచ్చుకుని భర్తకి శాయశక్తులా సేవ చేస్తూ తామిద్దరి భుక్తి కోసం చాకిరీ చేయక తప్పలా ఆమెకు.

కాలక్రమేణా తను రిటైరు కావటం, అతికష్టం మీద రిటైరైన మరో నాలుగేళ్ళకు వచ్చిన గ్రాట్యూయిటీతో ఆ వూరి పెద్దల సహకారంతో ఓ చిన్నయిల్లు కొనుక్కుని తనూ, తన భార్యా కాలం వెళ్ళబుస్తున్నారు, నెలానెలా వచ్చే పెన్షనుతో గుట్టుగా సంసారాన్ని ఈడ్చుకొస్తూన్నారు.

రోజులు గడిచే కొద్దీ, వయస్సులు పెరగటంతో బాటు, పాతికేళ్ళ నాడు యిల్లు వదిలి వెళ్ళిపోయిన కొడుకు కోసం ఆరాటం ఎక్కువ కాసాగింది. ఎప్పటికైనా వాడొస్తాడు. తమ కళ్ళబడ్తాడు. యీ పున్నామ నరకం నుంచి తమకి విముక్తి కల్గిస్తాడన్న ఆశతోనే, తామిద్దరూ తమ జీవిత శేషకాలాన్ని నెట్టుకొస్తున్నారు.

ఈవేళ! ఎప్పుడూలేనిది! పెన్షను డబ్బుతో పాటు భార్యకు కొన్న మందు సీసాలు కూడా పోవటంతో యాజులుగారి మనస్సు చివుక్కుమంది. "డబ్బుపోతే పోయె! దానికి మందులెలా" అని వ్యధ చెందుతూన్న యాజులుగారు "కలవరపాడు" అన్న కండక్టరు కేకతో, బస్సు ఒక్కసారిగా కుదుపునిచ్చి ఆగటంతో బాహ్యస్థితిలోకొచ్చి, బస్సుదిగి ఆ రాత్రివేళ అతికష్టంమీద యిల్లు చేరుకున్నారు.

ఆయన కోసం! ఎంత సేపట్నుంచో ఎదురు చూస్తున్న సుగుణమ్మగారు – నలిగిపోయిన దుస్తుల్తో ఆలస్యంగా యిల్లు చేరి ఖిన్నవదనుడై వున్న భర్తను చూచి వుండబట్టలేకపోయింది. భర్తకు మంచినీళ్ళు యిస్తూ–

"ఏమయిందండీ! ఎందుకింత ఆలస్యం చేశారు ఎప్పుడూ లేనిది! ఏమిటీ వాలకం! చెప్పరూ!" ఆతృతతో అడుగుతూన్న భార్యతో అసలు విషయం తెలిస్తే ఆమె మరింత బాధ పడ్తుందనుకొని

"అబ్బే! ఏం లేదు! సుగుణా! పెన్షను రా...లే...దు. ఆఫీసు యిన్స్పెక్షనుట. అందుకని మరో వారానికి కాని రాదు. బస్సు రద్దీలో కాస్త దుస్తులు నలిగేయ్! అంతే!" అంటూ అబద్ధం చెప్పక తప్పలేదు యాజులుగారికి

"పోనీలెండి! ఈనాళ్ళు బతగ్గా లేంది! ఇంకో వారం రోజులు బతక్కపోం! ఆ వెంకటేశ్వరస్వామి దయవల్ల మీరింటికి క్షేమంగా వచ్చారు! అదే చాలు! లేవండి! కాస్తంతయినా తిందురుగాని" అంటూ ఆప్యాయంగా లోనకు పిలిచిన్న భార్య వైపు చూస్తూ, తను ఇంటిలో లేకపోతే అన్నమే తినని తన భార్య వైఖరి గుర్తుకొచ్చి, తనకి తినాలని లేకపోయినా సుగుణమ్మగారి వెనకాలే లోనకి నడవక తప్పలేదు యాజులు గారికి.

* * * * *

సరిగ్గా! నాల్గోరోజు ఉదయం పూజ ముగించుకొని ఇంటి వసారాలో కూర్చున్న యాజులు గారి చేతిలో ఓ మనియార్డరూ, రిజిస్టర్డు పార్శిలూ అందించాడు అప్పుడే వాళ్ళ ఇంటి ముందు సైకిలు దిగిన పోస్ట్‌మేన్. ఆ మనియార్డరులో తన పెన్షను మొత్తమంతా వచ్చేసరికి మరింత ఆశ్చర్యంతో పంపిన అడ్రస్సు చూస్తే, ఏదో కొత్త పేరు కన్పించింది. యాజులు గారు తేరుకునే లోగానె ఎమ్. వో. ఫారం మీద, రిజిస్టర్డు రశీదుల మీనా సంతకాలు పెట్టించుకుని "వస్తా! సార్!" అంటూ సైకిలెక్కి పోయాడు పోస్ట్‌మేన్.

"పోస్ట్‌మేన్" కేకతో వంటింట్లో నుంచి వచ్చిన భార్య చేతిలో డబ్బు పెడుతూ - "సుగుణా! నేను చెప్పలా! మన పెన్షను పంపించారు!" అన్నారు యాజులు మేష్టారుగారు తన ఆశ్చర్యాన్ని అణచి పెట్టుకుంటూ.

"నాకు తెల్సులే! అప్పుడేమిటి! ఆ స్వామి వున్నాడు!" అంటూ లోనకి హడావుడిగా వెళ్ళింది సుగుణమ్మ ఆ పంగనామాల దేవుడికి దండం పెట్టడానికి.



ఇటీవల ఢిల్లీలో జరిగిన అఖిల భారత మేజిక్ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన శ్రీ ఎ. హెచ్. కృష్ణమూర్తి. హైదరాబాదులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్న ఈయన గతంలో 500 కి పైగా ఇంద్రజాల ప్రదర్శనలిచ్చి పలువురి ప్రశంసలను అందుకున్నారు.

ఆత్రం పట్టలేక, పార్శిలు విప్పిన యాజులుగారి చేతుల్లోకి పట్నంలో తను పోగొట్టుకున్న పెన్షను రికార్డూ, తన భార్యకు కొన్ని మందులూ చిన్న చెదరకుండా జాగ్రత్తగా ప్యాకింగు చేసి మరీ పంపించారు ఎవరో పుణ్యాత్ములు. దాంతో పాటు తన పేర ఓ కవరు కూడా వుండటం చూసి మరింత పొంగిపోయారు యాజులు మేష్టారు.


తన పేరున్న ఆ ఉత్తరం విప్పి చదువుతూన్న యాజులుగారి ముఖం వివర్ణమై చేతులు వణకసాగినై...

"నా ప్రియమైన నాన్నగారికి, అమ్మకూ నా హృదయపూర్వక నమస్కారములు-

నేను మిమ్మల్ని ఇలా పిలవటానికి తగనేమో! అయినా మీ మరపురాన్ని మీ కడుపున పుట్టిన వాణ్ని. ఆనాడే! నేను మీ మాట వినుంటే, ఈరోజు సమాజంలో అందరిలానే నేనూ తలెత్తుకుని తిరిగేవాణ్ని. కాని! నా బుద్ధి వక్రించింది. చదువు సంధ్యలకు బదులు. జూదాలు ఆటలు వంటపట్టినాయి. ఆ రోజు పరీక్షల్లో కాపీ కొడుతూ పట్టుబడ్డాక, మీకు నా ముఖం చూపించలేక పట్నం వెళ్ళే రైలెక్కేశా! ఆ రైల్లో టికెట్ లేని నన్ను కొట్టి ఓ అడవి లాంటి స్టేషన్లో అర్ధరాత్రి దింపేశారు టి.సి.

దాంతో! నా కష్టాలు ప్రారంభమయ్యై. అలా!

ఈ వేమన పద్యాలు



"(అ)ప్రయోజకుడు!"

అలా! జేబుల్లో డబ్బులు లేక, మంచినీళ్లే జీవనాధారంగా పల్లె పల్లెలూ తిరిగి, ఎవరైనా పుణ్యాత్ములు పెట్టిన తిండి దొరికినప్పుడు తింటూ, మరో రైలెక్కి ఓ "మహాపట్నం" చేరుకున్నా – అక్కడే ఓ విషవలయంలో చిక్కుకున్నా –అదో పెద్ద ముఠా! వాళ్లు చేయని, చేయించని చెడ్డపనులంటూ లేవు. వాళ్ల సావాసంలో, జేబులు కొట్టటం, చిన్నచిన్న దొంగతనాలు చేయటం నేర్చుకున్నాను ముట్టినదంతా ఏ రోజు కారోజు వాళ్ల కందజెయ్యాలి. తర్వాత వాళ్లిచ్చే చాలీచాలని డబ్బులో పొట్ట నింపుకోవటం నాలాంటి దౌర్భాగ్యులో బాటు – సాహసించిన వాళ్లనెదిరించిన రోజు నాకు వళ్లు హూనమయి పోతూండేది. ఇలా సాగుతున్న నా పాపిష్టి దినచర్యలో ఓ రోజున బ్యాంకి దొంగతనానికి మొదటసారిగా వెళ్లిన నేను పట్టుబడి పదేళ్లు శిక్షపడి, నెల క్రితం విడుదలై బయటకు వచ్చి చూస్తే ఏముంది మా గేంగు పత్తా లేకుండా ఆ పట్నం నుంచి మకాం మార్చేశారు

అప్పటికి దయామయులైన నా తలితండ్రుల మనస్సులను క్షోభ పెట్టినందుకే నాకీ గతి పట్టిందనుకున్నా –మీ యిద్దరి పాదాల మీద పడి, నా కన్నీళ్లతో అభిషేకించాలనుకున్నా కాని మీరు వూరి వదిలి వెళ్లిపోయేరని, ఎక్కడున్నారో తెలియదని చెప్పారు చేసేదిలేక మీ కోసం వెదుకుతూ వెదుకుతూ నాలుగు రోజుల నాడు, పట్నంలో నుంచి బస్సు దిగుతూన్న నాకు అనుకోకుండా చేతి సంచి, నా పాత అలవాటు ప్రకారం నా చేతిలోకి వచ్చింది. ఆ రద్దిలో నేను త్వరగా మాయమయిపోవాల్సి వచ్చింది అందుకే మిమ్మల్నా 'జనసమర్ధంలో తలెత్తి చూడలేకపోయాను

నేను! ఆ సంచి విప్పగానే డబ్బుతో పాటు, మీ పెన్షను రికార్డులో వున్న మీ యిద్దరి ఫోటో, మందు సీసాలు చూచి, నేనెంత "షాక్" తిన్నానో నాకే తెలియదు. చివరికి!- ఏ కొడుకు క్షేమం కోరి, అహర్నిశలూ శ్రమించి పాటుపడ్డ మీ కష్టార్జితాన్ని, యీ విధంగా దోచుకున్న నేను మీ కొడుకును కాను. నాయీ పాపానికి నిష్కృతిలేదు. యీ మానసిక సంక్షోభమే, నాకు కనువిప్పు కలిగించింది నాన్నా!

పుణ్యదంపతులైన మీద్దరకీ తప్ప పుట్టిన, నికృష్టుడ్ని నన్ను క్షమించమని మిమ్మల్ని అడిగే అర్హత కూడా పోగొట్టుకున్న పాపాత్ముడ్ని

అయితే! యీ క్షణం నుంచీ! నాకు జన్మనిచ్చిన మీ యిద్దరి మీదా ప్రమాణం చేసి చెప్తున్నా! ఈ పాపిష్టి జీవితానికి యింతటితో స్వస్తి చెప్తున్నా ఇహ మీద! ఒళ్లు వొంచి బ్రతికి, నా కాళ్ల మీద నేను నిలబడ్డ గల మరుక్షణం మీ యిద్దరి పాదాల ముందు వాల్తాను. అంతవరకూ?యీ దుర్మార్గపు కొడుకుని మర్చిపొండి.


మీకూ! అమ్మకూ మరోసారి
నమస్సులతో
మీ నిర్భాగ్యపు కొడుకు
"సుకుమార్"

ఆ వుత్తరం చదవటం ముగియగానే, యాజులుగారి కళ్లు ద్రవించసాగినై. అంతలోనే సంభాళించుకుని –

"ఏమే! యిటు రావే! నీ కొడుకు నుంచి వుత్తరం వచ్చిందే అంటూ యాజులుగారు పెద్దగా కేక వేశారు. దాంతో హడావుడిగా వచ్చింది సుగుణమ్మ అమితమైన వుత్సాహంతో!

"ఏంటండీ! నేను విన్నది నిజమేనా?" నేను చెప్పలా! నా బాబు! ఎప్పటికైనా వస్తాడండి. ఎలా వున్నాడు. వాడెప్పుడొస్తాడు. ఎక్కడున్నాడు త్వరగా చెప్పండి. ప్రశ్నల వర్షం కుర్పిస్తూంటే యాజులుగారికి ఆ వుత్తరంలో సారాంశం ఎలా భార్యకి చెప్పాలో అని ఆలోచిస్తూ, భవిష్యత్తునూహించుకొంటూ ఆ ప్రయత్నంగా యిలా అన్నారు –"సుగుణా! వాడు బానేవున్నాడే! ఉద్యోగ ప్రయత్నాల్లో వున్నాడట. దొరకగానే వచ్చేస్తాడట. మొత్తం మీద వాడూ ప్రయోజకుడవుతున్నాడులే!" ఆమె చూడకుండా కన్నీళ్లు పైనున్న తువ్వాలుతో తుడుచుకొంటూ □

పెళ్ళిళ్ళకి మంత్రిగారు హాజరు



ఆబ్దికం



రమణమూర్తి ఇల్లంతా చుట్టాలతో గందరగోళంగా వుంది

ఇంటితో పాటు అతని మనసు కూడా అలాగే చిందరవందరగా వుంది కారణం, ఏడేళ్ళ క్రితం పరలోక పావనం చేసిన తండ్రి వీరనరసింహావతారంగారి ఆబ్దికం మరో రెండు రోజుల్లో జరపబోవడమే!

ఆయన పోయిన రెండు సంవత్సరాలు ఆ కార్యక్రమాన్ని ద్విగుణీకృతోత్సాహంతో, సాధ్యమైనంత ఎక్కువగా ఖర్చు పెట్టి బంధువుల చేత సెహబాస్ అనిపించుకున్నాడు కానీ గత మూడు నాలుగు సంవత్సరాలు నుంచి కాస్త వెనకడుగు వేసినా ఫర్వాలేదనిపించేలా చేశాడు

కానీ పెరుగుతున్న సంసారం, చాలీచాలని జీతం, ఎప్పుడూ ఏదో ఒక తప్పనిసరి ఖర్చులతో సతమతమవుతున్న రమణమూర్తి ఈసారి తండ్రి సంవత్సరీకాన్ని నిర్వహించటం అసాధ్యంగా తోచింది అయినా ఒక్కగానొక్క కొడుకు కావటం వల్ల ఆ వంశంలో అదో ఉన్నత సాంప్రదాయం అనటం చేతా, ఏదో తిప్పలు పడి ఈసారికి ఎలాగో పూర్తి చేయాలని సంకల్పించి ప్రయత్నాలు ప్రారంభించాడు

ప్రతి సంవత్సరమూ వస్తున్న చుట్టరికాల సంఖ్య, ఈ సారి తగ్గించాలనుకుని కూడా మొహమాటానికి పోయి, మాటపడవలసి వస్తుందన్న భయం వల్ల నలుగురక్క చెల్లెళ్ళతో పాటు, ముఖ్యమైన బంధువుల్ని కూడా ఉత్తరాలు రాసి పిలిపించక తప్పలేదు

దాదాపు పదిహేను మంది వరకూ బయటి వూళ్ళ నుంచి రెండు రోజులు ముందుగానే వచ్చారు ముందుగా రావటమే కాదు, కార్యక్రమం అయ్యాక కూడ రెండు రోజులుండి మరణించిన వారి జ్ఞాపకాలను మననం చేసుకుంటూ, ఆయన గొప్పతనాన్ని శ్లాఘిస్తూ అప్పుడు కానీ బండి ఎక్కరు,

ఆబ్దికానికి అయ్యే ఖర్చు తక్కువే అయినా, ఈ బంధువర్గాన్ని అన్నిరోజులూ మేపటానికి ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు అవుతుంది

ఈ విషయంలో రమణమూర్తి భార్య అతనితో పోరాడి విఫలమైంది

కొంతకాలం పోయిన తర్వాత గానీ భార్య మాటలు తలకెక్కలేదు అయినా భయం తండ్రి ఆబ్దికం కోసం ఖర్చుకి వెనుకాడే స్థితికి రమణమూర్తి చేరాడని అందరూ అనుకుంటారనే వెరపు చేత ఈ సారికి ఎలాగో పూర్తి చేసి తర్వాత సంవత్సరం వీలయితే చేయటం లేకపోతే మానివేయటం చేయవచ్చని నిర్ణయించుకున్నాడు

మొదట్లో అయితే ఈ కార్యక్రమాన్ని ఐదు రోజుల పాటు నిర్విఘ్నంగా నిర్వహించి మొత్తం పది రోజులు బంధువుల్ని విడిది చేయించేవాడు

ఆ రోజులు వేరు ఇప్పటిలా ధరలు మండిపోలేదు. అదిగాక చేతిలో కట్నం డబ్బులూ అవి పదివేలు వుండటం వల్ల ధైర్యంగా వుండేది పైగా బాబాయిలూ, మామయ్యలూ తలా ఒక చేయి వేసి తృప్తిపడేవారు

ఇప్పుడా తృప్తి పడటాలూ, పుణ్యాలూ అంటూ వాటి జోలికి పోక వచ్చి తినేసి వెళ్ళిపోవటం మామూలైపోయింది

రమణమూర్తి ఆఫీసుకివారం రోజులు శెలవు పెట్టాడు.

అతని లీవ్ గ్రాంట్ చేస్తూ అన్నాడు వాళ్ళాఫీసరు, "ఈ రోజుల్లో కూడా ఇంత చాదస్తం ఏమిటోయ్ రమణమూర్తి ఏదో సింపిల్‌గా ముగ్గురు సన్యాసుల్ని పిలిచి భోజనం పెట్టి పంపే దానికి ఇంత ఆర్భాటం ఏమిటి? మేం అందరం చేయడంలా!" అంటూ మందలించాడు

రమణమూర్తి మౌనంగా చూసి బైటకొచ్చేశాడు.

పి ఎఫ్ పెట్టి, క్లర్కుకి ఓ వంద రూపాయలు ఆశ

చూపించి పదిహేను వంటలు శాక్వన్ చేయించుకున్నాడు

బియ్యం, పప్పులు, పువ్వులు కొని ఇంట్లో పడేశాడు పాత్ర సామాను అవీ ఆర్డర్ చేసి అడ్వాన్సులు ఇచ్చాడు

ఆబ్దీకం నిర్వహణ కోసం పంతులు గారిని కూడా మాట్లాడి అడ్వాన్సు ఇచ్చి వచ్చాడు

ఇంట్లో చుట్టాలతో అతని భార్య మహలక్ష్మి చాలా బిజీగా వుంది చుట్టాలందరికి టిఫిన్లూ, కాఫీలు భోజనాల ఏర్పాట్లు చూడటంతో నే గంటలు నిముషాల్లా గడిచిపోతున్నాయి డబ్బు మంచి నీళ్ళులా ఎలా ఖర్చయిపోతూంది ఆమె పట్టించుకోడం లేదు

పట్టించుకుని పోరినా తన నాథుని చెవికెక్కదని ఆమెకి బాగా తెలుసు

ఆబ్దీకం రోజున మరింత హడావిడి! ఆరేళ్ళ క్రితం చనిపోయిన నరసింహావతారంగారి గురించి, వారి జ్ఞాపకాలను తరచి తరచి చెప్పుకోసాగారు కళ్ళల్లో నీళ్ళు తిరుగుతూండగా చనిపోయిన మనిషి మంచితనం సేవాతత్పరతల గురించి ఇలా ఎవరికి తోచినట్టు వాళ్ళు ముచ్చటించుకుంటున్నారు

రమణమూర్తి తల్లి మనసులో నివేదనని నీటి ధారగా కురిపిస్తుంది కళ్ళ వెంట

ఉదయం ఏడున్నరయిపోయింది రమణమూర్తి బాబాయి, మామయ్య కావల్సిన సామాన్లన్నీ రెడీ చేసి కృష్ణాతీరానికి బయలుదేరటానికి సిద్ధంగా వున్నారు రమణమూర్తికి ఇదంతా అలవాటయిపోయిన చర్యే! అయినా అతని మనసు అదోలా వెలితిగా వుంది ఎవరూ చూడకుండా పెరట్లోకి వెళ్ళి కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు

పంతులుగారు ఇంకా రాలేదు పెరట్లో వంటలు చేస్తున్న ఆడవాళ్ళ హడావిడ జాస్తిగా వుంది

రమణమూర్తి మామగారు పంతులుగారి రాక కోసం వీధి గుమ్మంలో అరుగుమీద కూర్చుని, ఐదు నిముషాల కొసారి పంతులుగార్ని తిట్టుకుంటున్నాడు

చూస్తుండగానే పదిన్నరయి పోయింది రమణమూర్తికి కంగారుగా వుంది ఏం చేయాలో తోచటం లేదు

'ఒరేయ్‌మూర్తీ! ఓ పక్కన భోజనాల వేళవు తూంది ఎక్కడ పనులక్కడే తగులడ్డాయ్! మనం కృష్ణానదికి వెళ్ళిపోయి అక్కడే ఎవరో ఒకర్ని చూసుకుందాం పదండి అంటూ అతని బాబాయి బయిట కొచ్చి నిలబడ్డాడు

ఇంతలో ఓ చిన్న కుర్రాడు సైకిలేసుకొచ్చి గుమ్మం ముందు దిగాడు

"మా నాన్న మీకు మంత్రానికి వస్తానన్నాట్ట కదండీ! ఆయనకి ఒంట్లో కులాసాగా లేదు మరెవరినైనా మాట్లాడుకోమని చెప్పమన్నాడు' అంటూ వచ్చినంత వేగంగా వెళ్ళిపోయాడు.

రమణమూర్తి ఉస్సురన్నాడు ఈ సమయంలో ఉన్నట్టుండి ఎవరు దొరుకుతారు" అంటూ బాబాయి వైపు చూశాడు నిస్సహాయంగా

'నీకెందుకు నువు పదరా మూర్తీ! కృష్ణ ఒడ్డున బోలెడంత మంది! పద పద అంటూ హడావిడి ట్టాడు

అరగంట తర్వాత మగవాళ్ళంతా కృష్ణా తీరానికి చేరారు నలుగు రైదుగురు పంతుళ్ళు "ఆబ్దీకం దివ్యంగా పెట్టిస్తాం అంటూ వీళ్ళని చుట్టుముట్టారు

అది చూసి రమణమూర్తి బాబాయి తన మాట నిజమైందన్నట్టు విజయ గర్వంతో చూశాడు అతన్ని.

వారిలో ఓ పండితుడు కాస్త ముందుకొచ్చి, "ఓ, రమణమూర్తి గారా! రండండి మీ తండ్రిగారు పోయి అప్పుడే ఏడేళ్ళు దాటాయన్నమాట. మహానుభావుడు .. మనిషి కనిపిస్తే ఎంత ఆత్మీయంగా పలకరించేవారూ!" ఆయన ఆబ్దీకం నేను జరిపిస్తాను పదండి' అంటూ ఇసుకలో అడుగులు ఒత్తి వేస్తూ నది ఒడ్డుకు దారి తీశాడు.

మంత్రముగ్ధుల్లా అందరూ అతన్ని అనుసరించారు

పంతులుగారి సలహామీద అందరూ గబగబా నదిలో దిగి తలారాస్నానం చేసి, తడి బట్టలతో వచ్చి కూర్చున్నారు

పంతులుగారు సంచుల్లోంచి, బట్టల్లోంచి పొట్లాలు తీసి విప్పి పరిచి పెట్టాడు.

"ఈ రోజుల్లో పిండ ప్రదానాలూ, తర్పణాలు ఎవరు చేస్తున్నారు చెప్పండి! అంతా వేగమయం అయిపోయింది పోయేవాళ్ళ కంటే పుట్టే వాళ్ళే ఎక్కువ' అంటూ బియ్యం పిండిని పెద్ద సైజు ఉండలు చేశాడు

'పితృదేవతల ఆత్మశాంతార్థ్యం సమర్పయామి.. ." అంటూ "పెద్ద మనసుతో సద్బ్రాహ్మణుడికి బంగారం, వెండి, భూమి, గోదానం, రొఖ్ఖం, ధాన్యాలు ఇహటేమిటి ఎన్నెన్నో సమర్పించుకునే వారట పూర్వకాలంలో! హుఁ, రోజులు మారిపోయి ఒక్క నీటి బొట్టుతో సమస్తం సమర్పయామి' అనుకోవటం అలవాటు చేసుకోవల్సి వస్తుంది" అంటూనే కార్యక్రమం జరిపిస్తున్నాడు

'ఆఁ, నాయనా! రమణమూర్తీ! తడిపంచెతో అలా ఈ ముగ్గు దగ్గర కూర్చుని, ఆ కండువా భుజం మీదుగా ముందుకి వేసుకో . అదీ" అన్నాడు

మిగతా వాళ్ళంతా కాస్త దూరంగా కూర్చుని చూస్తున్నారి కార్యక్రమాన్ని

కానీ రమణమూర్తి మాత్రం విస్మయంతో చూస్తున్నాడు పంతుల్ని. అతన్ని ఇదివరకెక్కడో చూసినట్లనిపిస్తుంది అలా ఆలోచిస్తూనే అతను చెప్పినట్లు పనులన్నీ నిర్వహిస్తున్నాడు యాంత్రికంగా!

ఆఁ, ఇదిగో ఈ దర్భ ఉంగరాన్ని వేళ్ళకు పెట్టుకో" అంటూ దర్భలను రింగులుగా చుట్టి ఇచ్చాడు

పునర్యుత్తత్తి: ప్రేతి భావః మృతక్కుస స్వర్గో నావర్గోవా ఇదిగో ఈ చెంబులో నీళ్ళు, ఈ పిండాల మీద చల్లి మూడు సార్లు తీర్థం పుచ్చుకో. నైవాత్మా పార లౌకికః, బుద్ధి పౌరుష హీనానాం, జీవికాదాత్ర నిర్మితాః. . నీ తండ్రి పేరు?" అని అడిగాడు

చెప్పాడు రమణమూర్తి

ఆ తర్వాత తాత, ముత్తాతల పేర్లు కూడా చెప్పించుకుని వారి పేర్ల మీద మంత్రాలు చదివి పిండాల మీద నీళ్ళు తమలపాకుతో వదలమన్నాడు అతన్ని.

రమణమూర్తి మనసు మాత్రం పంతులుగారి మీదే వుంది

"సర్వేబ్రహ్మ, వదిష్యంతి... సంప్రాప్తే తు కలౌయుగే, నైవష్యంతి మైత్రేయ... శిశ్నాంబర పరాయణా –

ఆఁ, మీ తండ్రిగారి ఆత్మ నీ చుట్టూ, నీవాళ్ళ చుట్టూ పరిభ్రమిస్తూ.. మీ, కుటుంబానికి మేలు జరగాలని ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ మీకు మంచి జరిగేట్లు చేయుగాక' అంటూ పిండపు ముద్దను దొసిట్లోకి తీసుకోమన్నాడు రమణమూర్తిని.

ఆ తర్వాత దాన్ని నాలుగడుగులు ముందుకేసి ... ఇసుకమీద విస్తరిలో పెట్టమన్నాడు.

రమణమూ[illegible] అలానే చేశాడు. అందాకా దూరంగా నిలబడి ని[illegible]క్షి చూస్తున్న కాకులు విసురుగా వచ్చి పిండపు[illegible] పక్కన వాలి ముక్కుతో పొడవసాగాయి.

రమణమూర్తి కళ్ళల్లో నీళ్ళు [illegible]యి



ఈల వేస్తే పలికే తాళాల గుత్తి!

తాళాలు ఒక చోట పెట్టి మిగతా అన్నిచోట్ల వెతకే మతి మరుపు మందభాగ్యుల కోసం పశ్చిమజర్మనీలోని ఒక సంస్థ ఒక చిన్న తాళాల సంచిని తయారు చేసింది. ఈల వేస్తే చాలు ఈ సంచి పది మీటర్ల లోపు ఎక్కడ వున్నా పలుకుతుంది చిక్కు ఇట్లే విడిపోతుంది దీనిని తయారు చేసిన సంస్థ పేర్లు "ఇంసెక్స్" "ఎలక్ట్రానిక్స్ దీని ఖరీదు రు 800 ల నుండి రు 1200ల వరకు ఉంటుంది

(గ్లోబల్)

ఆబ్దికం

ఒక్కసారి తండ్రి తలపుకు వచ్చి గుండె బరువెక్కింది

అతని బాబాయి, మామయ్య దగ్గరగా వచ్చి భుజం తట్టారు ఓదార్పుగా!

నాయనా! రమణమూర్తి ఇక నీకు తోచిన దానం, దక్షిణ ఇప్పిస్తే నేను శెలవు తీసుకుంటాను అంటూ వచ్చారు పంతులుగారు

"దానాలు ఏం ఇవ్వగలం చెప్పండి ఇదిగో, దక్షిణ " అంటూ పన్నెండు రూపాయలు చేతిలో పెట్టాడు

ఏమిటి! పన్నెండు రూపాయిలా! శివశివా! ఎంత దుర్దినాలు పూర్వపు రోజుల్లో అయితే ద్వాదశ దానాలుండేవట అంటే ఏమిటో తెల్సా! సువర్ణం దానం చేస్తే సూర్యలోక ప్రాప్తి! వెండి అయితే చంద్రలోకం, కంచు, దాసి దానం చేస్తే కుబేరయోగం, భూదానం చేస్తే మరుజన్మలో చక్రవర్తి జననం, కన్యదానం సుపుత్ర ప్రాప్తి ఇలా దానా లుండేవి అయినా ఈ రోజుల్లో పది రూపాయలు చేతిలో పెట్టి అన్నీ అవే అనుకోండి అంటున్నారు సరే, కాలంతో పాటు మనమూ నడవాలి తప్పదుగా! మూర్తి, కృష్ణలో మూడుసార్లు మునిగి, ఆనక ఇంటికి వెళ్ళు" అంటూ పప్పులు, వుప్పులు అవీ తీసుకుని లేచి నాలుగడుగులు వేశాడు

రమణమూర్తి కండువా సవరించుకుంటూ సాలోచనగా వెనక నుంచి పంతులుగార్ని చూసి, ఉలిక్కి పడ్డాడు అతని కుడి భుజం మీద పెద్ద పుట్టు మచ్చ

మరునిముషం తేరుకుని వేగంగా అడుగులు వేసి అతన్ని సమీపించి భుజం మీద చెయ్యివేసి తన వైపు తిప్పుకున్నాడు

'నువ్వు సారథివి కదూ!" అన్నాడు

"అవును. ఇప్పటికి గుర్తు పట్టావన్న మాట" అన్నాడు నవ్వుతూ

'అదేమిట్రా నువ్వేమిటి? ఇలా బ్రాహ్మడిలా మంత్రాల వ్యాపారం ఏమిటి?' అన్నాడు విస్తుపోతూ రమణమూర్తి

"బ్రతుకు తెరువు కొసం! డిగ్రీ పూర్తయి పదేళ్ళు కావస్తుంది ఉద్యోగం లేదు కన్నవాళ్ళ మాట పడలేక, వారికి భారం కాలేక ఇంట్లోంచి బయటకు వచ్చేశాను ఎన్నో పనులు చేశాను, కాఫీ హోటల్లో కప్పులు కడగటం నుంచి రాళ్ళెత్తడం వరకూ అన్నీ అయిపోయాయి ' ఈ జానెడు పొట్ట కోసం ఎందుకింత తపనో అర్థం కాదు

అందుకే ఏదో ఒక వృత్తి ఉపాధికోసం అలవాటు చేసుకోవాలని తీవ్రంగా ఆలోచించి. చివరికి ఇందులో దిగాను' అన్నాడు సారధి

అలా అంటున్నప్పుడు సారధి కళ్ళల్లో తడి మెరవటం రమణమూర్తి గమనించక పోలేదు అయినా అన్నాడు, 'సారధి! బ్రతుకు తెరువు కోసం ఈ వృత్తే దొరికిందిట్రా నీకు ఈ వృత్తి తప్పని కాదు నేననేది అసలు మంత్రాలు, ఆచారాలూ వీటి పట్ల నువ్వు బద్ధ వ్యతిరేకివి కదా! అందు కంటున్నాను' అన్నాడతను

జీవం లేని నవ్వు నవ్వాడు సారధి

'ఏ ప్రవేట్ కంపెనీల్లో ప్యూన్‌గానో, మరొకటేదైనా చేయచ్చు అడ్డమైన చాకిరి చేయించుకుని వాళ్ళిచ్చే నాలుగైదు వందల్తో సంసారాన్ని ఈదటం నావల్ల కాదు

అతిథి మర్యాదల కోసం, పరువు ప్రతిష్టల కోసం ప్రాకులాడుతూ చాలీ చాలని జీతాలతో నానా కష్టాలు పడే నీలాంటి మధ్య తరగతి మనుషులు, కోకొల్లలు మన దేశంలో వీళ్ళున్నంత కాలం నా ఈ బ్రాహ్మణత్వానికేం ఢోకా లేదని పించింది

బ్రతుకు తెరువు అంటూ నా ప్రవర్తనని సమర్ధించుకోడం లేదురా మూర్తి! ఇప్పటికి నాకి మంత్ర తంత్రాల మీద నమ్మకం లేదు దుఃఖంతో ఇక్కడికి వచ్చేవారిని నాకొచ్చిన నాలుగు మంత్రాలు చదివి కార్యక్రమం నిర్వహించి పంపేస్తాను

మూర్తి! నువ్విలా అప్పులపాలై ఘనంగా ఆబ్దికం నిర్వహించటం వల్ల నీ తండ్రి ఆత్మ శాంతిస్తుందనుకోడం భ్రమరా! చనిపోయిన మనిషి కోసం మనసంతటితోటి రెండు కన్నీటి బొట్లు కురిపిస్తే అందువల్ల దొరికే శాంతి మరి దేనివల్లా లభ్యంకాదు ఇది నా పాలసీ" అంటూ ఆగాడు సారధి

రమణమూర్తి అవాక్కయి విన్నాడు అతని మాటలు మంత్రంలా పని చేస్తున్నాయి


జటిలో ముండీ, లుంఛిత కేశీ
కాషాయాంబర, బహుకృత వేషం,
పశ్యన్నపిచ, నరుస్యతి, మూఢో
ఉదర నిమిత్తం, బహుకృత వేషం


అంటే " అర్థం కానట్టు చూశాడు సారధిని

"అంటేనా! పొట్ట కోసం పుట్టెడు వేషాలు అని చివరి పదానికి అర్థం ముందు వాటి అర్థం నాకూ తెలీదు అన్నాడు

అంత బాధ, బరువులోనూ నవ్వొచ్చింది రమణమూర్తికి


మరి నే వస్తాను మూర్తి! అన్నట్టు నా విషయం మీ బాబాయి వాళ్ళకు చెప్పకు వారి ఆత్మ గగ్గోలు పెట్టేస్తుంది సారీరా! వస్తాను" అంటూ గమ్యస్థానం లేని జలపాతంలా సాగిపోతున్న సారధిని కన్నీటి పొరల మధ్య చూస్తూ నిలబడి పోయాడు రమణమూర్తి □





కాలితే ఏం చేయాలో మా అమ్మకు బాగా తెలుసు.





తనకి అమ్మమ్మ నేర్పిందిట.

అబ్బ, అమ్మంటే మా అమ్మలా ఉండాలి. ఎంత బాగా చూసుకుంటుందని! అమ్మ మొన్న నా బుజ్జి బొమ్మ గౌను ఇస్త్రీ చేస్తుంటే పొరపాట్న నేను చెయ్యి పెట్టాను. వేలు కాలింది. గబగబా అమ్మ బర్నాల్ రాసింది. కాలితే అమ్మమ్మ కూడా అలాగే బర్నాల్ రాసేదిట.

నా బుజ్జి పాపా, నీకెప్పుడైనా కాలిందంటే నేనూ బర్నాల్ రాస్తాలే, బాగయిపోతుంది.
కదమ్మా! కదూ బర్నాల్!

బర్నాల్

ఇంటింటా విశ్వసింపబడినది.

BL 2078

సీరియల్

అంతరాలు-అంతర్యాలు

బోసుబాబు

(గత సంచిక తరువాయి)

ఆశాపాశ బంధితమైనది మానవ హృదయం నిజమే కాని జీవితంలో ఒక్కొక్క అనుభవం పొందే కొలది, ఒకొక్క ఆశ భగ్నమై పేలిపోతూ వుంటుంది అయినా కొత్త ఆశలు చిగురిస్తూనే వుంటాయి. ఇలా ఆశలకు, అనుభవాలకు మధ్య అంతరం కొనసాగుతూనే వుంటుంది అంతేకాదు కష్టాలతో కాలం వెళ్లబుచ్చడం కూడా పరిపాటి అయిపోయింది మనిషి ఆలోచనలలో మార్పు రానంతవరకు పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది

సుబ్బమ్మగారు దిగులుగా కూర్చుంది. చెంపకు చేయి ఆనించి ఏదో దీర్ఘంగా ఆలోచిస్తోంది ఆమె ఆలోచనలన్నీ ఒకే సమస్యపై కేంద్రీకరించబడి వున్నాయి అదే, సరోజ పెళ్లి సమస్య. దీని పరిష్కార మార్గం మాత్రం వారి వద్ద లేదు అందుకే ఈ అవస్థలు

సుబ్బారావుగారు బజారు పనులు చూచుకుని అప్పుడే తిరిగి వచ్చారు ఆయన వదనంలో కించిత్తు సంతోషం లేదు లాల్చీ విప్పి, పంచ ఎగదోపుకుని పెరట్లోకి వెడుతూ, భార్య దిగాలుపడి కూర్చుని వుండటం చూచారు. అప్పటికి పలకరించలేదు తిన్నగా బావి దగ్గరకు వెళ్లి నాలుగు చాదలు నీళ్లు తోడి, బిందె నింపుకుని తలార స్నానం చేసి వచ్చారు

ఉస్సురనుకుంటూ లోపలికి వెళ్లబోతోంటే బార్య పిలిచింది

'ఏమండి, మాట''

సుబారావుగారు ఆగారు బార్య అడిగే ప్రశ్న, తన సమాదానం రెండూ ఒకటేనని ఆయనకు తెలుసు భర్త ముఖంలోకి చూచింది భార్య ఆమె చూపులు కూడా మామూలు ప్రశ్ననే వేశాయి 'ప్స్ రాలేదు ' అంటూ ఒళ్లు తుడుచుకుంటూ లోపలికి వెళ్లిపోయారు

ఇంతకూ ఆ ప్రశ్న ఏమిటి? ముత్యాలరావు దగ్గర నుంచి సమాధానం వచ్చినదా అన్నదే ఇలా, పాపం సుబ్బమ్మగారు ప్రతిరోజు అడుగుతూనే వుంది ఆయన పెదవి విరుస్తూనే వున్నారు ఈ సారి మాత్రం గట్టిగా మాట్లాడి ఏ విషయం తేల్చేద్దామనుకుంది గదిలోకి వెళ్లింది

సుబ్బారావుగారు భార్య రావడం గమనించినా, ఎదురుగా గోడకు తగిలించి వున్న గాంధీజీ ఫోటో వెల్లివిరుస్తున్న చిరునవ్వును చూస్తూ, తాను మాత్రం ఓ నిట్టూర్పు విడిచారు.

'బాపు' తన పరిస్థితి చూచి వెక్కిరిస్తున్నాడని కాబోలు ఆ నిట్టూర్పు

భార్య అంది –

'ఏమండీ, మన పరిస్థితి ఇంతేనా ఏదైనా మోక్షమంటూ వున్నదా?'

'వున్నది తప్పకుండా వున్నది. నేను హరిమన్న రోజున ' అని చికాగ్గా అన్నారు ఆయన గుండె లోతుల్లోంచి వచ్చిన మాట అది – కాదు – బాధ అది అవును వ్యధాకులితమైన మనోవ్యాధికి మందేది. .?

'అల్లుడుగారు ఇంతవరకు సమాధానం ఎందుకు రాయనట్టు సందేహంతో అడిగింది భార్య

'నాకు మాత్రం ఏం తెలుసు '

'ఓ సారి మీరు వెళ్లొస్తే '

'వెళ్లి వస్తే బాగానే వుంటుంది మరి ఇంటి పరిస్థితి నీకు తెలుసుకదా పచారికొట్లో వంద రూపాయల బాకి అలాగే నిలబడిపోయింది ఓ స్నేహితుడ్ని అడగలేక, అడగలేక ఆత్మను చంపుకుని పదిహేను రూపాయలు చేబదులు తీసుకున్నాను ఇవన్నీ తీరేది ఎలాగో బోధపడటం లేదు మళ్లీ ఎవర్ని ముష్టెత్తమంటావు ' ఆయన బాధ తట్టుకోలేక పోయారు బార్యకైతే ఏమీ పాలుబోలేదు

దారిద్ర్యమన్నే సుడిగుండంలో పడి, బాధలనే మొసళ్లు చుట్టుముడితే తప్పించుకునే మార్గం లేక ఎన్ని కుటుంబాలు బలి అయిపోతున్నాయో ఎవరికెరుక

'ఏమండీ, ఇటు వినండి అసలా ఉత్తరం అల్లుడిగారికి అందినదా అని '

'ఏమిటే నువు మాట్లాడేది '

'అవునండి, మీకు అలానే వుంటుంది నా బాధ నాది '

'సీ ఎచ్చిగాని, అందక ఏమవుతుంది పోస్టువాళ్లు మింగేస్తారనుకున్నావా

'అది కాదండి, ఎందుకేనా మంచిది ఓసారి వెళ్లొస్తే బావుంటుందేమోనని '

'అవును నేను మాత్రం కాదన్నానా పైకం కావాలి అయినా, నాకో అనుమానం కలుగుతోందే '

'ఏమిటంటారు?'

'అసలీ సంబంధం అల్లుడికి ఇష్టం కాదేమో '

'మీరలా అనకండి అల్లుడిగారి మనసు నాకు తెలుసు ఆయన యోగ్యుడు మన పరిస్థితి బాగా తెలిసిన వాడు మన మీద, శాంత మీద వున్న గౌరవాభిమానాల కొద్దీ ఈ సంబంధానికి అంగికరిస్తారన్న నమ్మకం నాకుంది '

జరిగిన కథ -12: సరోజ తన స్నేహితురాలు శోభతో కూడా శ్యామ్ సుందరరావు ఇంటికి వెళుతుంది శోభ శ్యామ్‌ను ప్రేమిస్తుంది. శ్యామ్ కూడా తనకి శోబంటే ఇష్టమని ఆమెతో చెపుతాడు సరోజ శ్యామ్ వైపు ఆకర్షితురాలవుతోందని తెలుసుకుంటుంది శోభ శోభ, శ్యామ్‌ల ప్రేమకు అడ్డు గోడగా నిలుస్తాడు శోభ తండ్రి సరోజ తల్లితండ్రులు సరోజని ముత్యాలరావుకిచ్చి పెళ్ళి చేయాలనుకుంటారు కానీ సరోజ తనసలు పెళ్ళి చేసుకోనని చెబుతుంది శ్యామ్ తల్లి వర్ధనమ్మగారికి సరోజని చూస్తే అబిమానం ఉంది కానీ ఆ అమ్మాయిని కోడలుగా చేసుకోడానికి మాత్రం ఆమె మనసు అంగికరించదు

'మనమ్మాయి ఏమన్నది?'

'దానిదేముందండీ పిల్లముండ బాధనేది సహజంగా వుంటుందను-కోండి కాని మన పరిస్థితి దానికి మాత్రం తెలీదూ అయినా మరోసారి గట్టిగా అడిగి చూస్తాను '

'సరే అయితే, ఊరు వెళ్లేందుకు పైకం మాట ?'

'నా సలహా ఓటి వింటారా ?'

'చెప్పు త్వరగా '

'అటక మీద వాడకుండా దాచి వుంచిన ఇత్తడి బిందెను అమ్మేస్తే ?'

'నగలు, నాణ్యాలు, ఇళ్ళు వాకిళ్ళు అన్నీ పోయాయి ఇక మిగిలి వున్న పాత్రలు కూడా అమ్ముకుందామంటావా '

ఈ మాటలు భర్త నోటి వెంట రాగానే భార్య హృదయం కకావికలైంది ఏదో చెబుదామనుకున్నదే కాని గొంతు మూగబోయింది

'సరే .ఇవ్వు ఏం చేస్తాం పరిస్థితి అలాంటిది.' చివరి మాట అంటూ సుబ్బారావుగారు ముఖాన్ని ప్రక్కకు తిప్పుకున్నారు

అటక మీది బిందెను దింప, రిక్షాలో పెట్టుకుని బజారు వెళ్లారు

కాసేపటిలో సరోజ వచ్చింది ఆమె చేతిలో రెండు పీక్లులున్నాయి సరాసరి గదిలోకి వెళ్లిపోయింది

'అమ్మాయ్!' తల్లి పిలుపు

ఆ పిలుపు విని తల్లి దగ్గరకు వెళ్లింది సరోజ ఆమె వదనంలో విచారమనేది లేదు

'ఎక్కడికెళ్లావే చెప్పకుండా?'

'చెప్పే వెళ్లాను భలే దానివే. నీకు వినబళ్లేదు కామోసు '

'అది సరేగాని, నేను చెప్పిన విషయం ఆలోచించావా ?'

'ఏ విషయం?'

'నీ పెళ్లి విషయం '

'ఆలోచించి ఏం చేయమంటావు '

'అలా అంటావేమిటే మరచిపోయావా ఏమిటి మీ నాన్న మీ బావగారి ఊరు వెడుతున్నారు '

'వెళ్లమను '

'సరే మరి ఆయనతో ఏం చెప్పమని నీ ఉద్దేశం?'

'నా ఉద్దేశమా మీకు కావలసింది మీ నిర్ణయమా ?'

'తెలివితేటలు కట్టిపెట్టి సమాధానం చెప్పవే?'



అంతరాలు – ఆంతర్యాలు

'మీ నిర్ణయాలతో నాకు నిమిత్తం లేదు నేనసలు పెళ్లే చేసుకోను.'

'మరి ?'

'ఏమో మరి నాకే తెలీదు '

'అంటే మీ బావగారి మాట ఎత్త వద్దంటావు?'

'అంతే ముమ్మాటికి అంతే ఇకా విషయం నన్ను అడగవద్దు '

'ఇక ఆ జన్మాంతం ఇలాగే వుండిపోదలచావా?'

'ఏమో చెప్పలేను '

'పోనీ నీ దృష్టిలో ఎవరేనా వుంటే చెప్పు ఆలోచిద్దాము ' యధాలాపంగా అడిగింది తల్లి కాని, సరోజ మనసు ఎందుకో నిజం చెప్పమన్నది ఎంతో కాలం నుంచి మనసులో దాగి వున్న మాట అది అది తనకు తప్ప మరెవరికి తెలియదు ఇంతవరకూ చెప్పలేదు కూడా తల్లి ముఖంలోకి చూచింది కాని చెప్పటానికి తటపటాయిస్తున్నది

'ఏమిటే అలా చూస్తావు చెప్పదలుచుకున్నదేదో చెప్పు త్వరగా '

'నేను శ్యామంగారిని పెళ్లి చేసుకుంటాను ' ఈ మాట చెప్పి వెంటనే తల దించుకుంది

సుబ్బమ్మగారి ముఖాన నెత్తురు చుక్కలేదు 'శ్యామం' పేరు పిడుగు పాటులా వినిపించింది సముద్రాలన్నీ ఒక్కుమ్మడిగా పొంగి పోతున్నట్లు, భూమి బ్రద్దలై పోతున్నట్లు, ఎక్కడ నుంచో వచ్చిన అగ్నిగోళాలు ఆకాశంలో ప్రేలి క్రందకుపడి పోతున్నట్లు అనిపించింది

ఆమె కళ్లు తిరిగిపోతున్నాయి ఒళ్లు తూలిపోతోంది

'శ్యామం శ్యామం ఎవరా శ్యామం పరాయి కులంవాడు మంచివాడే కావచ్చు కాని, మన కులంవాడు కాదు పరాయివాడు ఏమిటిది? ఈ ఖర్మమేమిటి? ఈ ఘోరమేమిటి? మేమేం పాపం చేశాము? భగవంతుడు ఎందుకిలా పరీక్షిస్తున్నాడు? కులం చెడితే ఇక పరువేముంది ప్రతిష్ఠ ఏమిగాను ఈ కుటుంబానికి మిగిలిన ఆస్తిపాస్తులు, పరువు, ప్రతిష్ఠ, కులగోత్రాలే కదా ఇవి కూడా లేకుండా పోతే ఇక బ్రతకడం దేనికి ఎందుకోసం ఎవరి కోసం ఈ విషయం బయట పొక్కితే ఇంకేమైనా వున్నదా కుటుంబం బజారు పాలు కావడమే గదా గుక్కెడు నీళ్లయినా పుడతాయా ఎవరైనా మా గడపలో అడుగు పెడతారా లేదు ఇది కాదు ఏదో మోసం జరిగింది '

ఈ ఆలోచనలతో సుబ్బమ్మగారి శరీరం కంపించిపోయింది కళ్లు ఎర్రబడినాయి ముఖం కందగడ్డలా మారింది నుదుటిపై గల పెద్ద కుంకుమ బొట్టులోని రేణువులు కూడా రాలిపడుతున్నాయి

'సరోజా!' అని పెద్దగా ఎలిచింది ఇది ఎలుపు కాదు కేక ఎదురుగానే వున్నా అంతగా కేక వేసింది

'అమ్మా, ఏమిటే అలా వున్నావు?'

'ఎలా వున్నానమ్మా బాగానే వున్నాను బాగానే వున్నాను '

'ఇప్పుడు నేనేం తప్పు మాట్లాడానని?'

'తప్పు కాదా నువు మాట్లాడింది? ఏం మాట్లాడావో నీకు తెలుసా అసలు? ఎంత ఘోరమైన మాట అన్నావో తెలుసా? ఎంతటి అపచారమో నీకు తెలుసా ?'

సుబ్బమ్మగారు హృదయం పగిలిపోతుందేమోనన్నంత బాధతో, బిగబట్టుకుని మాట్లాడుతోంది ప్రతిమాటలోనూ తడబాటు ప్రతి శబ్దంలోనూ ప్రకంపన

'అమ్మా! ఇటు చూడవే, నా వైపు చూడు ఎందుకలా వెర్రిదానిలా అయిపోయావు?'

'అవునమ్మా, నేను వెర్రిదాన్నే మీ నాన్న ఒక పిచ్చివాడు అందరూ కలసి మమ్మల్ని వెర్రిబాగుల వాళ్లని చేశారు ఈ దశకు తెచ్చారు తల్లీ ఏం చెప్పను '

సుబ్బమ్మగారు తూలుతూ నేల మీద కూలిపోయింది

'అమ్మా ' అంటూ అమ్మ క్రింద పడిపోకుండా కూర్చోబెట్టింది సరోజ. తన రెండు చేతులలోను పట్టుకుంది

'అమ్మా, ఇలా చూడవే ' సరోజ కళ్లల్లో నీళ్లు తిరిగాయి కాసేపటికి తల్లి తేరుకుంది మంచినీళ్లు అడిగింది సరోజ లేచి వెళ్లి మంచినీళ్లు తెచ్చింది రెండు గుక్కలు గొంతులో పోసుకుని గ్లాసు క్రింద పెట్టి దీర్ఘమైన నిట్టూర్పు విడిచింది తల్లి

' 'ఎందుకే అలా అయిపోయావు ఇప్పుడేమైందని ' కూతురు మళ్లీ ప్రశ్నించింది


'సరోజా, నా మాట వింటావా నీవు చిన్న దానివి అనుభవం లేదు. శ్యామం ఎవరు? మన కులంవాడు కాదు అలాంటప్పుడు నీకీ ఆలోచన ఎలా వచ్చింది ఎవరైనా చెప్పారా లేక నీకే వచ్చిందా?'


'ఎవరూ చెప్పలేదు నేనే ఈ నిర్ణయానికి వచ్చాను అయినా పెళ్లికి, కులానికి సంబంధమేమిటమ్మా '

'వున్నది తల్లీ వున్నది పెళ్లికే కాదు, ప్రతిమనిషికి కులానికి సంబంధం వున్నది కులం లేనిదే మనిష లేడు నీవు లేవు, నేను లేను అవునమ్మా, అవును నా మాట కాదనకు '

'కులం పేరు మన ముఖాన రాసి వుందా అమ్మా పోనీ ఎవరి ముఖానైనా రాసి వుందా మనం వున్నదనుకుంటే వుంది లేదనుకుంటే లేదు. అంతా మనుషులే అందరిలోను ఒకే రక్తం వుంది.'

'అలా అనకు తల్లీ . నీకు తెలీదు కులం వున్నదని ధర్మం చెబుతోంది శాసిస్తోందిట నాకు మాత్రం తెలుసా ఈ కులాలున్నాయని '






పుప్పిపళ్లను ఎదుర్కోడానికి ఒక
సూపర్ ఫైటర్
వుంటేనే సాధ్యం.
ఒకరోజు మా అబ్బాయి పరుగెట్టుకొంటూ ఇంటికొచ్చాడు...
"అమ్మా, అమ్మా, ఆనంద్ పళ్లలో రంధ్రాలున్నాయి!"
"అవి పుప్పిపళ్లు బాబూ"
"పుప్పిపళ్లా?"
పళ్లు ఎలా నిరంతరం దెబ్బలకుగురి అవుతూంటాయో...
ఆహారకణాలపై బ్యాక్టీరియా చర్యతో ఆమ్లములు విడుదలై పంటి ఎనామిల్‌పై దెబ్బ తీస్తాయి. దీనితో పుప్పిపళ్లు ఏర్పడుతాయి.
...ఫోర్‌హాన్స్ ఫ్లోరైడ్ అతడి పళ్లను రక్షించడానికి ఎలా పని చేస్తుందోనని విడమర్చి చెప్పా.
Forhan's for the GUMS with active FLUORIDE to check tooth decay
ఫోర్‌హాన్స్ ఫ్లోరైడ్‌లోని ఫ్లోరైడ్ టూత్ ఎనామిల్‌తో కలిసి దానిని నిజంగా గట్టి పరుస్తుంది
...ఫలితంగా బ్యాక్టీరియా లోపలికి చొచ్చుకొని పోలేదు. పుప్పిపళ్లు ఏర్పడవు.
ఊమ్... రుచికరమైన, నురుగునిచ్చే నా సూపర్ ఫైటర్
ఫోర్‌హాన్స్ ఫ్లోరైడ్ ప్రసిద్ధ ఫోర్‌హాన్స్ రక్షణ అందిస్తుంది.
FOR THE GUMS
Forhan's
with active FLUORIDE to check tooth decay
ఫోర్‌హాన్స్ ఫ్లోరైడ్ చిగుళ్లను బిగిస్తుంది. పుప్పిపళ్లను ఎదుర్కొంటుంది.

అంతరాలు – అంతర్యాలు

అలా అంటావేమిటి ఈ కట్టుబాట్లు, ఈ నీతి – ఇవన్నీ మన కోసమేనా వున్నాయి, లేక వాటి కోసం వున్నామా. నాకు అర్థంగాకనే అడుగుతున్నానే చెప్పు '

అవునమ్మా నీకు అర్థం కాదు నాకూ అర్థం కాలేదు మన పెద్దలు, పూర్వులు చెప్పినవి, విధిగా పాటిస్తూ ఆచరిస్తూ వస్తున్నాం అంతేనమ్మా '

'అలా అయితే నాకే పాటింపులు, పట్టింపులు లేవు నా దృష్టిలో అందరూ ఒకటే అమ్మా! నాకు తెలియక అడుగుతాను భగవంతుని దృష్టిలో మానవులంతా సమానమా మానవుడి దృష్టిలో మాత్రం మనుషులంతా సమానం కాదూ!", ఏ ధర్మశాస్త్రంలో చెప్పారే ఈ న్యాయం ?'

'నాకూ తెలీదమ్మా తెలియదు మా కాలంలో ఇవన్నీ అడగలేదు అవును ఇప్పుడు కాలం మారిపోయింది నిజమే కాని, ఏమైనా సరే మేము మారలేము తల్లీ మా మటాలు ఇలా వెళ్లిపోవలసిందే '

'కాలం మారిందమ్మా నాకు నచ్చిన వాడు ఏ కులానికి చెందినవాడైనా సరే పట్టించుకోను '

'ఎందుకిలా మారిపోయావే ఎవరు మార్చారే ఆ శ్యామమేనా అనాడే అనుకున్నాను అతను తరచు మనింటికి వస్తోంటే '

'అమ్మా, పొరపాటు మాట్లాడకు ఆయన దేవుడు లాంటి మనిషి అనవసరంగా ఆడిపోసుకుంటే మనకే అపచారం '

'ఆయనెలాంటి వాడైతే మనకు దేనికే మనమానాన మనముండాలి గాని '

'మనకు తెలియని విషయాలను గుడ్డిగా పాటించాలనేనా నీ ఉద్దేశం నేనలాంటి గుడ్డిదాన్ని కాదు '

'నీ వయసెంత, నీ వెంత ఇంత ఆరింద మాటలు మాట్లాడుతున్నావంటే నేనే మనుకోవాలి తల్లిని కాబట్టి బిడ్డ కోసం కష్టాలు భరిస్తాననుకో కాని, మీ నాన్న, అన్నదమ్ములు, బంధువులు – ఇంతమంది వున్నారు కదా వీళ్లవరినీ ఖాతరు చేయవా అంతా నీ ఇష్ట ప్రకారమేనా?' తల్లి నచ్చజెప్పే ధోరణిలో అంది

'అమ్మా! నా పెళ్లి కోసమని, ఎవరైనా ఒక్క పైసా ఇచ్చే వాళ్ళున్నారా 'కులం' పేరు చెప్పేసరికి నా మీద దండోరాకి వస్తారా నా బాగోగులు పట్టించుకోని ఈ అన్నదమ్ములు, బంధువులు నాకు దేనికి?'

'మరి ఏకాకివైపోతావా?'

'ఏమయిపోయినాసరే. నేను మాత్రం నాకు ఇష్టం వున్న వారినే పెళ్లి చేసుకుంటాను ' అని ఖండితంగా చెప్పింది వెంటనే గదిలోకి వెళ్లి తలుపు వేసుకుని మంచం మీద వాలిపోయింది అంతటి ఆవేశం ఏమైపోయినదో మరి, గుండె నీరై కన్నీళ్లు జలజలరాలాయి గుండెల్ని పిండి వేస్తున్నట్లు బాధ పడింది ఆవేదనలో ఆలోచనలు శరపరంపరగా దూకాయి. ఆస్తిపాస్తులు లేకపోయినా నేను బాధ పడటం లేదు. నగలు, నాణ్యాలు లేకపోయినా బాధపడటం లేదు నిజానికి కట్టుబట్టలు కూడా సరి అయినవి లేవు ఇందుకు కూడా నాకు బాధలేదు. మేము పేదవాళ్లం మా పరిస్థితి ఇంతేనని తెలుసు కాని, నా మనసు కూడా పేదదేనా. ?. నా మనసుకు ఆలోచనలకు స్వేచ్ఛ లేదా ? అన్నిటికీ బానిసనేనా? ఇలాంటి బానిస బ్రతుకు బ్రతికే కంటే ఆత్మహత్య మేలేమో!. '

ఈ సారి మరింతగా కుమిలిపోయింది సరోజ అయినా చేయగలిగినదేమీ లేదు పరిస్థితులు ఎలా పరిణమిస్తాయో!?

సుబ్బమ్మగారు ఏడుస్తూ కూర్చుంది ఏమి చేయడానికి తోచడం లేదు ఈ విషయాలన్నీ భర్తతో ఎలా చెప్పాలో బోధపడటం లేదు తన సంసారం ఇంతగా నరకప్రాయమవుతుందని కలలోనైనా ఊహించ లేదు కాలం ఇలా మారిపోతుందని కూడా భావించలేదు.

★ ★ ★ ★

శోభ చిక్కిపోయింది వదనం విషాదంతో గూడు కట్టుకుని వుంది ఎప్పుడైనా చిరునవ్వు నవ్వినా, దానిలోంచి విషాదం తొంగి చూస్తూనే వుంటుంది మేడ మీది వరండాలోకి వచ్చి కాసేపు కుర్చీలో కూర్చుంటుంది మరి కాసేపు మేడ క్రింద వున్న లాన్స్‌ను, ప్రహరీ మూలగా పెరిగిన పెద్ద చెట్లను చూస్తూ వుంటుంది లాన్స్‌లో పూచిన పూలు ఆమెకు వాడిపోయినట్లే కనబడుతుంటాయి వీచేవి చల్లని గాలులైనా అవి వడగాలులుగానే తలపిస్తుంటాయి లేచి పచార్లు చేస్తుంది ఎప్పుడైనా స్కూటర్ శబ్దం వినబడితే అటువైపు చూస్తుంది

కొద్ది రోజుల క్రితం జరిగిన సంఘటన తన మనసును కలత పెట్టింది హైదరాబాద్ నుంచి వచ్చిన మేనత్త బలవంత పెడితే, ఆమెతో పాటు సినిమాకు వెళ్లింది కూతురుకు కొన్నాళ్ల పాటు తోడుగా వుండేందుకు, కొంత ఊరట కలిగించేందుకు మాధవరావు నాయుడుగారు, తన చెల్లెల్ని హైదరాబాద్ నుంచి పిలిపించారు ఆమె పేరు శ్రీలక్ష్మి, కూతురు ఉషను కూడా వెంట బెట్టుకు వచ్చింది ఉషకు పదేళ్లు వీరు ముగ్గురూ కలసి, సినిమా కెళ్లారు. వీరు కూర్చున్న కాసేపటికి శ్యామం ఒక్కడే వచ్చాడు వీరి సీట్లకు సరిగా మూడు సీట్ల అవతల కూర్చున్నాడు శోభ చూచింది కాని శ్యామం చూడలేదు సినిమా ప్రారంభానికి ముందు కొన్ని లైట్లు ఆర్పి వేయబడ్డాయి ఎడ్వర్‌టైజ్‌మెంట్లు ప్రారంభమైనాయి వెలుతురు మసకగా వుంది అప్పటి వరకు బాగానే మాట్లాడుతున్న శోభ ఒక్కసారిగా మారిపోయింది శ్యామం వైపు దృష్టి సారించింది శ్యామం తనను ఒక్కసారైనా చూస్తాడా లేదా అని వేచి చూస్తోంది శ్రీలక్ష్మి మాట్లాడుతూనే శోభ వైపు చూచింది ఆమె మనలో లేదని గ్రహించి –

'శోభా, ఇప్పటివరకు బాగానే వున్నావుగా, ఇంతలోనే ఏమైంది?' అని ప్రశ్నించింది

'ఏమీ లేదు అంటీ' అంది తత్తరపడుతూ శోభ. అయితే, శోభా అన్న పిలుపు చెవులకు సోకగానే శ్యామం ప్రక్కకు తిరిగి చూచాడు తనకు సమీపంలోనే శోభ కూర్చుని వుంది. రెండు క్షణాలు చూపులు నిలిపి ఆమె కళ్లల్లోకి చూచాడు. వెంటనే నిట్టూర్పు వెలికి వచ్చింది ఇద్దరిలో ఎవరి వదనంలోను చిరునవ్వు లేదు. ఇద్దరి చూపులు ఎంతో దిగులు చెంది-నట్లున్నాయి శోభ సినిమా చూస్తున్నప్పుడు శ్యామం, శోభను చూస్తున్నాడు శ్యామం సినిమా చూస్తున్నప్పుడు శోభ శ్యామాన్ని చూస్తోంది. ఇద్దరి చూపులు కలుసుకున్నప్పుడు మాత్రం లిప్తకాలంలోనే చెరిగి, చెదిరిపోతు-న్నాయి. ఆ సినిమాలోని సన్నివేశాలేమిటో ఇద్దరికీ అర్థం కావడం లేదు. తన నెవరో కట్టి పడేసినట్లుగా ఫీలవుతోంది శోభ. ముళ్ల మీద కూర్చున్నట్లుంది శ్యామానికి. ఇద్దరి మనసులు సంఘర్షణకు తలపడినట్లున్నాయి. 'నా స్థితి చూచి కూడా నీకు జాలి కలగడం లేదా శ్యామ్.. నన్ను మన్నించి ఆహ్వానించవా...' అన్నట్లుగా ప్రాధేయపడుతున్నట్లుగా వుంది శోభ మనసు.

'శోభా నువు ఎంతో మంచిదానివని నాకు తెలుసు. నిష్కల్మషమైన ప్రేమకు ప్రతీకవని కూడా తెలుసు. నిజంగా, ఈ క్షణంలో నిన్ను చూస్తోంటే, నా హృదయం కరిగి, కళ్లు చెమ్మగిలుతున్నాయి. కాని ఈ మసక చీకటి తెరలను అడ్డుగా చేసుకున్నాయి. అందుకే నా సజల నేత్రాలు నీకు కనిపించడం లేదు. నేనే కనిపించనివ్వడం లేదు. ఈ సమాజం నిన్ను ఆకాశంలో కూర్చోబెట్టిందని నీకు తెలియదు శోభా.. అందుకే నువు నన్ను మరచి పోవాలి.. మరచిపోవాలి...' అన్నట్లుగా బాధ పడుతోంది శ్యామం మనసు.

ఇంతలో విరామం గంట మ్రోగింది శ్యామం వెంటనే లేచాడు. శోభ ఉలిక్కిపడింది. శోభ వైపు ఓ సారి చూచి శ్యామం బయటకు వెళ్లిపోయాడు. పెదవుల ప్రకంపనను బలవంతం మీద ఆపుకుంటూ, కళ్లు తుడుచుకుంది శోభ. ఆంటీ పలకరిస్తే చిరునవ్వు చూపింది. విరామ సమయం ముగిసింది. సినిమా ప్రారంభమైంది. శోభ కూర్చున్న సీటుకు మూడు సీట్ల అవతల వున్న నాలుగో సీటు ఖాళీగానే వుంది. శోభ దుఃఖం ఆపుకోలేకపోయింది. కాని ప్రక్కనే

అంటి వుంది రెండు అర చేతులతోను గుండెను బిగబట్టుకుంది తల నొప్పిగా వుందని, తన్ను పలకరించవద్దని అంటితో చెప్పింది కళ్ళు మూసుకుంది సినిమా అయిపోయింది ఇంటికి తిరిగి వెళ్ళిపోయారు

ఆనాటి సంఘటన తలుచుకోగానే శోభకు కళ్ళలో నీళ్ళు సుడులు తిరిగాయి తాను వ్రాసిన లేఖ శ్యామానికి చేరకపోవడమే ఈ పరిణామానికి కారణమనుకుని కుమిలిపోయింది ఇప్పుడు ఏమీ చేయలేని స్థితి ఇలా ఆలోచిస్తుండగా గేటు త్రోసుకు వస్తున్న శ్యామల కనిపించింది చేయి వూపి స్నేహితురాలికి ఆహ్వానం పలికింది శ్యామల నేరుగా మేడ మీదకు వెళ్ళింది ఇద్దరూ కుర్చీలలో కూర్చున్నారు

'శోభా, ఇలా అయిపోయావేమే!'

'ఏం. బాగానే వున్నానుగా. ఇంతటి ఐశ్వర్యవంతురాలిని, నేను బాగా లేకపోవడమేమిటి?'

'నేను ఏవో కథలు విన్నాను. నిజమేనా?'

'నిజమేనే . అవి కథలే నిజం కావు కాలేవు ' ఈ చివరి మాట అన్నప్పుడు శోభ స్వరం గాద్గదికమైంది

'జీవితంలో ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి శోభా నీవు చిన్నదానివేమీ కాదు. పరిస్థితులను అర్థం చేసుకోలేనంత బేలవు కాదు నీ కేదో బోధలు చేయడానికి రాలేదు. స్నేహితురాలిగా నాకు తోచింది చెప్పడానికే వచ్చాను '

'ఇంతకూ, నీవు అనేదేమిటో నాకు అర్థం కావడం లేదు ' పరాకులోనే చిరాకు చూపుతూ అంది శోభ

'నీవు అలా చికాగ్గా వుంటే నే చెప్పేవి అర్థం కావు నీవు మళ్ళీ మామూలు మనిషివి కావాలంటే.. '

'అంటే ?'

'శ్యామాన్ని మరచిపోవాలి'

ఈ మాట పిడుగు పాటులా వినబడింది శోభ చెవులకి నిలువెల్లా వణికిపోయింది మళ్ళీ అంతలోనే దిగజారిపోయింది.

'శ్యామలా. నా పరిస్థితి చూచి కూడా హేళన చేస్తున్నావా. . హు (స్నేహితురాలిగా నాకు చెప్పే మాట ఇదేనా. మంచి మనసున్న మనుషులు ఎందరుంటారు. స్వార్థం లేని వ్యక్తులు ఎందరుంటారు ప్రేమను ప్రేమించగల మనోజ్ఞమూర్తులు ఎందరుంటారు శ్యామంగారి గురించి నీ కసలు తెలిసే ఇలా అంటున్నావా ఆయన ఎవరికీ అర్థం కానంత దూరంలో వున్న వ్యక్తి '

'అంతటి దూరాన వున్న వ్యక్తిని చేరుకోవాలన్న ఆలోచన ఎంత వరకు. . ?'

'ఆయన మనసు నాకు తెలుసు శ్యామలా ఆయన మూర్తి ఎక్కడ వున్నా, ఆ మూర్తికి ప్రతిమూర్తి వున్నది నా మనసులో మాత్రమే '

'ఇలా అయితే నీ కెవరూ చెప్పలేరు '

'నేనూ ఎవరికీ చెప్పలేను '

'నీవు కోరితే ఎంతో అందమైన వాళ్ళు, ఆజానుబాహులు, ఐశ్వర్యవంతులు వచ్చి క్యూలో వుంటారని నీకు తెలియదా శోభా..'

శోభ నవ్వింది దానిలో హేళన కనిపించింది

'అయితే నీ నవ్వేనా నీ సమాధానం?'

'అవును ' ఈసారి గంభీరంగా అంది శోభ

'నువు శ్యామాన్ని మరచి పోలేనప్పుడు, నీ జీవితం...'

'ఏమైపోయినా పరవాలేదు. నన్ను ఇలా కూడా బ్రతకనివ్వరా.. ' అంటూ దుఃఖం ఆపుకోలేకపోయింది

శ్యామల నిట్టూర్చింది. ఇక ఏమి చెప్పినా ప్రయోజనం లేదనుకుంది. వెళ్ళొస్తానని చెప్పి, లేచి వెళ్ళిపోయింది. శోభ శూన్యంలోకి చూస్తూ .. 'ఊ (. .' అంది

* * * *

సుబ్బారావుగారు ఇత్తడి బిందె తెగనమ్మి, వచ్చిన ఆ నాలుగు డబ్బులు జేబులో వేసుకుని ఇంటి ముఖం పట్టారు. ఎవరు ఎదురు పడినా నమస్కారం చెప్పడం తప్ప, ఆగి మాట్లాడటం లేదు. తన పట్ల గౌరవభావం, చాలా మందికి తగ్గిపోయిందని ఆయన ఇదివరకే గ్రహించారు ఆయన ధోరణిలో మార్పునకు ఇదే కారణం.

అలా నడుస్తోంటే పరంధామయ్య ఎదురయ్యారు. సుబ్బారావుగారు తన మామూలు ధోరణిలో నమస్కరించి ముందుకు సాగిపోతోంటే, అతగాడు మాత్రం ఏదో మాట్లాడాలన్న ధోరణిలో నే ఆగాడు. సుబ్బారావుగారు కూడా ఆగక తప్పలేదు. అయినా, అయిష్టంగానే నిలబడ్డారు. ఆయన మనసు చికాగ్గా వుంది

'ఎక్కడనించేమిటి వస్తున్నారు?' పరంధామయ్య ప్రశ్న.

'ఇక్కడ నుంచేనండి. చిన్నపనుంటే ముగించుకుని వెడుతున్నాను '

'కులాసాయేనా . '

'మీ దయవల్ల, ఆ భగవంతుని దయవల్ల కులాసాగానే వున్నాను. కాని, ఈ మధ్య కొంత కాలం నుంచి గుండె బిగబట్టినట్లుగా వుంటోంది నరాలు పట్టేసినట్లూనూ . '

'మంచి మందు ఏదైనా వాడండి ఓసారి నాతో రాకూడదూ కృష్ణమూర్తి డాక్టరు గారి దగ్గరకు తీసికెడతాను '

'నాకేమీ పరవాలేదు లెండి ఏదో ఇలా బ్రతికితే చాలు '

'అవుననుకోండి అయినా.. నేనొక మాట చెబుతాను బాధపడరు కదా?'

'అయ్యో, తప్పకుండాను బాధ దేనికండి '


'ఆ పత్రికాయన, శ్యామంగారు మీకు బాగా పరిచితులా?'


'అవునండి, ఆయన ఎంతో యోగ్యుడు మంచి మిత్రుడు కూడా '

'అలాగా నేను, ఆయన్ని గురించి అంత మంచిగా వినలేదే '

'ఏం ?'

'మరేంలేదు . అయినా ఒకరి మంచి చెడ్డలతో మనకేం పనిలెండి. మీరు మిత్రులు, సన్నిహితులు కాబట్టి చెబుతున్నాను. మీకు బాధ కలుగదంటేనే





సుమా. '

'తప్పకుండాను చెప్పండి . తటపటాయిస్తారే '

'ఆఁ ఏంలేదు. స్వల్ప విషయమే లెండి మనమ్మాయి తరచు, ఆ శ్యామ సుందరరావు గారింటికి వెళ్లడం నేను గమనించాను. అసలే రోజులు సరిగా లేవు అందునా ఈడొచ్చిన పిల్ల నేనుగాక, మరెవరైనా చూస్తే ఏమనుకుంటారు. సంబంధాలు రావడం ఎంత కష్టమవుతుంది ఈ విషయంలో ఇతర్లను అనుకోవడం కంటే, మనమ్మాయిని అదుపులో పెట్టుకోవడమే మంచిదేమో.... మిత్రులు గనక ఈ మాటలైనా చెప్పాను. కాకపోతే అసలు పట్టించుకునేవాడినే కాదు "

సుబ్బారావుగారికి పరంధామయ్య మాటలు కొంతవరకే వినిపించాయి ఇకా తర్వాత, ఆయన మతి సరిగాలేక శబ్దాలు మాత్రమే వినబడుతున్నాయి తప్ప వాటి అర్థాలు మనసు కెక్కడం లేదు అదొక నిద్రావస్థ.. కొన్ని క్షణాల తర్వాత . తెలివి వచ్చింది ఎదురుగా ఎవరూలేరు పరంధామయ్య ఎప్పుడు నిష్క్రమించినదీ ఆయనకు తెలియనే లేదు

-సుబ్బారావుగారి కాళ్ళు, నిలుచున్న చోటనే వున్నాయి. అవి చప్పబడి పోయాయి కదల లేకపోయాయి రుగ్మతలా వుంది తలపోటు ప్రారంభ-మవుతున్న సూచనలు వదనంలో ప్రతిఫలించాయి చేతిలో తల నొక్కుకున్నారు కళ్ళు చిట్లించారు ముక్కుపుటలు పెద్దవి చేస్తూ, పళ్ళు బిగబట్టి గుటకలు మ్రింగుతున్నారు. ఉక్కిరిబిక్కిరైన ఆ అవస్థలో ఆలోచనల ప్రవాహం

"సుబ్బారావు! నీకు ఎవరు మిత్రులు. ఎవరు శత్రువులు. ఎవరు ఆప్తులు. ఎవరు కాదు ఈ స్వల్ప విషయాలు కూడా నీవు గ్రహించలేవా? దేనికోయ్ నీ బ్రతుకు . ? ఏళ్ళు రాగానే సరా ఆలోచనా, వివేచనా వుండొద్దూ ఆ శ్యామంగారు ఎంత తియ్యగా మాట్లాడతాడు పరాయి ఆడపిల్ల తెలిసో, తెలియకో ఒకవేళ వచ్చినదే అనుకుందాము. అలా రానివ్వవచ్చా బుద్ధి చెప్పి పంపద్దూ ఈడు వచ్చిన ఆడపిల్లలతోనా స్నేహం వాళ్లకు పెళ్ళిళ్ళు కావాలనేనా. అయినా, సుబ్బారావు, నీకు బుద్ధిలేకుంటా ఇతరులను అనుకుంటావు దేనికి. నీ పిల్లను అదుపులో పెట్టుకోలేవు ఆ మాత్రం చాత కాదూ. క్రమ శిక్షణతో పెంచే బాధ్యత లేదూ .. "

ఇంతటితో ఆయన ఆలోచనలకు బ్రేక్ పడింది అడుగు ముందుకు పడింది ముందుకు పడిపోతున్నట్లు, దూకుతున్నట్లుగా, దూసుకుంటూ వెళ్ళి పోయారు ఇంట్లో అడుగు పెట్టగానే, ఆయాసం తట్టుకోలేక, గొడుగును మూలపడేసి, టేబిల్ ప్రక్కన వున్న కుర్చీలో కూలబడ్డారు గుండెల మీద చేతులు పెట్టుకుని అదుముకున్నారు ముచ్చెమటలతో బట్టలు, తాను కూడా ముద్దయి పోయారు చూపులు శూన్యంలో నిలబడి వున్నాయి. ఎదురుగా వున్న ఏ వస్తువూ కనిపించడం లేదు. ఆ శూన్యంలో సరోజ, శ్యామం కలసి పకపక నవ్వుతున్నట్లు కనిపించారు పరంధామయ్య సహా, అనేక మంది మిత్రులు తనను చూచి హేళనగా నవ్వుతున్నట్లు కనిపించారు

తన గత చరిత్ర ఏమిటి. .? ఇప్పటి దుర్దశ ఏమిటి . ? పరువు, ప్రతిష్ఠలు పోయినప్పుడు మనిషి బ్రతికేం . చచ్చేం

ఆవేదనలో ఆందోళన ఆందోళనలో ఆలోచన.

"ఒకప్పుడు నేనొక గొప్ప దేశ భక్తుడినా.. ఫ్రీడం ఫైటర్‌నా మహానాయకుడినా కాని, ఇప్పుడు ఎందుకూ కొరగాని దద్దమ్మనా తెలివిహీనుడనా. నేను నిజంగా త్యాగాలు చేయలేదూ సర్వాన్ని త్యజించ లేదూ . అయినా, నా త్యాగానికి ఫలితం ఏమిటి? ఏమిటి ? ఈ దౌర్భాగ్య పరిస్థితేనా ఈ అవస్థలు, అగచాట్లేనా . నిజమే మరి అంతా తెలివిగలవాళ్లే నేనే మూర్ఖుణ్ని వాస్తవాలు చూడలేక పోయాను అయినా,

ఇతరుల తప్పేముంది. ఎవరి నైజం వారిది. ఇదే మరి ప్రపంచ నైజం.... మన జాగ్రత్తలో మనం వుండాలి. నిజమే.... వుండాలి. అసలు మా ఆడవాళ్ళకు బుద్ధనేది వున్నదా అని. దీనివల్లనే ఈ కుటుంబం ఇలా తయారైంది. ఇప్పుడు పరువు బజార్నపడితే నేనేంకావాలి

ఈ ఆలోచనలతో ఆయన మెదడు కాగిపోతోంది. ఒళ్ళు కాలిపోతోంది గుండె మండి పోతోంది. పిడికిలి బిగించబడిన కుడిచేయి ప్రక్కనే వున్న టేబిల్‌మీద ఆనివున్నా, అది గజగజ వణుకుతోంది. కనుగ్రుడ్లు ఇంతింతలు చేసుకుని ప్రయత్నపూర్వకంగా గోడల వైపు, పటాల వైపు చూస్తున్నారు. దృష్టి మారింది. అది, ఇంటిలోకి ప్రసరించింది. అనుకోకుండానే కేకపెట్టారు ...

"ఏమేవ్!"

అక్కడితో ఆగారు. మళ్ళీ ఆయాసం రొప్పు, గుటకలు

"నిన్నేనే ఎక్కడ చచ్చావు. ఏబ్రాసిముండ. .." ఈసారి స్వరం మరింత పెరిగింది

సుబ్బమ్మగారు, ఈ కేకలు విని చరచర ముందు గదిలో కొచ్చింది భర్త ధోరణి చూచి భయపడి పోయింది.

"ఏమండీ, ఏమైంది అలా వున్నారేం?"

దగ్గరకు వెళ్ళింది నుదిటిపై చేయివేసి చూడబోతే, ఆ చేతిని విసిరి కొట్టారు

"ఏమైందా, మన పరువు బజారు కెక్కింది "

"ఇప్పుడు మన మేం చేశామని?"

"ఎదురు ప్రశ్నించకు. నోర్ముయ్. "

'ఏదో చెబుతున్నారు గదండీ అందుకే అడిగాను."

"ఛీ.. అప్రాచ్యపుదానా నా నోటింట చెడు మాటలు రానివ్వకు. ఫో .. లో పలికి... " అంటూ కుర్చీలోంచి చివాల్న లేచి భార్యను ఒక్క నెట్టు నెట్టారు

"ఏమిటండీ ఇది . నేనేం చేశాను " భార్య వణికిపోతూనే అడిగింది పాపం

"నాకు ఎదురు చెబుతావా రాస్కెల్ పుంథాకోరు ముండా. ' అని చాచి రెండు చెంప దెబ్బలు కొట్టారు.

భార్య తూలిపోతూ క్రింద పడబోయింది

"ఈ సుబ్బారావు చచ్చాడనుకున్నారా అప్రాచ్యపు ముండల్లారా భ్రష్టుపట్టిస్తారా ఈ కుటుంబాన్ని ఏది . అదేది? .." అంటూ గద్దించారు మళ్ళీ

గదిలో మగత నిద్రలో వున్న సరోజ, అరుపులు విని లేచింది తలుపు తెరచి ముందు గదిలోకి వచ్చింది తల్లి చెంపలు వాచి, ఎర్రబడి వున్నాయి నాన్న ముఖం కందగడ్డలా వుంది కళ్ళు నిప్పులు కక్కుతున్నాయి.

కూతుర్ని చూడగానే సుబ్బారావుగారు ఉగ్రుడయ్యారు కోపం తీవ్రమైంది

"సరోజా, ఇలారా!" అని గర్జించారు

సరోజ కదల లేదు. విషయం బోధపడక అక్కడే నిలబడింది

"తీసుకు రావే దాన్ని. ఒళ్ళు మండి పోతోంది" అరిచారు భార్యను చూచి

"రామ్మా, ఎందుకో మీ నాన్న పిలుస్తున్నారు "

సరోజ ఇంకా కదల లేదు.

సుబ్బారావుగారు మహోగ్రుడై దూకుడుగా వెళ్ళి కూతురు చెంపను చెళ్ళు మనిపించారు తల నొప్పితో బాధపడుతున్న సరోజకు ఆ దెబ్బ సుత్తి దెబ్బలా తగిలింది

"అమ్మా!...." అని కేకపెట్టింది

"ఎవడే ఆ శ్యామం ... ఎవడా శ్యామం.. చెప్పు... తాట వలిచేస్తాను. మగాళ్ళతో నీకేం పని చెప్పు." అంటూ సమాధానం కోసం ఎదురు చూడకుండానే ఎడం చేత్తో జుట్టు పట్టుకుని, తలను వూపుతూ దవడల మీద కుడి చేత్తో అదేపనిగా కొట్టారు.

సరోజ క్రిందకు పడబోతోంటే, తల్లి పట్టుకో బోయింది. సుబ్బారావుగారు భార్యను నెట్టేశారు ఆ త్రోపునకు, ఆమె వెళ్ళి గోడకు కొట్టుకుంది కుడి జబ్బకు బాగా దెబ్బ తగిలింది మోచేయి వద్ద చర్మం చిట్లి రక్తం స్రవించింది. ఆయన మాత్రం కూతురు జుట్టు విడిచిపెట్టలేదు. ఆ జుట్టును గట్టిగా బిగ బట్టి, బలం



కొద్దీ క్రిందకు గుంజి మరో చేత్తో వీపు మీద ఎన్నో దెబ్బలు కొట్టారు. సరోజ ఆ దెబ్బలు తట్టుకోలేక ఎన్నో కేకలు వేసింది

ఈ రగడలో, రట్టులో ఎవరి గోళ్ళు గుచ్చుకున్నాయో గాని, సరోజ ముఖం మీద, చేతుల మీద చాలా చోట్ల గాట్లు పడి రక్తం చిందింది సుబ్బారావు గారి చేతుల మీద కూడా అలాంటి గాట్లే పడ్డాయి

'ఏమండీ, ఊరుకోండి మీకు దణ్ణం పెడతాను కొట్టకండి విడిచి పెట్టండి మీ కాళ్ళు పట్టుకొంటాను .." అని పాపం ఆ ఇల్లాలు రక్తం స్రవిస్తున్న దెబ్బలతోనే భర్త చేయి పట్టుకుంది ఆయన ఈసారి కాలితో తన్నారు అయినా . క్రింద పడిపోయినా తన్నిన ఆ కాలునే ఆమె గట్టిగా పట్టుకుంది ఏ దెబ్బ తగిలినదో గాని, ఆమె నోటి వెంట రక్తం దారకట్టింది

సరోజ కూడా దెబ్బలు తట్టుకోలేకపోయింది

"నాన్నా, నన్ను చంపేయండి నాన్నా. నన్ను చంపేసెయ్యండి నేనిక బ్రతకను. బ్రతకలేను... " అంటూ రోదిస్తూనే కేకలు పెట్టింది

"చచ్చిపో... చచ్చిపోవే .. నాకు, ఈ కుటుంబానికి, నీకు, పీడ విరగడవుతుంది. పరువు, ప్రతిష్ఠలకు అర్థం తెలుసా నీకు నీ పెళ్ళి కోసం, మీ అమ్మ, నేను పడుతున్నపాట్లు . నీకు తెలుసా . నీవు బజారు కెక్కితే, బటాచోరువైతే, మమ్మల్ని ఏ నూతిలో పడి చావమంటావే . '

ఆయాసం ఆగడం లేదు. మాటలు తడబడుతున్నాయి. ఆ తడబాటులో ఉమ్మి నురగలు ఆ నురగల నుంచి తుంపరలు చిమ్ముకుంటున్నాయి

'ఏమండీ, మీకు పుణ్యముంటుంది దాన్నేమనకండి నన్ను కొట్టండి నన్ను చంపండి... హయ్యో, భగవంతుడా, ఎందుకు మమ్మల్నిలా పరీక్షిస్తున్నావు . "

సుబ్బమ్మగారి గుండెలు వ్రక్కలయ్యే బాధకు అంతు లేదు

"అమ్మా! నువ్వు ఏడవకే. నేను చూడలేను. నేనిక బ్రతకలేనే చచ్చిపోతాను నిజంగానే చచ్చిపోతాను. ఏ పాపం చేయని నాకు ఇదే నా శిక్ష నాకెవరూ లేరు. "

మళ్ళీ చెంప దెబ్బ ఛెళ్ళుమన్నది ఈసారి సరోజ 'అమ్మా!' అని అరవబోయింది కాని అరవలేక పోయింది. శోషిల్లి పడిపోయింది తల్లి ఆ దృశ్యం చూడలేక, అమాంతం వెళ్ళి భర్తమీద పడి, బలవంతాన పట్టుకుని గదిలోకి నెట్టుకు పోయింది.

కొద్ది నిముషాల్లోనే దురదృష్టకరమైన ఈ సంఘటన యావత్తు జరిగిపోయింది.

(ఇంకా ఉంది)



వెంకట్. ఉరవకొండ

★ నేడు స్త్రీ అడుగడుగునా బలైపోతున్న ఈ కుహనా సంప్రదాయ సమాజంలో ఆడదాన్ని పవిత్రంగా చూసుకునే మగవాళ్ళు లేనే లేరని చెప్పాలి . .

● ఉన్నారు. వారి వారి భార్యలు పవిత్రమైనవారై వుంటే చాలుననుకొనేవారు; "తనని మించి తాటికాయ అంత పిడుగు" అన్నట్టు వీరికి - వీరి కుటుంబ స్త్రీల పవిత్రత భంగం కాకుండా వుంటే చాలు ఇటు ఆధునికులమని చెప్పుకుంటూ, అటు తమ ఆడవారికి మటుకు సంప్రదాయం వర్తింప చేస్తూ సమాజంలో కుహనా సంస్కృతికి సంప్రదాయానికి వూపిరి పోస్తూ ఆనందిస్తుంటారు. ఆడదాన్ని పవిత్రంగా చూసే ఎవరూ ఏ ఆడదాన్ని నీచంగా చూడలేరు అది తల్లి అయినా, పనిమనిషైనా సరే. అలాంటివారూ ఉన్నారు కాని వారి దృక్పధపు వెల్గులు విస్తరించిన చీకట్లలో చిరుదీపాల్లాగా బలవంతంగా వెల్గుతున్నాయి. అందుకే ఎక్కువగా కనబడరు.

★ నవసమాజంలోని దురాచారాలను విమర్శిస్తూ, వాటిని మానవుని నుండి పారద్రోలే కృషి చేసే రచనలు మీరెందుకు చేయరు?

● అసలు చెప్పిన మాట వినేవారినీ, తమ ధోరణిని చెప్పారని మార్చుకొనే వారిని చూపెట్టండి మహాశయా ఊదరకొడతాను (ఈ చిట్కా తెలిస్తే - నచ్చుని రచనలు ఎవరూ చెయ్యరు!)

సి.హెచ్.ఎన్. నిడుదవోలు

★ వేలకివేలు పోయి లక్షలకి లక్షలు మొదలైంది. ఈ వరకట్నం ఇలాగే కొనసాగుతుందా? మారుతుందంటావా అక్కయ్యా?

● మారుతుంది-అమ్మాయిలు తిరగబడితే అమ్మాయిల తల్లి తండ్రులు - ధైర్యంగా నిలబడితే. పెళ్ళి ముఖ్యం అని ఆడపిల్లలూ, పిల్లని ఎలాగేనా పెళ్ళిచేసి పంపించడమే బాధ్యత అని తల్లి తండ్రులూ, అన్నదమ్ములూ అనుకుంటున్నన్నాళ్ళు - ఇది పోదు

కె. ఎ. ఆర్. ఖర్గపూరు

★ అసలు హిందూమతం మిగిలి వుందా మార్పులు తేడానికి అన్నారు. దీని అంతర్యం ఏమిటి?

● ఏంలేదు ప్యూర్ హిందూయిజమ్ మిగిలిలేదని ఉన్నదంతా అవకాశవాద హిందూమతం అని. హిందూమతానిది అతి విశాల హృదయం - దాల్లోంచి అంతా పోవచ్చు. ఎవరేనా రావచ్చు. మనకి ప్రత్యేకించి దేవాలయ దినాల్లేవు ప్రత్యేకించి దేవుడు లేడు ముక్కోటి దేవతలు! ఎవర్నేనా కొలవవచ్చు. ఈ దేవుడేం చెయ్యలేదని అలిగి మతం మార్చుకోనూ వచ్చు.. గుడికి వెళ్ళి తీరాలన్న నిబంధనలేదు కాంగ్రిగేషన్ తరుచూ లేనిదే మతం ఎలా బలపడుతుంది? మన మతం గురించి దేవుళ్ళ గురించి మన పిల్లలకి కామిక్స్ చెప్తున్నాయి.

ఎస్. ఎస్. నారాయణపూర్

★ ఎక్కడెక్కడ హిందువులు అల్ప సంఖ్యాకులో ఆయా భూభాగాలు మాతృదేశం నుంచి విడిపోతున్నాయి

● నిజమే మనం మన మతాన్ని గౌరవిస్తాం ప్రభుత్వ విధానాలని వ్యతిరేకించం మన జనాభా తగ్గుకుంటూ రావడంలో ఆశ్చర్యంలేదు.

కె. పి. ఆర్. సికిందరాబాదు

★ నమ్మకాలు తెలివి తక్కువతనమా?

● కాదు. మన ఆశలు పరీక్షకి నిలవడం అని నేను అనుకుంటాను

పి.ఎస్.బి. రాజమండ్రి

★ విదేశాల్లో ప్రజలు ఎవరికివారు తమ దేశంపట్ల గౌరవభావంతోనూ దేశాభివృద్ధిపట్ల తమవంతు కృషి చేస్తారు. అదే మనదేశంలో అయితే మునిసిపల్‌వారు, పన్నులశాఖలు ఎవరికి అందినంత వారు మేత మేస్తూనే వుంటారు. ఇదేనా మన రాజీవుడు అందించే సక్రమ పాలన?

● దూరపు కొండలు నునుపు అన్నమాట మీరు వినలేదా? ఆ దేశాల్లో వున్న 'మన'వాళ్ళూ మాతృదేశాభిలాష తెగచూపిస్తారు. కనీసం రాజీవుడు క్లీన్ చేస్తాననేనా అంటున్నాడు- ఇది మన ఆనవాయితీ అని అనకుండా. అందుకే సంతోషం.

మధు. కొటాల

★ వరకట్నం దురాచారాన్ని రూపుమాపడానికి మీరేమైనా చేస్తున్నారా?

● వరకట్నం- ఇవ్వలేదు. పుచ్చుకోలేదు. వ్యక్తిగా యింతకంటే ఏం చెయ్యాలి?!

మాధవ. కర్నూలు


★ మనది సెక్యులర్ దేశం కాని ఇతర మతాలవాళ్ళు మన మతం వారిని బలవంతంగా మతం మార్పిడి చేసే హక్కు ఎవరిచ్చారు?


● ఇది మరీ బాగుంది మనవాళ్ళు మారడానికి సిద్ధంగా వుంటే- వాళ్ళు రావద్దనాలా?! బలవంతంలేదు .. ఆశ చూపించడం బలవంతంకాదు.

ఎమ్. ఎస్. ఆర్. కాజ

★ ప్రేమిస్తే పెళ్ళవుతుంది - పెళ్ళయితే యిల్లవుతుంది- ప్రేమకు ఒక రూపొస్తుంది- పెళ్ళికి ఒక వూపొస్తుంది- అని ఒక తెలుగు సినిమా పాట మధురంగా రేడియోలో వినిపిస్తూంది.. ఎంత వరకూ నిజం?

● మధురంగా పాడినంత వరకే. తెలుగు సినిమా పాటలలోంచి జీవితం వూహించు కొంటే అంతే సంగతులు! □







ఆకాశం నల్లరంగు చీర కట్టినట్టుంది సరుగుడు చెట్ల సవ్వడి, కీచురాళ్ళ రొద భయంకర నిశ్శబ్దాన్ని ఛేదిస్తున్నాయి. అద్దూ, అదుపు లేని సముద్రం అలలతో పరవళ్ళు తొక్కుతుంది. అర్ధరాత్రి అందునా అమావాస్య కావడంతో మదించిన మదపు టేనుగులా వుంది సాగరం. అంతటి భయంకర సాగరానికి వెరవకుండా దగ్గరి కెళుతున్నారిద్దరు. ఒక యువకుడు, యువతి. మోకాలిపై లోతులో నిలబడి ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటూ, మూగకళ్ళతో

తల్లితండ్రులుగా మారండి

శ్రీకాకుళపు రామకృష్ణ

మాట్లాడు కుంటున్నారు. ఆకాశాన్నంటుదామని పైకెగెసిన ఒక కెరటం మధ్యలోనే విరిగి వారిపై పడింది. ఈ ప్రపంచంలో మీకు చోటు లేదు అన్నట్టు తనలో యిముడ్చుకుంది విశాల హృదయంతో సాగరం

వాళ్ళ చరిత్ర పునరావృతం అవుతూ వున్నదే కొడుకు ప్రేమకి ఖరీదు కట్టాడా యువకుడి తండ్రి తన వ్యసనంతో కూతురి ప్రేమకి సంకెళ్ళు వేశాడా యువతి తండ్రి. పవిత్రమైన వారి ప్రేమ బంధాన్ని వివాహబంధంగా మార్చడానికి అడ్డుగోడలై నిలిచారా పెద్ద లిద్దరు. ఫలితంగా వారి పిల్లలు ప్రపంచం నుండి నిష్క్రమించారు

* * * *

రవి విద్యార్థి దశలో వున్నాడు. లేమి అంటే తెలియని కుటుంబానికి ఒక్కడే కొడుకు ఉరకలు వేసే వయసు వయసు చేసే చిలిపి పనులు అవసరాన్ని మించిన డబ్బు రవిని ఒక పోకిరిలా చేశాయి. కాలేజీలో రవిచేత అవమానింపబడని ఆడపిల్ల లేదంటే అతిశయోక్తి కాదు ఓ రోజు తెలుగు లెక్చరర్ పాఠం పూర్తి చేసి డౌట్స్ అడగమంటే "ఈ రోజు పద్మజెందుకు కోపంగా వుంది సార్?" అని అడిగాడు దాంతో ఆ పద్మజ పద్మాలవంటి నయనాలు అశ్రుపూరితా లయ్యాయి వారం రోజులు సస్పెండ్ కాబడ్డా మళ్ళీ మొదలు. ఇంట్లో ఒక్కడే కొడుకు కావడంతో ఏమీ అనలేక పోయేవారు. ఆ రోజు రవి జీవితంలో మరపురాని రోజు. రవిలోని సద్గుణాలు బయటకు తీసిన రోజు. ఆ రోజు...



ట్రాన్స్‌ఫర్ వల్ల రవి క్లాసులో ఒక అమ్మాయి చేరింది. ఈ విషయం రవికి తెలియదు మామూలుగా క్లాసుకి వచ్చాడు అమ్మాయిల వంక చూస్తూ. రాధ, గిరిజ, రాణి, వారిజ, నీరజ, వాణి, పద్మజ,. పద్మజ ప్రక్కన ఎవరో కొత్త అమ్మాయి సోగకళ్ళతో ముద్ద మందారం స్నిగ్ధ సింధూరంలా వుంది ఆగిపోయాడు రవి.

"ఎక్స్‌క్యూజ్‌మి, మీ పేరు? ఎక్కడ్నుంచి వచ్చారు?"

"వరంగల్ నుండి వచ్చాను నా పేరు అవంతి" మాటల్లో కంగారు, అంతకు ముందే రవి గురించి తోటివాళ్ళు అంతా చెప్పారు.

"థాంక్స్, నా పేరు రవికుమార్ సింప్లీ రవి. మీకే అవసరం వచ్చినా నన్నడగండి" అని తన సీటులోకి వెళ్ళి కూర్చున్నాడు రవి

"అవంతి, ఎంత అందమైన పేరు, అందమైన మనిషి లెక్చరర్ పాఠం సాగుతున్నా రవి ఆ ఆలోచనలన్నీ అవంతి పైనే అవంతిని చూడగానే అందరిలా ఏడిపించాలని పించడం లేదు ఏదో స్పందన, గౌరవం కలుగుతున్నాయి. ఏదో ఆకర్షణ స్వంత మనిషిలా అనిపిస్తుంది అవంతి ముందు సిల్లీగా కన్పించకూడదు." నిర్ణయించుకున్నాడు రవి

రోజులు గడుస్తున్నాయి. రవి క్రమం తప్పకుండా కాలేజి కొస్తున్నాడు అదివరకటి పోకిరి అలవాట్లన్నీ మానుకున్నాడు. ఇప్పుడు రవి ఉత్తమ విద్యార్థిగా గుర్తింపబడుతున్నాడు అతనిలో అజ్ఞాతంగా వున్న ఉత్తమ లక్షణాలని తనకి తెలియకుండానే తట్టిలేపింది అవంతి

పరీక్షలై పోయాయి చివరి రోజునన్నా అవంతితో తన మనసులోని మాట చెబుదామను కున్నాడు కాని చెప్పలేక పోయాడు చెబితే ఏమనుకుంటుందో అని వూరుకున్నాడు.

రిజల్ట్సు వచ్చాయి. అవంతి కాలేజీ కొచ్చింది మార్కుల కోసం అవంతి దగ్గరెవరూ లేకపోవడంతో వెళ్ళి అడిగాడు రవి.

"అవంతి, నీతో కొంచెం మాట్లాడాలి, కాలేజి నుండి వెళ్ళేటపుడు వీలవుతుందా?"

'నాతోనా! సరే కాలేజీ నుండి వెళ్తూ మాట్లాడదాం" అంది అవంతి.

రవి, అవంతి నడుస్తున్నారు ఏదో చెప్పాలి. తన మనసులోని మాట ఎలా వ్యక్తం చేయాలో తెలీక మథన పడుతున్నాడు రవి. చివరికి అవంతి అంది.

"ఏదో మాట్లాడా లన్నారు?"

"అవును"

"చెప్పండి."

"ఈ సంవత్సరం కాలేజీ ఫస్ట్ ఎవరో తెలుసా?" అడిగాడు రవి.

"తెలుసు. మీరేగా."

"అవును నైన్టీ పర్సెంటొచ్చింది అది కూడా తెలుసుగా?"

"తెలుసు, అయితే....?"

కలిస్తే!

దేశం దేశం
కలిస్తే ప్రపంచం
నదులూ నదులూ
కలిస్తే సముద్రం
చేయీ చేయీ
కలిస్తే స్నేహం
మాటా మాటా
కలిస్తే ఐకమత్యం
స్వరమూ స్వరమూ
కలిస్తే రాగం
గొంతూ గొంతూ
కలిస్తే యువళగీతం
మనసూ మనసూ
కలిస్తే మమకారం

—మంతెన విజయలక్ష్మి

"తల్లితండ్రులూ మారండి"

"లాస్టియర్ ఎంతొచ్చిందో తెలుసా?" మళ్ళీ అడిగాడు

"తెలియదు" అంది అవంతి

"ఆర్డినరి అత్తెసరు మార్కులు. పైగా కాలేజీలో బాడ్ నేమ్ కూడా వుండేది ఈ సంవత్సరం కాలేజీ ఫస్ట్, బెస్ట్ స్టూడెంట్ అవార్డ్ వచ్చాయి ఇవి ఎవరి వల్ల వచ్చాయో తెలుసా?'

"ఎందుకు తెలియదు. ఇదంతా మీ పట్టుదల, కృషి"

"కాదు అవంతి కాదు. ఇది నా గొప్పతనం వల్ల వచ్చింది కాదు ఓ మనస్సున్న మిత్రురాలి సందర్శనం వల్ల వచ్చింది."

"ఇంతకీ ఎవరావిడ?"

"అ ...వం.. తి"

"వ్వాట్!?"

"అవును అవంతి, ఆ రోజు నువ్వు కాలేజీలో అడుగు పెట్టిన దగ్గిర్నుంచి నాలో పరివర్తన మొదలయ్యింది. అందరిలా కాక నువ్వెంతో వున్నతంగా కన్పించావు. అందుకే నీ కంటికి అల్లరి చిల్లరగా కనపడ కూడదని ప్రయత్నించి సఫలమయ్యాను ఫలితంగా ఈనాడింత పేరు వచ్చింది. నువ్వే కనుక కనపడకపోతే నే నెప్పటిలా అజ్ఞానంతో పోకిరిలా వుండేవాడిని. ఇదంతా నీ గొప్ప అవంతి."

"ఏమిటి, నువ్వనేది?" ఆశ్చర్యంగా అడిగింది అవంతి

"నిజం ఆనాటి నుండి నువ్వు నా మనసులో చోటు చేసుకున్నావు. మన స్నేహాన్ని బంధుత్వం చేసుకుందాం. మా యింట్లో చెప్పి పెద్దల అంగీకారంతో వివాహం చేసుకుందాం కాదనకు అవంతి. రేపిలోగా నీ నిర్ణయం చెప్పు ఏది ఏమైనా నా కోరిక మన్నిస్తావనే ఆశ వుంది బై" వెళ్ళిపోయాడు రవి.

రవి చెప్పింది విని ప్రాన్పడిపోయింది అవంతి నెమ్మదిగా ఆలోచిస్తూ ఇంటికి వెళ్ళింది రాత్రంతా ఆలోచన "రవిలో ఏం తక్కువ? ఆస్తి, అందం, చదువు అన్నిటిని మించి ప్రేమించే హృదయం యస్, ఐ లవ్ హిమ్."

ఏక్ దూజేకేలియే సినిమా నుండి వస్తున్నారు రవి, అవంతి మాట్లాడుకుంటూ.. "మన ప్రేమ ఈ సినిమాలోలా ట్రాజెడీ కాకూడదు అవంతి. ఈ రోజే మా ఇంట్లో చెబుతాను అన్నాడు రవి

"అలాగే, నేను కూడా చెబుతాను మా యింట్లో" చెప్పింది అవంతి

రవి యింటికొచ్చేసరికి యింట్లో వాతావరణం హుషారుగా వుంది ఆ సమయంలో రవి తన ప్రేమ విషయాన్ని తలితండ్రుల చెవిలో వేశాడు. అంతే ఆ ఆనంద వాతావరణంలో బాంబు పేలినట్టయింది. తల్లితండ్రి ఒప్పుకోలేదు "లక్షల కట్నం వదులుకుని, ఆ మధ్యతరగతి సంబంధం చేసుకునే ఖర్మ నీకు పట్టిందేమో కాని మాకు పట్టలేదు. పిచ్చి పిచ్చి వేషాలెయ్యకు" అని ఖచ్చితంగా చెప్పాడు రవి తండ్రి నందనరావు. చివరి ప్రయత్నంగా "మీకు నాకు రాం రాం" అని బెదిరించాడు రవి. అయినా ప్రయోజనం లేకపోయింది దాంతో వీళ్ళ నెదిరించి పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకొని విసురుగా బయటికొచ్చాడు.

అన్యమనస్కంగా అవంతి యింటికొచ్చాడు. యింట్లోనే వున్న అవంతి తండ్రి కుటుంబరావు గారు పలకరించాడు రవిని

"అమ్మాయి సంగతంతా చెప్పింది బాబు మీ యింట్లో ఏమంటున్నారు?"

"ఇంట్లో అడ్డు చెప్తున్నారు మీరు మాత్రం కాదనకూడదు."

"నాదేం వుంది బాబు అంతా అమ్మాయిష్టం. దాని యిష్టం నీ యిష్టం ఒకటే కాబట్టి సరే అంటున్నాను" అన్నాడు లౌక్యంగా కుటుంబరావు డబ్బున్న అల్లుడు వూరకే వస్తున్నాడని.

"థాంక్సండీ" రవి

"ఎల్లుండి మంచిది. మంచిరోజు చూసి ముహూర్తం పెట్టుకుందాం. రిజిష్టరు పెళ్ళయినా మంచిరోజుండాలి గదా ఎల్లుండోసారి కన్పించు" అని చెప్పి బజారుకి వెళ్ళాడు కుటుంబరావు.

కుటుంబరావుకి లాటరి టిక్కెట్ల వ్యసనమ్ము వుంది. చాలీచాలని జీతం. ఏ లాటరి అయినా తగలకపోద్దా, ముగ్గురినీ అవంతీ, ఇంద్రాణి, వసుధలను వదిలించుకోలేనా అనే ఆశతో జీతంలో కొంచెం డబ్బు లాటరీ టిక్కెట్లకు తగలేస్తున్నాడు. ఆ అలవాటుతోనే టిక్కెట్లు పట్టుకెళ్ళి షాపులో యిచ్చాడు రిజల్ట్ చూడమని

"అబ్బే, ఏమీ తగల్లేదండి" ఎప్పుడూ వచ్చే జవాబే వచ్చింది

ఆత్మరక్షణకి భార్య హత్య!

ఫ్లారిడాకు చెందిన జాక్సన్ అనే వో 47 ఏళ్ళాయన తన భార్యను కాల్చి చంపాడన్న కేసు విచారించిన కోర్టు ఆ జాక్సను ఆత్మరక్షణకు వేరే మార్గంలేక, ఆ పని చేసాడని తీర్పునిచ్చి అతన్ని విడుదల చేసిందట అతని భార్య అతన్ని బ్రతికినన్నాళ్ళూ నానా బాధలూ పెట్టేదట కోపం వచ్చినపుడామె అతన్ని రూళ్ళ కర్రతోనో, దుడ్డుకర్రతోనో చితక బాదేదట ఓనాడు ఒక పార్కులో ఆమెకు అతని మీద కోపం వచ్చి, ఆవేశంతో చేతిలోని చిరుకత్తి (చాకు)తో అతని వెన్నులో పొడిచి, విలవిల్లాడు-తున్న అతన్నలాగే వదిలేసి చక్కా పోయిందట. ఈ భార్య ఆ రోజతన్ని వో కత్తితో ఎదుర్కొనేసరికి అతగాడామెను కాల్చి చంపాట్ట!

కుల పెద్దల అలకతో ఆగిపోయిన పెళ్ళి!

ఆంధ్రప్రదేశ్ చిరళ్ళ గ్రామానికి చెందిన ప్రేమమ్మనే వధువుకూ, ఫూటూరు గ్రామానికి చెందిన జోస్యుతుహ అనే వరునకూ అక్టోబరు 19వ తేదిన పెళ్ళి జరుగ నున్నదట వారి ఆచారం ప్రకారం ఆడపెళ్ళివారు వరుని గ్రామానికి తరలి వెళ్ళారట. పెళ్ళికి ముందు ఆచార ప్రకారం కుల పెద్దలు వరుని యింట్లో భోజనానికి కూర్చున్నారట భోజనంలో మంచి బెల్లం వాడలేదని, యీలాటి కల్తీ సరుకులు వాడే వారింట్లో తమ పిల్లను యివ్వదల్చుకోలేదని, ఆ కుల పెద్దలు తమ వధువుతో తరలి వెళ్ళిపోయారట!

60 ఏళ్ళ వృద్ధునికి స్థనాల పెరుగుదల!

హాలెండుకు చెందిన వో 60 ఏళ్ళాయన తన ఛాతీ పెద్దదవుతోందని కొన్నాళ్ళు సంతోషపడితే ఆ ఛాతి రాను రాను స్త్రీత్వాన్ని నింపు కుంటున్నట్టుందని, తనకు స్థనాలు వచ్చి అవి రాన్రాను ఎదిగి పోతున్నాయని మొర్రో మంటూ వో డాక్టరు గారి వద్దకు పరిగెట్టాడట. ఆ డాక్టరు గారు కామకేళిల విషయంలో ఆయన భార్యను కొన్ని ప్రశ్నలడగ దల్చుకు పిలిస్తే, ఆమె యిచ్చిన సమాధానాని కాయన నిశ్చేష్టు డయ్యాడట. తన భర్తకు కామక్రీడ అంటే చాలా అభిలాష అనీ, యింట్లో వున్నంత సేపూ తనతో పక్కమీదే వుంటాడనీ, ఆయన కోర్కెమీద తాను తన స్థనములు పెద్దవయ్యే మందు వాడుతున్నాననీ, సరదాకి ఆ మందు కొన్నాళ్ళు తన భర్తకు కూడా రహస్యంగా యిచ్చాననీ చెప్పిందట!

తగాదాలో మాయమైన అవయవ భాగాలు!

కర్నాటక రాష్ట్రం మద్దికెరకు చెందిన చౌక్ గ్రామంలో నబీసా, ఆవమ్మ అనే అప్పుచెల్లెళ్ళు తీరిగ్గా కూర్చుని ఏదో లేనిపోని విషయం మీద పోట్లాడుకో సాగారట ఆ పోట్లాట ఆరోహణలో పోయి, గతులు తప్పి నబీసా కోపంతో ఆవమ్మ వేలు కర్కున కొరికి, తుప్పున ఉమ్మేసిందట. ప్రతీకార చర్యలో ఆవమ్మ ఎగిరి గంతేసి నబీసా చన్నుమొన కసక్కున కొరికి గుటుక్కున మింగేసిందట. ఫలితంగా వో వేలు లేని ఆవమ్మను, వో చన్ను మొనలేని నబీసానూ రక్తగాయాలతో ఆసుపత్రిలో చేర్చారట.

నేరం కాదు!


ఫ్లారిడా కోర్టు ఒక సెక్సు కేసు విచారించి చిత్రమైన తీర్పు నిచ్చిందట. ఓ 38 ఏళ్ళ ప్రొఫెసరు 12 ఏళ్ళ అమ్మాయితో తన కామవాంఛ తీర్చుకున్నాడన్న కేసట అది ఆ 12 ఏళ్ళ పిల్ల కన్య కాదట. అంతకు క్రితమే వో రెండు మూడు సార్లయిందట వని ఆమెకు ఈ కేసు తీర్పునిస్తూ 'కన్యకాని మైనరు అమ్మాయిని ఆమె సమ్మతంతో తన కామ వాంఛ తీర్చుకోడం బలాత్కారం క్రింద లెక్క కాదు మైనరయిన పిల్లకు స్త్రీ పురుష సంబంధమంటే ఏమిటో తెలియక పోతే ఆమెను అనుభవించడం నేరమవుతుంది మయినరయినా, ఆ అనుభవం పొంది. కన్యగాని అమ్మాయి కోరి మరొకనితో ఆ అనుభూతి పొందితే అది ఆ మగవాని నేరం కాదు" అన్నాడట


పేరు తెచ్చిన అనర్థం!

టొరెంటోలో వో దినపత్రికలో "మా ప్రెస్సుకు స్ట్రిప్పర్స్ కావలెను. రాత్రి వేళల గుడ్డి వెలుతుర్లో పని చేయుట కిష్టపడినవారు అప్లై చేయవలెను" అని వుందట. దానికి వో 12 మంది మగవారు 70 మంది ఆడవారు అప్లై చేసి ఆ ఆఫీసు ముందు క్యూలో నిలబడ్డారట. ఆడవారు ముందు కొచ్చి మేము గుడ్డి వెలుగులోనే కాదు, భళ్ళున తెల్లారినంత వెలుతుర్లో కూడా గుడ్డ లిప్పుకుని ఏపనయినా చేయగలం అన్నారట దానికా ప్రెస్ వారు నిశ్చేష్టులై నిర్ఘాంతపోయి "అమ్మల్లారా స్ట్రిప్పర్స్ అంటే బట్ట లిప్పుకోడం కాదు– అది వొక పోస్టు పేరు" అని ఆ పోస్టుకు మగాళ్ళనే తీసుకున్నారట.

ప్రభుత్వ తలనూనె!

తమిళనాడు ప్రభుత్వం 'ముప్పయ్ మూలికలతో తలనూనె తయారుచేసి, అది రాసుకుంటే జుట్టు దివ్యంగా ఎదుగుతుందని ప్రచారం చేస్తోందట. వనమూలికల వుపయోగం అనే వో విభాగాన్ని యీ తమిళ ప్రభుత్వం నెలకొల్పిందట □







(గతసంచిక తరువాయి)

13

"గజ్జెల గుర్రం అంటే ఎవరు?" వాత్స్యాయన శర్మ భవభూతిని ప్రశ్నించాడు

"నీక్కాక మరెవరికి తెలుస్తుంది? ఇటీవల నేను ఆండాళ్ ఇంటికి వెళ్ళే సరికల్లా అక్కడొక విచిత్రమైన సంఘటన జరిగింది అది నీకు చెప్పాలనుకుంటున్నాను "

భవభూతి వాత్స్యాయన శర్మ చెప్పే విషయంపై అనాసక్తంగా ఉన్నాడు

"కాని అరంగేట్రాల ఆండాళ్ సామాన్యురాలు గాదు ఆమె కెవరి మీదనైన కోపం వస్తే ప్రాణం తీస్తుంది" అని శర్మ అనగానే అతడు చెప్పబోయే విషయం మీద కొద్దిగా ఆసక్తి చూపించాడు అప్పుడు వాత్స్యాయన శర్మ ఈ విధంగా అన్నాడు . "ఒరే నాయనా! మొన్న నేను ఆండాళ్ ఇంటికి వెళ్ళాను ఆమె నా వైపు అదోలా చూచింది. నేను వెంటనే అయిస్సై పోలేదు నేనూ ఒక నటుణ్ణే కనుక ఆ చూపును తేలిగ్గానే అర్థం చేసుకున్నాను అది శూర్పణఖ శ్రీరామచంద్రుని చూచిన చూపులాగా ఉంది. ఈ నర్తకీ మణులంతా ఇంతే ఒక వయసు వచ్చిన పిదప పెళ్ళి కాలేదనుకో ఇక విపరీతమైన పోకిళ్ళు పోతూ వుంటారు సినీతారలు, నర్తకీమణులు ఈ విషయంలో ఒకే జాతికి చెందిన వారని చెప్పవచ్చు. తమాషా ఏమంటే సినీతార ఎంత వయస్సు గలదైనా సరే కుమారి అనే మాట పేరుకు ముందు వుంటే చాలు, ఆమె వ్యాపారం బాగా సాగుతుంది పెళ్ళి అయిందనుకో అంతే నిర్మాతలకు ఎన్నో సైకలాజికల్ ఫీలింగ్స్ వస్తాయి వాళ్ళ కప్పుడే పిల్లలు పుట్టినట్లు, వారు పెద్ద వాళ్ళైనట్లు ఊహించుకొని బాధపడిపోతూ వుంటారు. అందుకే తరుచు పెళ్ళయిన వారిని హీరోయిన్స్‌గా బుక్ చేయరు "

"ఇంతకూ నీవు చెప్పదలుచుకున్న దేమో సూటిగా చెప్పు శర్మా"

"అదే సబ్జక్ట్‌లోకి వస్తున్నాను ముందుగా కొద్దిగా నాంది, ప్రస్తావన, విష్కంభం నిర్వహించాలి గదా! "పర్‌బ్రహ్మ పరమేశ్వర' పాడకుండా తెర ఎత్తడం మా నాటక సంప్రదాయం కాదు ఇంతకీ ఉపోద్ఘాతం ఎందుకంటే నర్తకీమణుల జీవితాలు విచిత్రంగా ఉంటాయి పెళ్ళి చేసుకొంటే తమ కళా జీవితానికి ఎక్కడ భంగం వాటిల్లుతుందో నన్న భయంతో వారు కామక్రోధాలను బిగబట్టుకొని మునిముచ్చుల్లాగా కూర్చుంటారు జీవితంలో ఒక దశ వచ్చేసరికల్లా వారికి భవిష్యత్ జీవితం గూర్చి ఒకవిధమైన భయం ఏర్పడుతుంది శాశ్వతంగా ఒక తోడు కావలసిన అవసరం గుర్తు కొస్తుంది తోటి మానవుని చూసినప్పుడల్లా తనకు లేని సుఖాన్నేదో జుర్రుకుంటున్నారనే అసూయ ఏర్పడుతుంది ఇంతకూ చెప్పొచ్చే దేమంటే నేను పోయినప్పుడల్లా అరంగేట్రాల ఆండాళ్ అదో రకంగా చూస్తుంది. అలా చూచినప్పుడల్లా నాకు భయం కలుగుతుంది "

"నీకు భయమెందుకు నాయనా! జీవిత సమరంలో కాకలు దీరిన యోధుడివి ఇలాంటి తాటాకు చప్పుడులకే భయపడతావా?"

"తాటాకు చప్పుళ్ళకు భయపడను కాని తాటకి చప్పుళ్ళకు భయపడతాను భవభూతి నీవు నాకు ఆత్మీయుడివి బహిఃప్రాణం లాంటి వాడవి కాబట్టి ఏమి దాచుకోకుండా చెప్తున్నాను విను "

"మొన్న నేను కవుల కాలేజీ గురించి చర్చించడం కోసం ఆండాళ్ వద్ద కెళ్ళాను. ఆమె నన్ను ఆదరంగా ఆహ్వానించింది నా వైపదోలా చూడడం మొదలు పెట్టింది. వాళ్ళింట్లో అతిథులకు ద్రాక్షరసంతోనే అర్ఘ్యపాద్యాదులు సమర్పిస్తూ వుంటారు నా సంగతి నీకు తెలుసు కదా బుద్ధిమంతుణ్ణి. అలాంటివి వద్దన్నాను ఇంతలో ఆమెతో మాట్లాడడం కోసం ఇద్దరు వచ్చారు అందులో ఒకతని పేరు లాయిడ్. అమెరికా వాస్తవ్యుడు భారతీయ శిల్ప కళాశాల అన్నా, నాట్యం అన్నా అతనికి అమితమైన ఆసక్తి. ఆసక్తి అంటే మరేం లేదు. వాళ్ళంతా దొంగముండా కొడుకులు నృత్య కళలపై ప్రేమ ఉన్నట్లు నటిస్తారు. అటూ ఇటూ చూచి ఎక్కడైనా ఓ ప్రాచీనమైన నటరాజస్వామి విగ్రహం దొరికిందనుకో! అది చక్కా దొంగిలించుకొని పోతారు. భరత నాట్యం మీద అభిమానం ఉన్నట్లు చెప్తారు ఎవరైనా వీరి మాటలు నమ్మారనుకో. వెంట తీసుకపోయి తమ దేశంలో హోటల్సు కమ్మేస్తారు. కాదూ కూడదంటే తమ దేశంలో భరత నాట్య ప్రదర్శనలు, సంగీత కచేరిలు ఏర్పాటు చేయించుకొని

జరిగినకథ - 15; ప్రతిభకి హైదరాబాదులో భవభూతి పరిచయం అవుతాడు. భవభూతి రాసిన క్షీరసాగర మథనంలో మోహినీ పాత్రను అభినయించడానికి ప్రతిభ అంగీకరిస్తుంది సుధారాణి తన కథను భవభూతికి చెప్పి గిరిజ తన కూతురని చెపుతుంది. సుధారాణి ప్రతిభ కథను భవభూతికి చెపుతుంది. మాధురి పటేల్ వివాహ సందర్భంగా నృత్యం చేస్తున్న ప్రతిభ పందిట్లో తానే వధువయినట్లు వూహించుకుంది. నృత్యానంతరం కనిపించిన భవభూతి ఆమెకు తన పెళ్ళికుమారునిగా కనబడ్డాడు భవభూతి, ప్రతిభ వివాహం చేసుకుంటారనే పుకారు బయలుదేరుతుంది. తన గూర్చి భవభూతి అభిప్రాయమేమని ప్రతిభ భవభూతిని అడుగుతుంది. ప్రతిభ స్త్రీ రూపంలో వున్న నటరాజస్వామి అయితే తానొక భక్తుడిని మాత్రమే అని భవభూతి చెపుతాడు అది విన్న ప్రతిభ చివాలున లేచి వెళ్ళిపోతుంది. భవభూతి ప్రతిభ దగ్గరకు ఇక వెళ్లకూడదని అనుకుంటాడు.

వీటిని వీడియోలుగా తీసి, క్యాసెట్టుగా చేసి లక్షలకు లక్షల డాలర్లను సంపాదిస్తారు. వాళ్ళదంతా ఒకటే బిజినెస్ మనస్తత్వం. ఈ లాయిడ్‌ది కూడ ఇలాంటి మనస్తత్వమేనని- వాడి ముఖం చూస్తే అనిపించింది. వాడు అరంగేట్రాల ఆండాళ్ ముందు కూర్చుని ఆమెను అర్ధగోలుగా పొగిడేస్తున్నాడు. ఈ లాయిడ్‌తో కలిసి మరొకడు వచ్చాడు అతని పేరు విఠోబా అతడు మాధురి పటేలుకు చుట్టమట. ఇటీవల సికింద్రాబాదులో పెళ్ళయింది చూడు. ప్రతిభ డ్యాన్స్ చేసింది. అప్పుడితడు ఆమె నృత్యాన్ని చూశాడట అప్పటి నుండి ఇతడు ప్రతిభ అంటే పడిఛస్తున్నాడు. పెళ్ళి చేసుకోవడానికైనా సిద్ధమే నంటున్నాడు.

ఆండాళ్ వీరిద్దరు చెప్పినవి విన్నది. ఇద్దరికి చెరో పెగ్గు అందించినది. వారలా సమాధాన పడ్డ తర్వాత ఈ విధంగా చెప్పింది

"విఠోబాగారు . మీరు చాల తొందర పడుతున్నారు. ప్రతిభ పెళ్ళి చేసుకోదని విన్నాను ఆమెకు జీవితంలో ఏదో ఒక మొక్కుబడి ఉందట ఎప్పుడూ పెళ్ళే చేసుకోనని ఎవరికో మాట ఇచ్చిందట. ఒకవేళ చేసుకుందే అనుకున్నాం అప్పుడు మీరామె వివాహానంతరం కూడ డ్యాన్సర్‌గా ఉంటే సహిస్తారా?"

"సహిస్తాను ఎందుకు సహించను. నే నా మాత్రం కళాపోషణ చేయనా ఏమిటి?"

"మీ తల్లిదండ్రులు సహిస్తారా? ఆమె నట్టువాంగ బృందాలు వెంట వేసుకొని వివిధ ప్రదేశాలు తిరుగుతూ వుంటుంది ఎక్కడ తింటుందో ఎక్కడ పడుకుంటుందో ఎవరికీ తెలియదు. పైగా ఆమె గుణం గుడిసేటిదని, బుద్ధి బొగ్గలయిందని నలుగురూ అనుకుంటున్నారు "


ఈ మాటలు విని విఠోబా బిత్తర పోయాడు. ఆండాళ్ కళ్ళల్లోకి తెల్లబోయి



చూస్తున్నాడు అవును ఈ వూళ్ళో బవభూతి అని ఒక రచయిత ఉన్నాడు వాడకేమి పనిపాట లేదు పెళ్ళాం పిల్లలు లేరు బెంగుళూరులో ఉన్న ఈమెను కావాలని స్వయంగా తాను ఇక్కడికి పిలిపించాడు ఆమె చేత ఇక్కడ నాట్యశాల పెట్టించాడు ఆమె తైతక్క లాడుతుంటే వీడు కూడ తాగి తందనా లాడుతుంటాడు ఈ ఊళ్ళోని పత్రికలన్ని వీరిద్దరి మిద ఎన్నో వ్యాసాలు వ్రాశాయి విభూతి, గజ్జెల గుర్రం అంటూ వీరిని జంటగా కలిపి ఎవరిని కదిలించినా సరే పెద్ద పెద్ద కథలు చెప్తారు. మిరు కొత్తవారు కాబట్టి, పొరుగు రాష్ట్రం వారు కాబట్టి, కేవలం కళాభిమానం ఉన్నవారు కాబట్టి, ప్రత్యేకంగా నామిద అబిమానంతో ఇంత దూరం వచ్చారు. కాబట్టి ఇదిగో మీకు తెలియని ఇన్ని విషయాలు స్పష్టంగా చెప్పవలసి వచ్చినందుకు చింతిస్తున్నాను ఆవిడ గుణం గుడిసెటిదైనా చేసుకొంటానంటే, అభ్యంతరమేం లేదు అంటె కబురు చేద్దాం అప్పటికి ఆవిడ ఒప్పుకుంటుందనే నమ్మకం లేదు "

ఈ మాటలన్నీ విని విరోజా అదిరిపోయాడు ప్రతిభ గాదు గదా! జీవితంలో మరే నర్తకిని గూడ పెళ్ళి చేసుకోగూడదని నిశ్చయానికి వచ్చాడు ఇట్లా ఈ తప్పులమారి తగాదాలు సృష్టిస్తుంది ప్రతిభ మిద లేనిపోని అభాండాలు వేస్తుంది ప్రతిభకు భవిష్యత్తు లేకుండా తన అసూయతో అల్లరి చేస్తున్నది ఒరే నాయనా! నీవు బుద్ధిమంతుడివి కాబట్టి, ఆత్మీయుడివి కాబట్టి ఈ రహస్య విషయాలు చెప్పాను మరేమి అనుకోకు '

భవభూతి పేలవంగా నవ్వాడు అతనిలో చెప్పుకోదగినంత బాధ ఏమి కనబడలేదు బాధపడడానికి, హృదయం స్పందించడానికి గూడ ఒక విధమైన చైతన్యం కావాలి రక్త ప్రసారం ఆగిపోయి మొద్దుబారిన కాలు గిల్లితే నొప్పి కనబడదు అలాంటి దశ ఒకటి మనసుకు గూడ వస్తుంది. విభూతి గజ్జెల గుర్రం అని ఉత్తరం అందినపుడే భవభూతికి అలాంటి అవస్థ ఆరంభమైంది ఇప్పుడు కొత్తగా ఆండాళ్ మాటలకు స్పందించడానికి అతని మనస్సు సిద్ధంగా లేదు కాకుంటే తన మూలంగా అనవసరంగా ప్రతిభ అల్లరి పాలవుతుందే అని విచారం మాత్రం ఏ కోశాన దాక్కొని లేదు తను గాకపోతే మరొకడు నీలాపనిందలకు ఆలంబనంగా ఉండడానికి ఎవరో ఒక మనిషి కావాలి భవభూతి కాకపోతే ఆండాళ్‌కు మరొకడు దొరుకుతాడు ఇక్కడ వ్యక్తులు నిరపేక్షం. అసూయయే ప్రాధాన్యం కళారంగాలలో హిమాలయోన్నత శృంగాలను చుంబించిన వారు, నిత్య జీవితంలో ఈర్ష్యా ద్వేషాలతో డ్రైనేజీ ప్రవాహంలో తల మునకలు వేస్తూ వుంటారంటే భవభూతికి నమ్మ బుద్ధి వేయడం లేదు ఇప్పుడొక విషయం స్పష్టమైంది ప్రతిభకిక జీవితంలో పెళ్ళి కాదు తల్లి ఆమెను పెళ్ళి చేసుకోవద్దని చేతిలో చేయి వేయించుకోవడం మొదటి కారణం తనంత తాను కళకు



జీవితాన్ని అంకితం చెయడం రెండవ కారణం ఒకవేళ చేసుకోవాలనుకొన్నా ఆమె వివాహానంతరం కూడ నర్తకిమణిగా జీవించడానికి ఆమె భర్త అంగికరించక పోవడం మరొక కారణం. ఆమె వ్యక్తిగత జీవితం మంచిది కాదని ఈ అరంగేట్రాల ఆండాళ్ లాంటి వాళ్ళు ప్రచారాలు చేసి పెళ్ళిళ్ళు చెడగొట్టడం ఇలా కారణాలు ఏవైతేనేమి కాని కార్యం మాత్రం ఒక్కటే అతనికి ప్రతిబ మిద జాలి కలిగింది దేవతలకు కూడ కష్టాలు తప్పవు ఆమెకు తను ఏ విధంగా సహాయపడగలనా అని ఆలోచించాడు

వాత్స్యాయన శర్మ ఇంకా ఇలా చెప్పాడు. "భవభూతీ! నీకు తెలియదు కాని ఈ నర్తకిమణుల జీవితాలు చాలమటుకు ఇలాగే వుంటాయి వీళ్ళ ముఖాలకు రంగు వేసుకొని ఏ రవీంద్రభారతిలో నో తైతక్కలాడంగానే ఎవరో ఒక పిచ్చి పుల్లయ్య వారిని చూసి మోహిస్తాడు. తనను తానొక కళాపోషకుడునని ప్రకటించు కుంటాడు ఆమె మెడలో తాళి కడతాడు కొద్ది రోజులలో ఆ వ్యామోహం జిలుబు కాస్త దిగిపోతుంది నిత్య జీవితం కళ్ళ ముందు కఠోరంగా కనిపిస్తుంది ఈ రంగస్థలం బెబ్బులిని బతికినంత కాలం భరించడ మెలారా బాబూ అని ఏడుస్తాడు నర్తకిమణులు కూడ ఈ వైవాహిక జీవితం పరిధిలోకి ఇమడలేక పోతారు హాయిగా స్వేచ్ఛగా, తెగిన గాలిపటం లాగా నవ్వుతూ, తుళ్ళుతూ తిరుగుతూ, హోటల్లో భోంచేస్తూ, చప్పట్లు కొట్టించుకుంటూ ఒక విధమైన విలాసపూరిత జీవితాన్ని, ఫాల్స్ ప్రిస్టేజికి అలవాటు పడ్డ వీరికి కొన్నాళ్ళ తర్వాత సంసారబంధం నరకంగా కనిపిస్తుంది దానితో ఒకరి కొకరు మానసికంగా దూరంగావడం మొదలు పెడ్తారు. బెంగుళూరులో, మదరాసులో, హైదరాబాదులో ఎక్కడైన ఒక్కటే కదా! ఓ ప్రముఖ నర్తకిని ఓ పెద్ద పారిశ్రామిక వేత్త పెళ్ళి చేసుకోవడం, మోజు తీరగానే వదిలి వేయడం, ఆమె తనను మళ్ళీ కుమారి అని ప్రకటించుకోవడం, ఇదో ప్రహసనం ప్రతిభ జీవితం కూడ ఇంతకంటే భిన్నంగా ఎలా ఉంటుంది "

భవభూతి ఏం మాట్లాడలేదు. గట్టిగా నిట్టూర్చి అక్కడి నుండి వెళ్ళిపోయాడు ఆ మర్నాడే బెంగుళూరు టికట్టు కొనుక్కొన్నాడు బెంగుళూర్లు వెళ్ళి ఒక హోటల్లో దిగాడు ఆ మర్నాడు ఉదయం గిరిజ ఉండే స్కూలుకు వెళ్ళాడు వెళ్ళి ప్రిన్సిపాలును కలుసుకున్నాడు

'నా పేరు భవభూతి మీ దగ్గర చదువుకునే గిరిజ నా కూతురు. నా భార్య చనిపోయింది ఆ కారణం చేత ఈమెను సుధారాణి తీసుకొచ్చి మీ దగ్గర చేర్పింది నేనా దిగులుతో మతి స్థిమితం లేక ఉత్తర భారతదేశానికి వెళ్ళిపోయాను. అందువల్ల ఇన్నాళ్ళు నా వివరాలు ఎవరికి తెలియకుండా పోయాయి. దయచేసి నా పాపను నాకిప్పించండి. తీసుక వెళ్ళి జాగ్రత్తగా పెంచుకుంటాను "

ప్రిన్సిపాలు కృతజ్ఞతతో భవభూతి వంక చూచాడు...

"మిష్టర్ భవభూతి! నీ రాక నాకు చాల ఆనందాన్ని కలిగించింది సుధారాణి వెళ్ళిపోతూ నాకన్ని విషయాలు చెప్పింది ఇప్పటి వరకు ఈ పాప జీవితాన్ని గురించి, తల్లి దండ్రుల్ని గురించి మేం చాల రహస్యంగా వ్యవహరించవలసి వచ్చింది ఇక ఇప్పుడా భయం లేదు. ఆమె సగర్వంగా ఈ సమాజంలో తలఎత్తుకొని తిరగ గలదు మిమ్మల్ని తన తండ్రిగా చెప్పుకోగలదు. ఎందుకైనా మంచిది కొంచెం మచ్చిక చేసుకోండి ఇవ్వాళే మీ పాపను మీ వెంట తీసుకొని పోయి, బెంగుళూరు, మైసూరు చూపి తిరిగిరండి.' ఇలా చెప్పి ఆయన లోపలికెళ్ళి గిరిజతో ఏం మాట్లాడాడో తెలియదు కాని ఆమె విప్పారిన కన్నులతో వచ్చింది.

"మీరు . మీరు . మీరు " అన్నది. విచిత్రంగా భవభూతి వంక తేరిపార చూస్తూ....

"అవును, నేనే నీ డాడీని' అన్నాడు చెమర్చిన కళ్ళతో, ఆమెకు వెంటనే నమ్మ బుద్ధిపుట్టలేదు. అనుమానంగా భవభూతివంక చూస్తూ వుండాన్ని ప్రిన్సిపాల్ గమనించి "నిజమేతల్లీ! ఈయనే నీ డాడీ" అని చెప్పడంతో ఆమె అయోమయంగా చూచింది.

"రా! పాపా! రా" అని గిరిజను ప్రేమతో దగ్గరికి తీసుకున్నాడు. ప్రిన్సిపాలుకు

వీడ్కోలు చెప్పి గిరిజతో భవభూతి బయటకు వచ్చాడు

"పాపా! నీ విప్పుడే క్లాసుకు వచ్చావు?"

"ఎనిమిదవ తరగతికి"

"నన్ను చూస్తుంటే నీకు భయంవేస్తుందా? పాపా?"

"ఏమో ఏమిటో కొత్తగా ఉన్నట్టుందండీ!"

అవునమ్మా! కొద్దిరోజులు అలవాటుపడేవరకు అలాగే ఉంటుంది రా! నగరమంతా చూచివద్దాం అని గిరిజను వెంటబెట్టుకొని భవభూతి నగరమంతా తిరిగాడు ఆ పాప తనను తండ్రిగా భావించుకోవడం ఎలా వింతగా ఉందో తానా పాపకు తండ్రినని చెప్పుకోవడం తనకొక విచిత్రానుభూతిని కల్గించింది ఇంత పెద్ద కూతురు తనకున్నదంటే లోకంలోని వారంతా తననేమనుకుంటారు అనుకుంటే తనకేమిటి నష్టం? తనొక మనస్సన్యాసి తనకు వచ్చే లాభమూ లేదు పోయే నష్టమూ లేదు ఇరువురు పోష్ హోటలు కెళ్ళారు. అక్కడ గిరిజకు టిఫిన్లు, మిఠాయిలు, ఫ్రూటుసాలిడ్లు ఇప్పించాడు తర్వాత సరదాగా లాల్‌బాగ్, విశ్వేశ్వరయ్య మ్యూజియం, బసవన్నగుడి తిరిగారు మర్నాడు ఇద్దరూ మైసూరుపోయారు. ఆ పాప మొదట రోజంతా భయం భయంగానే ఉంది మిఠాయిలు తింటున్నా, వింతలూ వినోదాలు చూస్తున్న ఆమె అకస్మాత్తుగా వచ్చిన ఈ వ్యక్తిని తండ్రిగా అంగీకరించడానికి మానసికంగా మధన పడుతున్నట్లే కనిపించింది మైసూరులో మహారాజాప్యాలెస్, ఆర్ట్‌గ్యాలరీ జూపార్క్ చూచి సాయంత్రానికి బృందావన్ గార్డెన్స్ వెళ్ళారు కృష్ణరాజసాగర్‌పై నిర్మించిన ఈ ఉద్యానవనం ప్రపంచంలోని అన్ని మూలలనుండి సాలుపొడుగున లక్షలాది ప్రేక్షకుల నాదరిస్తుంది కావేరి నదిమతల్లి తల్లో తురిమిన మందార మాలలా మహాశూర పురంధ్ర తీలోద్యానంలా ఉన్నది ఇక్కడ గులాబీతోటలు సుందరోద్యానాలు జల ప్రవాహాలతో పాటు అత్యాధునికంగా అలంకరించిన రంగు రంగుల విద్యుత్ దీపాల సొబగు కూడ దీనిని ఎంతో సౌందర్యవంతం చేసింది

"పాపా! ఎలా ఉంది తోట"

"చాలా బావుందండి! అద్భుతంగా ఉంది"

"నీకేమేం భాషలు వచ్చు"

"తెలుగు కన్నడం హిందీ ఇంగ్లీషు"

భవభూతి ఆమె మూర్ధమును చుంబించాడు నిజానికి కేరళలోని సైలెంట్‌వ్యాలీ, కర్నూలువద్ద అహోబిల క్షేత్రం, విశాఖపట్టణం అవతల అరకులోయ! హిమాలయ పాదపీఠం వద్ద ఉన్న కులూలోయ, మానటీ లోయలతో పోల్చి చూచినపుడు బృందావన్‌గార్డెన్స్ కృత్రిమంగా కనిపిస్తుంది కాని అమెరికా డాలర్లపై ఆశగలవానికి ఆధ్యాత్మిక సౌందర్యపు విలువలు ఎలా తెలియవో అలాగే సహజ ప్రకృతి సౌందర్యం రసాస్వాదన చేయలేని సామాన్యులు ఈ విద్యుద్దీపాల మధ్యనే పులకిస్తుంటారు'

'పాపా? ఉత్తరప్రదేశంలో యమునాతీరంలో బృందావనమను ప్రదేశం ఉంది ఇప్పటికి అయిదువేల సం ల క్రితం శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి దివ్యనృత్యం చేశాడు భారతీయులకు అదొక పుణ్యక్షేత్రం అందుండే సంగీతం, సాహిత్యం, అభినయం వికసించాయి పాపా! ఆ బృందావనం పేరే ఈ గార్డెన్స్‌కు పెట్టారు. గిరిజా! నీకు డాన్స్ నేర్చుకోవడమంటే ఇష్టమా?"

ఆమె ముఖంలో చిరునవ్వు కనిపించింది

"నిన్ను నేనొక మంచి గురువువద్ద పెడ్తాను బెంగుళూరులోనే గురుపాదస్వామి అని పేరుగల ఒక నాట్యాచార్యుడున్నాడు నీవు ప్రతినిత్యం ఆయన వద్ద కెళ్ళి నృత్యం నేర్చుకునే ఏర్పాటు చేస్తాను శ్రద్ధగా నేర్చుకుంటావా?"

'ఓ తప్పకుండా! కాని నేనంటే మా ప్రిన్సిపాలుగారికి ప్రాణం. నాకూ ఆయనంటే ఎంతో ఇష్టం నేనా స్కూలును వదిలిపెట్టి ఎక్కడికి వెళ్ళలేనండి జాలిగా భవభూతి కళ్ళల్లోకి చూసింది.

'అలాగే పాపా! నాకుమాత్రం నీకు చదువు చెప్పించాలని ఉండదా? అక్కడ చదువుకుంటూనే సాయంకాలం నాట్య విద్యాలయానికి వెళ్ళవచ్చు ఆ ఏర్పాట్లన్నీ నేను చేస్తాను

గిరిజ ముఖం చంద్ర బింబంలా వికసించింది.

(ఇంకా ఉంది)



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

జి. ఒ. ఎస్ – తెనాలి

మా బందువుల అమ్మాయికి పాప పుట్టింది పుట్టిన 11వ రోజు నుండి బార్యాభర్తలు లైంగికముగా కలిసారు అప్పటి నుండి భార్యకు ఎరుపు, తెలుపు కొద్దిగా అవుతూ, తలనొప్పి, తల బరువుగా ఉండటం, భోజనము చేస్తే పేగులు నొప్పిగా వుండటం జరుగుతున్నదట 22 వ రోజు నుండి తెల్లుపు మాత్రమే అవుతూ జ్వరం, కాళ్ళుచేతులు చల్లబడటం, విపరీతముగా చెమట పట్టటం, ఆహారము తీసుకొన్న వెంటనే ఒక్కొక్కసారి వాంతి అవటం జరుగుచున్నదట లైంగికంగా కలిస్తేనే ఇలా అవుతుందని, ప్రాణహాని జరుగగలదని పెద్దలు భయపెడుతున్నారు మందులు వాడినా మార్పు లేదు పరిష్కారము తెలుపవలెను

ప్రసవానంతరం అంత త్వరగా లైంగిక కలయిక జరపటం మంచిది కాదు.

మీరు వర్ణించిన లక్షణాలకీ, లైంగిక కలయికకీ సంబంధం లేదు. తప్పు చేశామనే భయం వల్ల కూడా పై లక్షణా లేర్పడవచ్చును. మీరు ఆమెను సైకియాట్రిస్టులకి, ఫిజీషియన్లకి చూపించి రోగ నిర్ధారణ చేయించండి.

ఎల్. ఎస్ ఆర్ – వేమూరు

కంటికి సంబందించిన విటమిన్లు ఏఏ పదార్థములలో వుండునో తెలుపగలరు పచ్చి పాలలో కూడా వుండునని అంటారు నిజమేనా?

ముదురు పచ్చని ఆకు కూరలు, కేరట్, మామిడి పండ్లు, పాలు, గ్రుడ్లు, మొదలయిన వాటిలో కంటి చూపుకి చాలా అవసరం అయిన విటమిన్ 'ఎ' ఎక్కువగా ఉంటుంది. మునగ ఆకు, చేమ ఆకు, గోంగూర, తోటకూర మొదలయిన వాటిలో ఈ విటమిన్ చాలా ఎక్కువగా ఉంటుంది.

ఎస్. ఎస్ – నాగర్‌కర్నూల్

మా నాన్నగారి వయస్సు 40 సం లు రెండు నెలల క్రిందట యాక్సిడెంట్‌లో క్రింద పడ్డారు తలకు బాగా దెబ్బ తగిలి 2 రోజుల వరకు ముక్కు నుంచి చెవి నుంచి రక్తము వచ్చినది ఆ తరువాత కోలుకొన్నారు. కానీ ఎప్పుడూ తల దిమ్ముగా వుంటుంది అని తల గుద్దుకొంటారు ఏదైనా విషయము చెబితే తొందరగా మరచిపోతారు ఈ మధ్య కోపము కూడా చాలా ఎక్కువయింది

దెబ్బ తగిలిన వెంటనే పుర్రె భాగం ఎక్స్‌రే తీసి చూశారనుకుంటాను. తల మీద దెబ్బ తగిలిన తర్వాత ఏదైనా ప్రమాదం ఉంటే ఒక వారం లోపల తెలిసిపోతుంది. మగత, ఫిట్స్ ప్రమాదాన్ని తెలిపే లక్షణాలు.

ప్రస్తుతం మీ నాన్నగారికి ప్రమాద పరిస్థితి తప్పిపోయింది. న్యూరాలజిస్టులు పరీక్ష చేసి ఏమైనా స్థానికంగా లోపం ఉన్నదీ లేనిదీ నిర్ణయిస్తారు. కోపం అధికం అవటానికీ దెబ్బకీ పెద్దగా సంబంధం ఉండదు. □

పురుషులందు పుణ్యపురుషులెవరు?

కంచుమర్తి వెంకటేశ్వరరావు

"శారదా దేవి ఏం చెప్పారో తెలుసా పురుషులను ఎన్నడూ నమ్మవద్దు.. ఇతరుల విషయమటుంచి తండ్రైనను, సోదరుడైనను నమ్మరాదు ఆఖరికి పురుషరూపం దాల్చి వచ్చిన భగవంతుడిని కూడా .

దీనికి అర్థం ఏమిటి?

దేహాత్మ బుద్ధి నిలిచి యున్నంతవరకు కామాతురత నిలిచియుండడం వలన పతనం తప్పదు "

మంత్ర ముగ్ధుడిలా భారతి చెబుతున్నది వింటూ అలాగే కూర్చుండి పోయాడు మధు బాబు. పాతికేళ్ళ సౌందర్యరాశిలో దాగియున్న తెలివి తేటలు, వాగ్ధాటి ముందు ఎవరూ నిలబడలేరు ఆమెతో మాట్లాడుతుంటే ఎన్నో విషయాలు తెలుసుకోవాలన్న తపన కలుగుతుంది

'భారతీ .. నీవు చెప్పిందానికి ఒప్పుకుంటాను కానీ మనసులో పేరుకు పోయిన ఈ కామాతురతను మనిషి నుండి వేరు చేయగలమా?"

అతని ప్రశ్నకు భారతి చిన్నగా నవ్వి, "వేరు చేయవచ్చు గానీ అది చెప్పడమంత సులభం కాదు ఆచరణలో "

"అంత కష్టమా . "

"అఁ ఒక్కటే మార్గం. పురుషులు స్త్రీలనందరను ' తల్లులుగానూ, స్త్రీలు పురుషులను తమ బిడ్డలుగా భావించాలి."

ఖంగుతిన్నాడు మధు బాబు

ముఖం పాలిపోయింది. అతని ఇబ్బంది గమనించిన భారతి మరింత గట్టిగ నవ్వింది.

'చూడు మధూ ... మీ మగాళ్ళలో ఏ ఒక్కరికి ఇది స్వాధ్యంకాదు. ఎందుకంటావా? స్త్రీని తమ కోర్కెలకు సాధనంగా వాడుకునే బుద్ధి మీ నరనరాల్లో జీర్ణించుకు పోయింది. స్త్రీని చూడగానే మీ రక్తం సలసల కాగుతుంది. యువకులకే కాదు చావడానికి సిద్ధంగా ఉన్న ముసలోళ్ళకు కూడా, ..."

ఈ సారి మధు బాబుకు కోపం వచ్చింది

ముసలాళ్ళను ఎందుకు కలుపుతావ్ "

అన్నాడు చిరాగ్గా

"ఏం.. వాళ్ళకా ఇది ఉండదా! తల్లి గర్భము నుండి వచ్చిన బాలుడికి కొంత వయసు వచ్చే సరికి మనసు, గుణములు వెయి వెరుగ మారుతాయి యవ్వన దశలో అన్ని భోగములు అనుభవించి చివరకు శరిర బలము తగ్గి , దంతములూడి, చూపు తగ్గి, నడుము వంగి చేతి కర్ర పట్టుకుని రేపో మాపో చావడానికి సిద్ధంగా ఉన్న ఆ ముసలాడి కామము ఇరవై ఐధేళ్ళ వాడికున్నంత ఉంటుంది .

ఒక ఉదాహరణ చెప్పనా

తాతా . తాతా నన్ను పెళ్ళి చేసుకుంటావా అని ఒక బాలిక అడిగితే "ఈ వయసులో నా కెందుకమ్మా" అని అనడు ముసి ముసిగ బోసినవ్వులు నవ్వుతూ , 'నాకెవరు పిల్లనిస్తారే" అంటాడు అంటె పిల్లనిస్తే పెళ్ళికి గడి అన్నమాట ఇదే ఇచ్ఛ... అంటే కావాలనున్నది దీన్నే కామం... మరో విధంగా చెప్పాలంటే ఆశ

ఈ ఆశ కలగడానికి గల కారణం.... జన్మ జన్మములకు ఈ ఆశ అతని వెంట వస్తుంటుంది ఈ కామము (ఆశ)తో నిండిన వృద్ధుడు మరణించినా (మృత్యువు శరిరమునకు గాని ఆత్మకుకాదు) జీవుడును, అతన్ని అనుసరిస్తూ వస్తున్న ఆశయును మరో తల్లి గర్భములోకి చేరుతాయి. మరల పుట్టి కొన్ని సంవత్సరాల వరకు దాగియుండి బాల్యదశ దాటి యవ్వన దశకు చేరేసరికి ఈ కామము మరల విజృంభించును

అంటే ఈ కామము (ఆశ) జన్మ జన్మాలకు జీవులను వెంబడిస్తూనే ఉంటుంది దీన్ని జయించాలంటే తలంపులు లేకుండా చూసుకోవాలి... ఇంద్రియ, మనో బుద్ధులను అణచి జ్ఞానమును నాశనం చేసే ఇచ్ఛను వదలాలి "

పిచ్చెక్కి నట్లయింది మధుబాబుకు

భారతితో మాట్లాడం కష్టం

టాపిక్ మార్చడానికి ప్రయత్నించాడు

"భారతీ నాదొక చిన్న అనుమానం. . నీ భర్త పెట్టిన బాధలకు దూరంగా ఒంటరిగా ఉంటున్నావా.., లేదా నీ వాగ్ధాటికి భయపడే నీ భర్త నిన్ను బయటకు పంపించాడా.. "

అప్రయత్నంగా మధుబాబు నోట్లోంచి వచ్చేసాయ్ ఆ మాటలు. తర్వాత నాలిక్కరచుకున్నాడు.

భారతి గొంతు మరి పెగలలేదు...

ఆమెకళ్ళు నీటితో నిండిపోయాయి.

అరగంట వరకూ తేరుకో లేక పోయింది అప్పటికే మధుబాబు వెళ్ళిపోయాడు. తను భర్తను విడిచిపెట్టి వచ్చేసానా!

ఏ గతాన్నైతే మరచిపోయి తనకంటూ ఓ అందమైన జీవితాన్ని సృష్టించుకోవాలని రెండేళ్ళ నుండి తపిస్తుందో ఆ గతం మరోసారి భారతి కళ్ళముందు మెదిలింది

* * * * *

"వివాహ సమయంలో మంగళ సూత్రమును వధువు కంఠమున కట్టకముందు వధూవరుల మధ్య ఒక తెర వేస్తారు. . బ్రాహ్మణులు "సావధాన... సావధాన" అని గట్టిగ పలికి తర్వాత "ఇతి సులగ్న సావధాన" అని అంటారు. . అంటే... ఇప్పుడొక రక్కసి వచ్చి నీ కంఠమున పడబోవు చున్నది కనుక నీవు సావధానుడవై యుండి తప్పించుకొనుము" అని హెచ్చరిక చేయు చున్నారు

పురుషులు, స్త్రీలపై ఉండె మోహము వలన ఆమెను తమ వశము చేసుకుని యెచ్చటకును పారిపోనీయక తమవద్దనే యుండుటకు మొదట మంగళ సూత్రమను పాశమును కడతారు. ఈ త్రాడుకు లోబడదనే భయంతో నవరత్నములు పొదిగించి తయారు చేయబడిన బంగారు నగలనెడి అనేక త్రాళ్ళను మెడకు హస్తములకు, పాదములకు తగిలిస్తారు. అప్పటికీ ఆమె స్వాధీన పడునను నమ్మకం లేక వడ్డాణమను పేరుతో తాటాకు వెడల్పు గల బంగారు పట్టడను నడుముకు, బులాకీ అను పేరుతో ఒక ముక్కుతాడు ముక్కుకు, మొగము ఇటూ అటూ త్రిప్పకుండా ఉండడానికి కమ్మలు, బావిలీలు అనునవి చెవులకు, అతి సంభాషణ చేయకుండా కెంపులతో, రవ్వలతో చెక్కిన అడ్డిగ(నాను) కట్టిదరు. ..

ఇవి పూర్వకాలంలో స్త్రీకి పురుషుడు బిగించే సంకెళ్ళు. ఈ తరంలో స్త్రీకి ఎటువంటి త్రాళ్ళనూ కట్టడం లేదు సింపుల్‌గ మూడు ముళ్ళు వేసి తనదాన్ని చేసుకుంటున్నాడు. తన కోర్కెలకు సాధనంగా, తన పనులకు దాసిగా, తన పిల్లలకు తల్లిగా మార్చుకుంటున్నాడు. . ఇంత వరకూ ఫరవాలేదు . . మూర్ఖులైన కొందరు తమ దురలవాట్లతో భార్యలను శారీరకంగా, మానసికంగా చిత్ర వధకు గురి చేస్తున్నారు ఇదీ నేటి స్త్రీ ఎదుర్కొంటున్న సమస్య ..

ఈ సమస్యల వలయం నుండి తప్పించుకుని తన కాళ్ళ మీద తను నిలబడ గల స్తోమతను సంపాదించుకుని అడుగు ముందుకు వేయాలి . అప్పుడే స్త్రీ పురుషుడితో సమానంగా సుఖమయ జీవనం గడపగలదు "

భారతి ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.

మొదటి బహుమతి గెలుచుకుంది.

తాలూకాఫీసులో హెడ్‌క్లర్క్ రామనాథం గారి అమ్మాయి భారతి. పేరుకు తగ్గట్లు చదువుల సరస్వతి... అందం, చదువు, సంస్కారం పోటీకి పుచ్చుకున్న భారతంటే అందరికి అభిమానం.

ఆ సంవత్సరం డిగ్రి పూర్తయింది ఇంకా చదవాలనే కోరిక ఉన్నా ఇద్దరు నిరుద్యోగులైన అన్నయ్యలతో, ఇంటర్ చదువుతున్న చెల్లెలుతో భారంగా కుటుంబాన్ని నెట్టుకొస్తున్న తండ్రికి శక్తికి మించిన పని... అదిగాక ఈ సంవత్సరం భారతి పెళ్ళి చేసెయ్యాలనేదే రామనాధం గారి ఆలోచన ఎవరే సబంధం గురించి చిన్న కబురు చెప్పినా వెళ్ళి చూసి వస్తున్నారు

తండ్రిని బాధ పెట్టడం ఇష్టంలేక భారతి ఏం మాట్లాడలేదు.

మరో ఆరు నెలలకు భారతి పెళ్ళి విశ్వంతో జరిగిపోయింది. భారతి జీవితంలో మరో క్రొత్త మలుపు . రెండు నెలల సంసారంతో భారతికి విశ్వం యొక్క అసలు స్వరూపం తెలిసింది

"మీకిది ఎన్నో పెళ్ళి."

అడిగిందొకరోజు

"నేను రాజును కాను... ఒక్కసారే పది మందిని మెయిన్‌టిన్ చేయడానికి అయితే మగాడిగా ఓ భార్య చనిపోతే మరేక పెళ్ళి చేసుకునే హక్కు నాకుంది."

"నా నెంబరెంత "

"మూడు "

"ఆ ఇద్దరు చనిపోయారా.. లేక మీరు పెట్టే బాధలు భరించలేక మిమ్మల్ని విడిచి పెట్టి వెళ్ళిపోయారా "

"మొగుడి బాధల కు తమ దారి తము చూసుకునే ధైర్యం ఇంకా మీ స్త్రీ జాతిలో రాలేదు.. ఆత్మహత్య చేసుకున్నారు "

ఆ రాత్రి కుమిలి కుమిలి ఏడ్చింది భారతి.

చూడ్డానికి సంస్కారమున్న వాడని భ్రమపడి వెనుకా ముందు ఆలోచించకుండా పెళ్ళి జరిపించారు . జరిగిందేదో జరిగిపోయింది. తన కర్తవ్యం ఏమిటి? బ్రతకినంత కాలం ఈ నరకం అనుభవించాలా?

ఒక సంవత్సరం గిర్రున తిరిగిపోయింది...

ఆ రోజు . భారతి ఊహించని రోజు

ఎప్పుడో డిగ్రి చదువుతుండగా సర్విస్ కమిషన్ పరీక్ష రాసింది ఆ సంగతే మరచిపోయింది.. ఉదయం పోస్టుమన్ ఇచ్చిన రిజిష్టర్డ్ కవర్ చూసి ఆశ్చర్యపోయింది ఎపాయింట్మెంట్ ఆర్డరది..

భారతి ఆనందానికి అవధులు లేవు.

"పైసా సంపాదన లేనప్పుడే నా మీద విరుచుకు పడుతున్నావ్ నాతో సమానంగా ఉద్యోగం చేస్తే నా మాట వింటావా అందుకే నువ్వు ఉద్యోగం చేయుడానికి వీల్లేదు

విశ్వం అలా అనగానే తల తిరిగిపోయింది భారతికి

'చూడండి . అవకాశం వచ్చినప్పుడు ఉద్యోగం చేయడం తప్పేం కాదు అయినా ఇది నా వ్యక్తిత్వానికి సంబంధించింది చేయవద్దని శాసించే అధికారం మీకు లేదు "

"సరే ఒక షరతు మీద ఒప్పుకుంటాను... నా జీతం గురించి అడగవద్దు నా ఖర్చులను పాయింటవుట్ చేయకూడదు నీ జీతంతో, అప్పుడప్పుడు నేనిచ్చే చిల్లరతో ఇంటిని నడిపించాలి నీ జీతంలో ఒక్క రూపాయి కూడా నాతో చెప్పకుండా ఖర్చు పెట్టడానికి వీల్లేదు "

కొయ్యబారిపోయింది భారతి

ఇటువంటి భర్తతో కాపురం చెయ్యాలా?

రెండ్రోజుల తర్వాత

"తక్కువ జీతగాడితో సర్దుకుపోవచ్చు గానీ క్షణం క్షణం మాటలతో, చేతలతో నరకం చూపించే మీలాంటి మగాళ్ళ దగ్గర వ్యక్తిత్వమున్న ఏ ఆడది బ్రతకలేదు . నా కంటి ముందు ఇద్దరు మీ జీవితంలోకి ప్రవేశించి ఎందుకంత తొందరగా దూరమయ్యారో ఇప్పుడే పూర్తిగ తెలిసింది. ఇకపై ఏ ఆడది మిమ్మల్ని పెళ్ళి చేసుకోదు "

అనేసి పెట్టె సర్దుకుని బయటకు వచ్చింది భారతి

మరో ఊరులో ఉద్యోగం

అదే ఆఫీసులో పని చేస్తున్న మధుబాబుతో పరిచయం పెళ్ళికానివాడు ఏ భాధలూ లేనివాడు. ఆప్యాయంగా పలుకరించే మధుబాబులోని మంచితనం ఒంటరి భారతికి రిలాక్స్ నిచ్చాయి

రోజులు నెలలు గడిచిపోతున్నాయి

సెలవు రోజుల్లో అనేక విషయాల మీద భారతి, మధుబాబు చర్చించుకునే వాళ్ళు ఏ విషయంలోనూ భారతిని ఓడించలేక పోయేవాడు మధుబాబు

ఒకరోజు

"భారతీ సంప్రదాయం ఆచారం వీటిలో గల మహత్యం, అద్భుతం ఏముందో నాకు తెలియదు గానీ ఒక్క విషయం మాత్రం ఒప్పుకోక తప్పదం లేదు ఆడది అంతరిక్షంలోకి వెళ్ళేటంత ఎత్తుకు ఎదిగినా తనొక ఆధారంతో, తనొక నీడలో బ్రతకాలనుకుంటుంది ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోడానికి సిద్ధపడినా ఆమె మనసు పొరలలో ఏ కొద్ది స్థలమైనా ఈ ఆచార సంప్రదాయాలకు కేటాయిస్తుంది '

మధుబాబు మాటలేం అర్థం కాలేదు భారతికి


"నీవు నేర్పిన విద్యే నా మాటలు నీకు బోధ పడలేదంటే ఆశ్చర్యమే నీ మెడలోని ఆ గొలుసేమిటో చెప్పగలవా "

భారతి చేతొ తడుముతుంది

మంగళసూత్రం..

తన మెడలో ఇంకా ఉందా అనుకుంది.

'దుర్మార్గుడైన భర్తతో సంసారం చేయలేక నీ కాళ్ళ మీద నిలబడగల అందమైన జీవితం



సంపాదించావు అన్ని బంధాలు త్రెంచుకున్నా మెడలో ఉన్న దాన్ని తీసి వేయలేకపోతున్నావు అంటే రక్షణ కోసమా లేక అదంటే గౌరవమా ధైర్యంతో భర్తను ఎదిరిచడంతో నే సరిపోయిందా జీవితాంతం ఒంటరిగా ఉండిపోవడం గొప్పతన మనుకుంటున్నావా ”

భారతి జవాబివ్వలేదు సూటిగా తన కళ్ళల్లోకి చూస్తున్న మధుబాబు ముఖంలో ఆ రోజు భారతికి కొత్త కొత్త భావాలు కనిపిస్తున్నాయి.

క్షణంసేపు ఆలోచించి భారతి చిన్నగా నవ్వి మెడలోంచి తాళిని తీసింది

* * * *

గతంలోంచి వాస్తవానికి వచ్చింది భారతి

అప్పటికే చీకటి పడింది

ఆ చీకటిలో నే భారతి కళ్ళల్లో వెలిగిందొ క వెలుగు రేఖ

* * * *

రెండ్రోజుల తర్వాత

"అయాం సారి భారతి అప్రయత్నంగా నా నుండి ఆ మాట వచ్చేసింది నువ్వు క్షమించానంటేనే ముఖాముఖిగా మాట్లాడుతాను నీ దగ్గరకు రావాలంటే భయంగా ఉంది ”

ఆఫీసులో తన సీట్లో కూర్చున్న భారతికి అటెండరు ద్వారా ఆ లెటరు పంపించాడు. భారతి నవ్వి ఊరుకుంది

లంచవరులో భారతి మధుబాబును పలకరించింది.

మధుబాబు సంతోషంతో పొంగిపోయాడు

"మధూ ఒంటరి బ్రతుకు నుండి దూరమై జంటగ నా చెంత చేరే మనసున్న మనిషి నీడలో జాడగా మిగిలిపోవాలని ఓ నిర్ణయం తీసుకున్నాను సాయంత్రం ఇంటికి వస్తే వివరంగా చెబుతాను అంది భారతి...

పగలే వెన్నెలయింది మధుబాబు కళ్ళకు .

ఆ సాయంత్రం .

పట్టలేని ఆనందంతో టిప్‌టాప్‌గా తయారై ఓ మంచి బహుమతి కొనుక్కుని భారతి ఇంటికి వెళ్ళాడు మధుబాబు.

వరండాలో నే ఆగిపోయ్యాడు

పదిమంది ఆడాళ్ళు ముచ్చట్లు చెప్పుకుంటున్నారు. మధ్య మధ్యన భారతి ఏవేవో చెబుతుంది .. మహిళామండలి సభ్యులు కాబోలు.

మధుబాబును చూసి భారతి ఆక్కణ్ణుంచి లేచి వచ్చి "లోపలకు రా మధూ" అని గదిలోకి తీసుకెళ్ళింది

మధుబాబు కళ్ళకు భారతి రోజూ కంటే మరింత అందంగా కనిపిస్తుంది. ఈ భారతికి పాతికేళ్ళా. . కాదు ఇరవై కూడా నిండని కన్నెలా, కలువబాలలా కనిపించింది

కాఫీ కప్పు టీపాయ్ మీద పెట్టింది

"మధూ ... ఈతరం స్త్రీ ఎంత ఎత్తుకు

మొగలి

మొగలిలాటి చిన్నదానా! కాదు
మొగలులాంటి కొప్పుదానా!
నిన్ను చూచి వెన్నవోలె
కరిగి పోతినే
కన్ను కన్ను కలిపి. నా
వెన్ను తట్టవే!

* * *

తొగరు చీర కట్టి నీవు
తొంగి తొంగి చూస్తుంటే
సిగను పూలు, వగలు పోయి
చిందులేస్తుంటే-
పొగలు క్రక్కి నా గుండె
రగిలి రగిలి పోతోందే!

* * *

మలినంజను నా హొయలు
మత్తు కలుగ చేస్తుంటే.
తొలి జవ్వన పొంగు తూగి
తూగి చూస్తుంటే-
నిలువలేని నా మనసు
నీ దరికే వస్తోందే?

* * *

అందమైన చందమామ
నింగిలోన ఉన్నాడే
అందడే వాడు నాకు
ఓ మొగలి రేకా
అందించు నీ సొగసు
అందాల కుప్పా!

-పైడిపాటి సుబ్బరామశాస్త్రి

పురుషులందు పుణ్యపురుషులెవరు?

ఎదిగిపోయిందో నీకు తెలుసు. భర్త పెట్టే బాధలకు అతనికి దూరమై ఒంటరిగా తమ జీవితాల్ని అందంగా తీర్చిదిద్దుకొంటున్నారు ఇది ఒక మార్పు. స్త్రీల్లో ఈ మార్పు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. అయితే ఈ మార్పు అసంపూర్ణం... ఒంటరిగా ఉండి పోవడంలో అర్థం లేదు భార్య వెళ్ళిపోతే ఆ మగాడు నెల తిరక్కుండానే పెళ్ళి కొడుకవుతున్నాడు. తన అనుభవాలకు లోటు లేకుండా చూసుకుంటున్నాడు మరి ఆడది వయసులో నే అన్ని కోరికలు చంపుకోవాలా? ఆమె ఎందుకు మళ్ళీ నవ వధువుగా మారకూడదు? ఈ విషయంలో నీవు సహకరిస్తావని తెలుసు. నీ చేతులు పట్టుకుని ఈలోకంలోని అన్ని అందాలను చూడగల ధైర్యం నాకుంది అయితే ముందుగా నాకొక మాట ఇవ్వగలవా?"

సూటిగా అడిగింది భారతి

పెళ్ళికి ఆమె అంగీకారం చెప్పగానే ఎగిరి గంతేసినంత పని చేసాడు మధుబాబు

మధూ. వరండాలో కూర్చున్న ఆడవాళ్ళను చూసావు కదా! వాళ్ళెవరో తెలుసా నాలాంటి వాళ్ళు. ఇంకా వివరంగా చెప్పాలంటే అత్తామామలు, భర్తలు పెట్టే బాధలకు దూరంగా వచ్చి తమ నవశక్తి మీద బ్రతుకుతున్న సాహసిమణులు ”

అని ఆగింది భారతి

ఆశ్చర్యపోయాడు మధుబాబు.

"ఇంకా వీళ్ళేకాదు . చాలా మంది ఉన్నారు ఈతరం స్త్రీ అని చెప్పగల ధైర్యం వాళ్ళకుంది నీవు చెప్పినట్లుగా కొత్త జీవితంలోకి ప్రవేశించి ఇంకా పొందవలసిన ఆనందాలను దక్కించుకోవాలన్న తపనతో ఉన్నారు మాలో మార్పు రాలేదని మీ మగాళ్ళు అనుకుంటున్నారు వచ్చిందని చెప్పగలం. మరి మీ మగ జాతిలో ఆ మార్పుకు చేయూతనివ్వగల సామర్థ్యం ఎంత వరకూ ఉందో చెప్పగలవా?"

మధుబాబు మూగవాడయ్యాడు

'ఒక మధుబాబు ఒక భారతిని పెళ్ళి చేసుకోవడం వింత కాదు ఒకటి ఎప్పుడూ ఒంటరి అంకెగానే ఉండిపోతే దాని విలువ ఏముంది? ప్రక్కన స్థానాలు పెరిగితేనే కోట్లు కోట్లుగా మారిపోతుంది. నేను నా స్త్రీ జాతిలో మార్పును తీసుకురాగలను మరి నీ మగ జాతిలో ఆ మార్పును తేగలవా! భర్తలు విడిచి పెట్టిన ఈ పదిమంది స్త్రీలలో తిరిగి వెలుగు రేఖలను నింపగల ఓ పదిమంది మగాళ్ళను తీసుకురాగలవా! నీవు తీసుకు రావక్కరలేదు నీ దారిలో నడిపించగలవా!

మాట్లాడలేదు మధుబాబు

మధూ ఒక నెల రోజులు.. పురుషాధిక్యత ఉన్న ఈ సమాజంలో మాలాంటి స్త్రీలకు చేయూతనివ్వగల పుణ్యపురుషులను ఓ పదిమందిని తీసుకు వస్తే నీతో పెళ్ళికి ఆనందంగా ఒప్పుకుంటాను అలా కాని పక్షంలో, మగవాడు అంతటి ఉన్నత స్థాయికి ఎదగలేదని ఒప్పుకుంటే భారతి భారతిగానే మిగిలిపోతుంది '

మౌనంగా తల వంచాడు మధుబాబు

స్త్రీలోని చైతన్యమంతా భారతిలో నే కనిపిస్తుందే?

ఆ చైతన్యం ఏ మగాడిలో కనిపిస్తుందో?

భారతి మాటలను సవాల్‌గా తీసుకుని బయటకు నడిచాడు మధుబాబు... సమాజంలో మార్పు కోరే మగాళ్ళ కోసం వెతకడం ప్రారంభించాడు...

భారతి కోసం కాదు . భావితరాల వారి కోసం..

ఆ మగాళ్ళు ఎవరు మీలో ?

మీరా? మీరా? ఎవరు?

అడుగు ముందుకు వేసే పురుషులందు పుణ్యపురుషులు ఎవరు? ఎవరు? □

హైదరాబాద్ నోట్ బుక్

వల్లూరి సూర్యనారాయణరావు ధర్మనిధి ప్రచురణలు:—

ఇటీవల శ్రీవల్లూరి జగన్మోహనరావు గారిని కలుసుకొన్నప్పుడు వల్లూరి సూర్యనారాయణరావు కొవ్వూరులోని ఆంధ్రగీర్వాణ విద్యా పీఠం కార్యకలాపాలకు అనుబంధంగా ఏర్పరచిన గ్రంథ ప్రచురణ, నిధిని గురించి, ప్రచురణ కార్యక్రమ పునరుద్ధరాన్ని గురించి, గ్రంథ ప్రచురణ నిర్ణాయక సంఘాన్ని పునర్వ్యవస్థీకృతం చేయటం గురించి కుతూహలకరమైన విషయాలు చాలా చెప్పారు

శ్రీ జగన్మోహన్‌రావు గారు బొంబాయిలో ఎలక్ట్రికల్ ఇంజనీరుగా చాలా కాలం పని చేసి పదవీ విరమణ చేశారు స్వర్గీయ వల్లూరి సూర్యనారాయణరావు పంతులుగారి కుమారులు వీరు కొవ్వూరులోని సూర్యనారాయణరావు ధర్మనిధి గ్రంథ ప్రచురణ సంఘ వ్యవహర్తలు (కరస్పాండెంట్) స్వర్గీయ వల్లూరి సూర్యనారాయణరావు 1866 వ సంవత్సరం తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా కడలి గ్రామంలో మేనమామలింట జన్మించారు వీరి మాతా మహులు పాలపర్తి మల్లయ్యగారు సూర్యనారాయణరావుగారి తండ్రి వెంకట కృష్ణయ్య తల్లి శాంతమ్మ బీదకుటుంబంలో పుట్టి స్వయం కృషితో విద్యా వినయ సౌశీల్యాదులతో దానధర్మతత్పరతతో సూర్యనారాయణరావు కిందటి శతాబ్దంలో జన్మించిన ఆంధ్ర మహాపురుషులలో ఒకరైనారు యౌవన దశలో వీరి పై కందుకూరి వీరేశలింగం పంతులుగారి సామాజిక సంస్కరణ ప్రభావం వుండేది రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాల, పాఠశాల తరగతులలో వీరేశలింగం పంతులుగారికి వీరు శిష్యులు కూడ ప్రాథమిక విద్యాభ్యాసం రాజోలు తాలూకా కడలి, రామచంద్రపురం తాలూకా పెదబ్రహ్మదేవం గ్రామాలలో పూర్తి చేసుకొని రాజ మహేంద్ర వరం చేరి ఉన్నత పాఠశాల, కళాశాల విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నారు అప్పట్లో రాజమండ్రి కళాశాల ప్రిన్సిపాల్ ఎరల్‌పాల్ మెట్కాఫ్ వీరి ప్రతిభ, సత్ప్రవర్తన, చురుకుతనం, నియమబద్ధ జీవితం, సమాజ బాధ్యత, స్వయంకృషి గుర్తించి ఎంతో అభిమానించారు కళాశాల చదువు స్కాలర్‌షిప్‌తో పూర్తి చేసుకొనే వసతి కల్పించి వీరి పురోభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారు "తన కాలేజీలో నాకంటే సన్మార్గ ప్రవర్తనుడుగాని, ఇంగ్లీషు లెక్కలలో యఫ్ ఏ పరీక్ష ప్యాసు చేయించగల సమర్థుడు గాని లేడని అవివాహితగా నుండిన హాడన్ దొరసానికి శిఫారసు చేసి నా స్కాలర్‌షిప్పుతో పాటు నెలకు 15 రూ లు బి. ఏ క్లాసులో జీతమిప్పించెను కాలేజి లైబ్రరి తాళములు నా చేతికిచ్చి కాలేజి లైబ్రేరిలోనే పండుకొను మని సలహా యిచ్చినాడు నాకు నాల్గవ ఫారము నుండి ఆంగ్లేయోపన్యాసము నేర్పి పై క్లాసులలో నా కాంపోజిషను మెచ్చుకొని నాకు ఉత్సాహ జనకమైన వాక్యములు పలికేవాడు తుదకు బి ఏ పరీక్షలో నాకు 'ఆప్టిక్సు, ఎస్ట్రానమీ'లో వచ్చిన మార్కులు తెప్పించి నాకు గరిష్ఠ సంఖ్య వచ్చినట్లు తెలిపినాడు' అని మెట్కాఫ్‌ను గురించి సూర్యనారాయణరావు పంతులు గారు స్వీయ చరిత్రలో స్మరించుకున్నారు ఎఫ్ ఏ. క్లాసులో రాజమండ్రి కళాశాలకంతకూ ప్రథములుగా కృతార్థులైనారు వీరు మద్రాసులో బోధనాభ్యాసన కళాశాలలో ఉద్యోగం చేస్తుండగా రాజమండ్రి కాలేజిలో తాము తీసుకున్న స్కాలర్‌షిప్ మొత్తమంతా బీద విద్యార్థుల ప్రోత్సాహక భృతి నిమిత్తం పంపగా మెట్కాప్ ఎంతో మెచ్చుకుంటూ 'బీద విద్యార్థుల ఫండుకు సరిగా న్యాయముగా యిచ్చినది నేనొక్కడనే అంటూ' ఆయన తనకు లేఖలు వ్రాసేవాడనీ సూర్యనారాయణరావు గారు వ్రాశారు ఎల్ టి. డిగ్రీ, బి ఎల్ డిగ్రీ రెండూ ఒకే



కీ. శే. వల్లూరి సూర్యనారాయణరావు గారు

స్నాతకోత్సవంలో తీసుకున్న అపూర్వ సంఘటన వీరి విషయంలో జరిగింది మద్రాసులో ఉండగా స్వర్గీయ రెంటాల వెంకట సుబ్బారావు గారితో వీరికి సన్నిహిత పరిచయం కలిగి ఆయన నవనవోన్మేష వర్తక వ్యాపార ప్రతిభా కార్యకలాపాలలో చేదోడువాదోడుగా ఉంటూ వచ్చారు 13 శాఖలతో పెద్ద ఫోటో స్టూడియోను స్థాపించి హిందూదేశ సాంఘిక సాంస్కృతిక జీవన విశేషాలు ఫోటోలుగా విదేశాలకు పంపిస్తూ వచ్చారు ఒక్క స్కాట్లండులో తప్ప ఆ రోజుల్లో ప్రపంచంలోనే అంత పెద్ద ఫోటో స్టూడియో ఉండేదికాదు మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు గణిత పుస్తకం వ్రాస్తే తమకు 1500లు ఇచ్చారని, ఆ రోజుల్లో లక్షలకొద్దీ ద్రవ్యం రెంటాల సుబ్బారావుగారు మేడ్ ఈజీ సిరీస్ అనే సారసంగ్రహాల ద్వారా ఆర్జించారని సూర్యనారాయణరావు పంతులుగారు వ్రాశారు. తరువాత సూర్యనారాయణరావుగారు బందరులో హైకోర్టు వకీలుగా ప్రాక్టీసు చేశారు 1920వ సంవత్సరంలో గాంధిమహాత్ముడి పిలుపు విని ప్రాక్టీసు వదులుకున్నా, దేవాదాయ ధర్మాదాయ సంస్థల క్రమబద్ధ నిర్వహణ విషయమై ఎంతో కృషి చేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాలలోని సుమారు 40 దేవాదాయ ధర్మాదాయ వ్యవహారాలను క్రమబద్ధం చేశారు తమ సొంత సొమ్ము వెచ్చించి ధర్మాదాయ దేవాదాయ వ్యవహారాలలో ఆయన అభియోగాలు నడిపారు 1911వ సంవత్సరంలో బందరులో జాతీయ కళాశాల స్థాపనంలో సూర్యనారాయణరావు పంతులుగారెంతో కృషి చేశారు. 1926వ సంవత్సరంలో తల్లాప్రగడ సూర్యనారాయణరావు గారు కొవ్వూరులో స్థాపించిన ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం పట్ల వీరికి మక్కువ కలిగి కొవ్వూరు చేరుకున్నారు గీర్వాణ విద్యాపీఠానికి అనుబంధంగా తమ స్వార్జిత విత్తాన్ని ధర్మనిధిగా పెట్టి ఒక పుస్తక ప్రచురణ సంస్థను సూర్యనారాయణరావు పంతులుగారు స్థాపించి తమ జీవితకాలంలో ఎన్నో పుస్తకాలు ప్రచురించారు ఈ ధర్మనిధి ప్రచురణాల పక్షాన ఇప్పటికి 29 పుస్తకాల దాకా వెలువడ్డాయి

ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠ అనుబంధ సూర్యనారాయణ ధర్మనిధి పుస్తక ప్రచురణ సంస్థ ప్రధానాశయం ఇది. "హైందవ జ్ఞాన విజ్ఞానములను పెంపొందించుటకు ఆయా శాస్త్రములు చదివిన గొప్ప పండితులను రావించి ఆధునిక జ్ఞానమును కూడ పూర్వుల జ్ఞానముతో సంపుటీకరణము చేయుచు సమస్త శాస్త్రములు సాధ్యమైనంత వరకు ఆంధ్రములో సామాన్య ప్రజా ప్రబోధనకు యితర భాషల నుండి అనువదించవలెననియు, పూర్వ సంస్కృత పండితుల కూలంకష జ్ఞానము అంతరించకుండ వారి సహాయముతో ప్రతి శాస్త్రమును ఆంధ్రభాషలో సులభ శైలిని వ్రాయించుటయే గాక ఆ పునాదుల మీద యాధునిక జ్ఞానమునంతయు దేశీయ పరిభాషా పదములతోనే భాషాంతరము చేయించుటయు మా ముఖ్యోద్దేశము, 1937లో శ్రీ వల్లూరి వారు పరమపదించే నాటికి సుమారు లక్ష రూపాయలు విలువచేసే తమ సొత్తును గ్రంథ ప్రచురణ నిధి పరం చేశారు. మన స్వాతంత్ర్యం పేరిట నాలుగు భాగాలు, వర్ణాశ్రమ ధర్మ పరిణామం, అంతర్జాతీయ ధర్మశాస్త్రం వల్లూరి వారి రచనలు కాశీ, కలకత్తా, సూరతు కాంగ్రెసు సమావేశాలకు ప్రతినిధిగా హాజరైనారు

హైదరాబాద్ నోట్‌బుక్

పంతులుగారు. రాజకీయాలలో తిలక్‌గారంటే గురుత్వం. బెర్లిన్ నుంచి రహస్యంగా వెలువడుతూ ఉండిన అభినవ భారత సంఘంవారి తల్వార్ పత్రిక వీరికి వచ్చేది ధర్మనిధి ప్రచురణ నిర్ణాయక సంఘంవారు ఏ పుస్తకాలు ప్రచురించేది నిర్ణయిస్తారు. ఇటీవల యీ గ్రంథ ప్రచురణ నిర్ణాయక సంఘాన్ని పునర్వ్యవస్థీకరించినట్లు ధర్మనిధి సంఘ వ్యవహర్తలు శ్రీ జగన్మోహన్‌రావు గారు చెప్పారు. ఇదివరలో శ్రీ కొరాజు వేంకట నృసింహ అప్పారావు, శ్రీ ముదిగంటి జగ్గన్నశాస్త్రి, శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయుడు గ్రంథ నిర్ణాయక సభ్యులుగా విశిష్ట సేవ చేశారు. జటావల్లభుల పురుషోత్తంగారి వేదకాలపు స్త్రీలు, స్మృతికాలపు స్త్రీలు, కొండవెంకటప్పయ్య పంతులు గారి సృష్టి విచారము, కాశూరి వ్యాసమూర్తిగారి రామరాజ్యము -కుశలవులు, శ్రీ పాద గోపాల కృష్ణమూర్తి గారి ఐన్‌స్టీన్ సాపేక్షతా వాదం మొదలైన గ్రంథాలు, గొబ్బూరి వారి ఖగోళ విజ్ఞానం యీ గ్రంథమాల తరఫున వెలువడ్డాయి. పునర్వ్యవస్థీకరించిన గ్రంథ ప్రచురణ నిర్ణాయక సభ సభ్యులు 1. డాక్టర్ అక్కిరాజు రమాపతిరాజు 2. శ్రీ ఎం. ఎల్. నరసింహారావు 3. డా. పేర్వారం జగన్నాథం 4. డా. రవ్వా శ్రీహరి. శ్రీ జగనాథం కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు. డా. శ్రీహరి హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం రీడరు శ్రీ ఎం. ఎల్. నరసింహారావు హైదరాబాదులోని శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం గౌరవ కార్యదర్శి. డా. రమాపతిరావు తెలుగు అకాడమిలో పరిశోధనాధికారి. శ్రీ వల్లూరి సూర్యనారాయణరావు ధర్మనిధి కార్యకలాపాలు పునర్నవీకరించటం ముదావహం. గ్రంథం వెల 2, 3 రూపాయలకు మించకుండా 80, 100 పుటలలో ధర్మనిధి సంస్థాపకుల ఆశయాలు సఫలమయ్యేట్లు లాభనష్టాలు లేని దృష్టితో పుస్తకాలు ప్రచురిస్తామనీ, ముందుగా కీ. శే. కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగారి అవతారములు, అవధానములు, అనాగరిక సంఘం అనే వ్యాసాలు పుస్తక రూపాన ప్రచురిస్తామనీ, అటు తర్వాత గిడుగు రామమూర్తి పంతులు, అక్కిరాజు ఉమాకాంత విద్యాశేఖరుల రచనలు ప్రచురిస్తామని డా. రమాపతిరావు చెప్పారు.

ఉపశ్రుతి:-

బస్సులో ఒక జేబుదొంగ దొంగతనం చేస్తూ పట్టుబడ్డాడు పోలీసులు లాక్కుపోతున్నారు. ఒక ప్రయాణీకుడన్నాడు - మరో శిక్షా అక్కరలేదండి, కోఠీ నుంచి ఉప్పరపల్లి మీదుగా రాజేంద్రనగర్ వెళ్లే బస్సులో అటూ ఇటూ ప్రయాణం చేయించండి. మీరు కొట్టక్కర్లేదు ఒళ్ళు హూనాహూన మవుతుంది.

—తిరుమల రామచంద్ర

ఉత్తరాలు

(7 వపేజీ తరువాయి)

అవినీతి

జయదుబాషిగారి ఈ వారం (4-10 అక్టోబర్ 85) 'అవినీతి' వ్యాసంలో చాల విషయాలు అందరికి తెలిసినవే. వ్యాసం చివరలో వారుచెప్పిన పరిష్కారం- అంటే మంత్రులందరు వారి వారి కటుంబాలతో సహా అస్తులు ప్రకటిస్తే నల్లడబ్బును బయటకి లాగవచ్చుననే సూచన మరో ఫార్స్‌గా మారుతుందే తప్ప అవినీతి నిర్మూలనకు ఏమాత్రం దోహదం చెయ్యదు. ఈ 'ఆస్తుల ప్రకటన ఫార్స్' ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రా మంత్రులందరు తొకముడిచి సిల్కుకవర్లలో తమ ఆస్తి వివరాలు దాచడంతో హాస్యాస్పదంగా అంతమయింది

అసలు అవినీతి అంటే సరైన నిర్వచనం లేకపోవటంవల్లను, పాలకులలో చిత్తశుద్ధి లోపించడంవల్లను, సమాజంలో అవినీతిపట్ల హేయభావం లేనందునా, అవినీతి మనదేశంలో దినదినాభివృద్ధి చెందుతోంది. పాలకులు ఉద్యోగుల్లోవుండే లంచగొండితనాన్ని అవినీతిగా ప్రచారం చేస్తారు వాణిజ్యవేత్తలు కూడ అవినీతి అంటె లంచగొండితనమే అనే వాదన బలపరుస్తారు నిజానికి అవినీతి రెండు రకాలు ఒకటి లంచగొండితనము ఈ లంచగొండితనం అనె సాంఘిక దురాచారాన్ని వాడుకొని విపరీతంగా ఆస్తులు పెంచుకొనాలనే ధనదాహం రెండోరకం అవినీతి మొదటిరకం అవినీతి నీటిమట్టంపైన కనబడే 'మంచుదిబ్బ మొన' వంటిది మాత్రమే రెండోరకం అవినీతి కంటికి కనబడక నీటిమట్టంలోన దాక్కున్న అతి భయంకరమైన బ్రహ్మాండాకారంవంటి మంచుదిబ్బ ముఖ్యభాగం! విడ్డూరం ఏమంటే ఈ అవినీతి వ్యవస్థను రెండు చేతులా వాడుకొని జేబులు నింపుకొన్న వాణిజ్యవేత్తలు, రాజకీయవాదులు, సూపర్ సినీ నటులు అవినీతి వ్యతిరేక ఉపన్యాసాలు దంచుతూవుంటే మనం చప్పట్లు కొట్టడం!

నిజానికి ఏ రకం అవినీతిపరులైనా చేసేది ఒకటే, నీచాతి నీచమైన నేరం- సమాజానికి చెందవలసిన సొమ్ము మోసంతో గుంజుకొని సొంత జేబుల్లో దాచుకోవటమే దొంగలు, బందిపోట్లు కూడ ఇదేరకం నేరం చేస్తారు. కాని ఈ రోజు అవినీతిపరులు ఆరాధ్యదైవాల్లు, సినీ నటులు పాదపూజలందుకొంటున్నారు ప్రజల్లో ఈ భావదాస్యం పోతేనే అవినీతి అంతం అవుతుంది

టి ఎస్ రావు, విశాఖపట్నం

సీరియల్స్

కొత్త సీరియల్ "కాంచన సౌధం"లో సాయంసంధ్యా సమయపు పల్లెటూళ్ళ ప్రకృతి సౌందర్యాన్ని హృద్యంగా వర్ణించి, జబ్బుపడ్డ కన్న కొడుక్కి కనీసం గంజి నీళ్ళు కూడా పొయ్యలేని, 'మంగి' కటిక దారిద్ర్యాన్ని అతి సహజంగా చిత్రించి, అది నుంచి ఏకాగ్రతతో చదివించగల రచన విశిష్టతను సంతరించు కొన్న ప్రఖ్యాత రచయిత్రి సువర్ణా కన్నన్ గారికి హృదయపూర్వక అభినందనలు.

ఆకెళ్ళ సుబ్బారావు, కందికుప్ప

□

న్యూఢిల్లీ లేఖ


(4వ పేజీ తరువాయి)

లేదు. ఆదేశం అక్కడి జులూ తదితర తెగల వారికి చెందుతుంది. కానీ వాళ్ళే ఇప్పుడక్కడ పరాయి వాళ్ళుగా చూడబడుతున్నారు. నా దగ్గరే కనుక అణుబాంబు ఉంటే దాన్ని ఎలాంటి సంశయం లేకుండా ప్రిటోరియాలో ఉన్న అధ్యక్ష భవనం మీద వేసి ఉండేవాడిని. అంతమాత్రాన ముగాబే, క్యాస్ట్రో వంటి వ్యక్తులు ఎలా ఆడిస్తే అలా ఆడి మనం వాళ్ళతో కలిసి అర్థరహితమైన ఒప్పందాలని చేసుకోవాలని కాదు. అవి కేవలం కాగితాలకే పరిమితమైనవి. అలాంటి వారి సంతకాలు వాటి మీద ఉండటం వల్లనే వాటికి విలువ లేకుండా పోతుంది. ప్రపంచ వ్యవహారాలలో నిజాయితీ అన్నది అన్నిటి కన్నా ముఖ్యం. ప్రపంచ సమాజంలో ఉన్న వాళ్ళంతా మూర్ఖులు కారు. క్యాస్ట్రో తమ దేశంలోని ప్రజలని అణగద్రొక్కుతూ దక్షిణ ఆఫ్రికాలో నల్లవారికి స్వేచ్ఛ ఉండాలని అనలేరు. దక్షిణ ఆఫ్రికాలోని నరహంతకులకి తమ దేశంలో జాతి హత్యని ప్రోత్సహించే ముగాబే సమానత్వంపై ఉపన్యాసం ఇవ్వలేరు. దక్షిణాఫ్రికా వారికి ఈ విషయం తెలుసు. అందుకే వాళ్ళు తమని ఎవరూ ఏమీ చెయ్యలేరని అనుకుంటున్నారు. కామన్‌వెల్త్ దేశాధినేతల సమావేశం, తటస్థ రాజ్యాల సమావేశంలో సభ్యులైన దేశాల నాయకులు తాము చెప్పే వాటికీ తమ తమ దేశాలలో జరుగుతున్న వాటికీ పోలిక ఏమాత్రం ఉందో తెలుసుకున్నప్పుడే ఆ ఒప్పందాలకి మరింత విలువ వస్తుంది.

విదేశాలలోని పత్రికల పతాక శీర్షికలలో ఎవరి పేరైనా చూసుకోడం బాగానే ఉంటుంది. కానీ అది ఎక్కువ కాలం పని చేయదని నెహ్రూగారే తెలుసుకున్నారు. ఎన్నో అంతర్జాతీయ వేదికలపై ఆయన ప్రపంచ శాంతి, స్నేహాల గురించి వరుసగా ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. చైనా వారికి కూడా శాంతి గురించి ఆయన ఉపన్యాసం చేసారు. వాళ్ళు పైకి నవ్వుతూనే వాటిని విన్నారు. చివరికి అసలు నవ్వడం కూడా ఆపేసారు. వాళ్ళు దురాక్రమణ జరిపినప్పుడు నెహ్రూ దిక్కు తోచనట్టు అటూ ఇటూ పరుగెత్తారు. అక్కడి నుంచి కొన్ని విమానాలూ, ఇక్కడి నించి కొంత ఆయుధ సామగ్రి సహాయం అర్థించారు. తటస్థ విధానానికి మూలస్తంభాల వంటి టిటో, నాసర్‌లు ఆయనకి సహాయాన్ని అందించలేదు. రేపు మన మీద ఎవరైనా దాడి చేస్తే ఈ క్యాస్ట్రో కానీ, ముగాబే కానీ మన వైపు ఉండరు. జియా ఇస్లామిక్ బాంబుని సిద్ధం చేస్తున్న ఈ తరుణంలో అదేమీ అసంభవమైన విషయం కాదు. పనికిమాలిన కబుర్లు చెప్పే ఐక్యరాజ్య సమితి మనకి అండగా నిలవదు. అదే విధంగా కామన్‌వెల్త్ దేశాధినేతల సమావేశం, తటస్థ రాజ్యాల సమావేశం కూడా నోరే తప్ప పళ్ళు లేనటువంటివి. ఇంతవరకూ ఏ దేశాన్నీ నస్సావ్‌లో మనం విన్న ప్రగల్భాలు రక్షించలేదు కాబట్టి దేవుడో మరొకడో కాపాడాల్సిందే. □

రాజ కయ్యాలు

—శంకు



శోభన్, అర్జున్, శరత్‌లతో సుబ్బరామిరెడ్డి, శశిభూషణ్‌ల భారీ చిత్రం

"నేను వాణిజ్య రంగంలో బిజీగా ఉంటున్నందున స్వయంగా కాకపోయినా సురేష్, సారధి లాంటి ప్రముఖ సంస్థలతో సంయుక్తంగా ఇటు పైనా ఏటా ఒక తెలుగు చిత్రాన్ని, ఒక హిందీ చిత్రాన్ని రూపొందించ దలిచాను. డి. రామానాయుడుగారు ఈ రంగంలో ఎంతో అనుభవజ్ఞులు. శశిభూషణ్‌గారు కూడా ఒక పథకం ప్రకారం సత్వరంగా చిత్రాన్ని నిర్మించడంలో కార్యశూరులు. విఖ్యాత రచయిత, నటుడు, సంకలనకర్త, దర్శకుడు మనోజ్‌కుమార్ దాదాపు మూడేళ్ళ పాటు శ్రమించి తెరకెక్కించిన 'రోటీ కపడా ఔర్ మకాన్' చిత్రాన్ని శశిభూషణ్‌గారు నిర్మిస్తారు." అన్నారు ప్రముఖ పారిశ్రామికవేత్త, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెన్సార్ సర్టిఫికేట్ మెంబరు, 'కళాబంధు'గా చలన

సినిమా విశేషాలు

—జి.వి.జి.

చిత్ర పరిశ్రమకు సన్నిహితులైన టి. సుబ్బరామిరెడ్డి. 'రోటీ కపడా ఔర్ మకాన్' చిత్రాన్ని దక్షిణ భారతీయ భాషల్లో నిర్మించే హక్కుదారులు పి. శశిభూషణ్ ఈ భారి చిత్రం గురించి వివరిస్తూ, "సురేష్ ఎంటర్‌ప్రైసెస్ బానర్‌లో తయారవుతుంది చిత్రం. దుష్టశక్తులపై తిరుగుబాటు చేసి విజయం సాధించిన ఈ ముగ్గురన్నదమ్ముల కథలో సెంటిమెంట్, వినోదం, యాక్షన్ అన్నీ సమపాళ్ళలో మేళవించి ఉన్నందు వల్ల అన్ని తరగతుల ప్రేక్షకులనూ విపరీతంగా ఆకర్షిస్తుందన్న నమ్మకం మాకుంది. హైదరాబాద్, మద్రాస్, మైసూర్, నెల్లూరు ప్రాంతాలలో నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరిగే నాలుగు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తి చేసి, మార్చి మూడవ వారంలో విడుదల చేస్తాం." అన్నారు. రాజాచంద్ర దర్శకత్వం వహించే ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో శోభన్‌బాబు (మనోజ్‌కుమార్), శరత్‌బాబు (శశికపూర్), అర్జున్ (అమితాబ్), సత్యనారాయణ (ప్రేమనాధ్), రాధిక (మౌసమి చటర్జీ), విజయశాంతి (జీనత్ అమన్), నవ నటి (అరుణా ఇరానీ), రావుగోపాలరావు, రాజశేఖర్, వేలు, వీరభద్రరావు, ఈశ్వరరావు, పి. ఎల్. నారాయణ, కాంతారావు, ప్రసాద్‌బాబు, హేమసుందర్, శ్రీలక్ష్మి, దేవిశ్రీ, శుభ, పుష్పలత తెర ముందు: గణేష్‌పాత్రో, చక్రవర్తి, నారాయణరెడ్డి, వేటూరి, గోపాల్‌రెడ్డి, భాస్కరరాజు, గీతా సుబ్బారావు, శీను, చంద్ర, రంగారావు, కె. సూర్యనారాయణ, ఐ. వి. కుమార్, డి. సాయి నాగప్రసాద్, కె. శ్రీనివాసరావు తెర వెనుక కృషి చేస్తున్నారు. ఈ చిత్రంలో రెండు పాటలను నేపాల్‌లో చిత్రీకరించదలచినట్లు సుబ్బరామిరెడ్డి తెలిపారు.

"మాయింటి మహాలక్ష్మి"లో విజ్యలక్ష్మి, రాధ





ఈ సినిమా కెళ్దావండీ–లోపల జనం వుండరు–మన పిల్లలు చక్కగా ఆడుకోటానికి బాగుంటుంది!

కె.ఎస్.ఆర్. దాస్ దర్శకత్వంలో పి.ఎన్.ఆర్. పిక్చర్స్ "కుట్ర"

"అక్టోబర్ 23న విజయదశమినాడు ప్రారంభించిన మొదటి షెడ్యూల్ నవంబర్ 15 వరకు జరిగింది. డిసెంబర్ 1 నుంచి 10 వరకు జరిగే షెడ్యూల్‌తో మొత్తం షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు కె.ఎస్.ఆర్. దాస్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించే పి. ఎన్. ఆర్. పిక్చర్స్ "కుట్ర" చిత్రంలో అర్జున్, మహాలక్ష్మి, సుధాకర్, త్యాగరాజు, సుదర్శన్, బాలాజీ, పూర్ణిమ, జయంతి, సిల్క్ స్మిత, అనూరాధ, డిస్కో శాంతి పాల్గొంటున్నారు. భీశెట్టి లక్ష్మణరావు కథకు సాయినాథ్ సంభాషణల కర్త. రాజశ్రీ గీతాలకు సత్యం బాణీలు కూర్చారు. మధ ఛాయ, రాజా సాహసాలు, కృష్ణ శిల్పం, ఎ. ఎ. కె. మల్లయ్య సహకార దర్శకత్వం. కె. రంగారావు సహ దర్శకత్వం, ఎన్. వెంకటేశ్వరరావు నిర్వహణతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న పింజల నాగేశ్వరరావు "డిసెంబర్ చివరి వారంలో రిలీజ్ చేస్తాం," అన్నారు.

ఊటీలో తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో శాయికృష్ణా ఆర్ట్స్ చిత్రం షూటింగ్


"భయానక రసప్రధాన చిత్రం. కరుణరసమూ ఉంటుంది. సంగీత ప్రధానంగా కూడా ఉంటుంది. చంద్రమోహన్ – మనోచిత్ర ఒక జంట, నరేష్ – తులసి మరో జంట. ఎక్కువ భాగాన్ని ఊటీలోనే షూట్ చేస్తాం. నవంబర్ 15కి షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సి. హెచ్. వి. ఎన్. రామచంద్రరాజు, ఎం. వి. ఎస్. రాజు నిర్మించే శాయికృష్ణా ఆర్ట్స్ వారి చిత్రంలో చక్రవర్తి, రామరాజ్, వేలు, సాక్షి రంగారావు, వంకాయల, అనూరాధ, విజయలక్ష్మి ఇతర పాత్రధారులు. ఆనందగజపతిరాజు కథకుడు. కాశీ విశ్వనాధ్ మాటలు, రాజశ్రీ పాటలు రాశారు. సత్యం సంగీతం, ఎస్. నవకాంత్ ఛాయ, కె. రామలింగేశ్వరరావు శిల్పం, గూనా నాగేంద్రప్రసాద్ సహదర్శకత్వం, ఎ. నాగేశ్వరరావు – శ్యామ్ సహకార దర్శకత్వం, నాయని మహేశ్వరరావు కూర్పుతో తాండవకృష్ణ ప్రొడక్షన్ కంట్రోలర్. సంక్రాంతికి విడుదల చేస్తున్నట్లు సమర్పకులు వి. సుబ్బరాజు తెలిపారు.



సినిమా

శ్రీ ధైర్యలక్ష్మి పిక్చర్స్ చిత్రంలో బారిష్టర్‌గా కృష్ణ


"హీరో కృష్ణలోని గ్లామరు, టాలెంట్‌లకు అనువైన బారిష్టర్ పాత్ర," అన్నారు ఎ.జి. రామ్మోహనరావు. ఈయన దర్శకత్వంలో కాశీ నిర్మించే పై సంస్థ చిత్రం షూటింగ్ అక్టోబర్ 21 నుంచి జరుగుతోంది. విజయశాంతి, రావు గోపాలరావు, రాజేంద్ర ప్రసాద్. జగ్గయ్య, రామకృష్ణ, నూతన్ ప్రసాద్, వేలు, సంయుక్త, శ్రీలక్ష్మి, సరోజ, లక్ష్మిప్రియ, అరుణ్‌కుమార్ నటిస్తున్నారు. "వియత్నాం" సందరం కథకు సత్యానంద్ సంభాషణలకర్త. చక్రవర్తి, వి.ఎస్.ఆర్. స్వామి, కోటగిరి గోపాలరావు తతిమా సాంకేతిక వర్గం.



అమెరికాలో జరిగిన భారతీయ ఉత్సవాలలో అమెరికన్ నటీనటులతో "మృచ్ఛకటకం" నాటకం రిహార్సల్స్ సందర్భంగా యాడం పియాసినీ, గ్రెచెన్‌షాపర్ట్‌లతో బల్వంత్‌గార్గి.

కె. రాఘవేంద్రరావు, కృష్ణంరాజు కాంబినేషన్‌లో విజయ మాధవీ పిక్చర్స్ "రావణబ్రహ్మ"

"కృష్ణంరాజుది ఎంతో కాన్‌ట్రాస్ట్ ఉన్న డ్యుయెల్ రోల్. అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రతి నెలా 21 నుండి నెలాఖరు వరకు షూటింగ్", అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయనకు విజయ మాధవీ పిక్చర్స్ సంస్థలో ఇది తొలి చిత్రం. వడ్డే రమేష్ నిర్మాత. రాధ, సత్యనారాయణ, గిరిబాబు, అన్నపూర్ణ ఆదిగా గలవారు పాల్గొంటున్నారు. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. జె.వి. రాఘవులు, కె.ఎస్. ప్రకాష్, భాస్కరరాజు, సలీమ్, విజయన్, వి.ఎస్. రెడ్డి, సునీల్ వర్మ, రవి, జి. రామారావు, రామ్మోహనరావు, సీను ప్రభృత సాంకేతిక వర్గంతో వడ్డే కిశోర్ నిర్వహణ బాధ్యతలు వహించే ఈ చిత్రం వడ్డే శోభనాద్రి సమర్పణ.



"రెండు రెళ్ళు ఆరు" చిత్రం వర్కింగ్‌స్టిల్. ఈ చిత్రంలో పామిస్టు పాత్ర ధరిస్తున్న ప్రొఫెసర్ బి.వి. పట్టాభిరామ్‌కు సూచనలిస్తున్న డైరెక్టర్ జంధ్యాల.

త్వరలో విడుదలయ్యే గణపతీ పిక్చర్స్ "యుగధర్మం"

"ధనికవర్గం చేత దగా చేయబడి, శ్రామికవర్గంలో చేరి, స్వయం శక్తితో అత్యున్నతమైన శిఖరాలను అందుకుని, ఆదర్శవ్యక్తిగా, అందరి మన్ననలకు పాత్రుడైన వ్యక్తిగా కృష్ణంరాజు, అసమాన చాతుర్యంతో నటించారు," అన్నారు జి. రామమోహనరావు. ఈయన దర్శకత్వంలో డాక్టర్ ఎం. ప్రభాకర రెడ్డి కథ ఆధారంగా జి. సత్తిరాజు నిర్వహణలో జి. సూర్యనారాయణ రాజు నిర్మించిన "యుగధర్మం" చిత్రంలో కృష్ణంరాజు, ప్రభాకరరెడ్డి, జయసుధ, అరుణ, గుమ్మడి, గొల్లపూడి మారుతీరావు, సారథి, నర్రా వెంకటేశ్వరరావు, రాజేష్, హరిప్రసాద్, రాళ్ళబండి, అంజలీదేవి, ఎస్. వరలక్ష్మి పాత్రధారులు. మద్దిపట్ల సూరి సంభాషణలు, జె.వి. రాఘవులు సంగీతం, ఎం. సత్తిబాబు ఛాయ, బి. ఎన్. కృష్ణ శిల్పం, సి. పుల్లారావు సహ దర్శకత్వంతో వి. హరిహరరాజు సమర్పించే ఈ చిత్రానికి జి. నాగవర్మ, వి. జయరామరాజు సహ నిర్మాతలు.

మురళీమోహన్, రాజాచంద్ర కాంబినేషన్‌లో బి.ఎస్. ఫిలిమ్స్ చిత్రం

"తోటకూర ఆశాలత సీరియల్ నవల "ప్రేమ పందిరి" మాతృక," అన్నారు రాజాచంద్ర. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో బండారు భాస్కరరాజా నిర్మించే బి. ఎస్. ఫిలిమ్స్ చిత్రంలో మురళీమోహన్, జయసుధ, గణేష్, పి.ఎల్. నారాయణ, వేలు, శ్రీలక్ష్మి, నిర్మల, అనూరాధ వగైరా నటవర్గం. పూసల సంభాషణలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. హరి ఛాయ, తార నృత్యాలతో బి. సుబ్బారావు, ఎం. సుబ్బారావు సహ నిర్మాతలు.


"కసాయిగుండెలు"లో పూర్ణిమ

సినిమా

ఊటీలో "కసాయి గుండెలు" రెండో షెడ్యూల్

"హైదరాబాద్‌లో జరిగిన మొదటి షెడ్యూల్‌లోనే మూడు వంతులకు పైగా పూర్తయింది. ఊటీలో నవంబర్ మొదటి వారంలో పాటలు పిక్చరైజ్ చేస్తాం. దాంతో షూటింగ్ ముగుస్తుంది మేం హీరోగా పరిచయం చేస్తున్న క్రాంతిమోహన్ వరంగల్‌లో న్యాయవాది. ఈయన నటనలో కొలంబియా స్కూల్ ఆఫ్ ఆక్టింగ్‌లో శిక్షణ పొందారు అక్కడే ఫైట్స్‌లో కూడా తర్ఫీదు పొందారు పూర్ణిమ నాయిక. పండరిబాయి స్మగ్లర్‌గా దుష్టపాత్రను నిర్వహించడం ఒక విశేషం," అన్నారు వనపర్తి నరేంద్రబాబు. ఈయనా, పి. క్రాంతికుమారి కలిసి నిర్మించే శ్రీ నరేంద్ర మూవీస్ వారి పై చిత్రంలో బాలాజీ, సుదర్శన్ పి జె శర్మ, నర్రా వెంకటేశ్వరరావు, కొత్త విలన్ వెంకట్, దేవిశ్రీ, అనూరాధ నటిస్తున్నారు. మధు మాటలు, సత్యం స్వరకల్పనలో గోపి, రోహిణీకుమార్ పాటలు రాశారు. పి. లక్ష్మణ్ చాయ, శేషు నృత్యాలు, కుమార్ ప్రొడక్షన్, సత్తిబాబు సాహసాలు, వేమూరి సత్యం కూర్పుతో కొండవీటి సత్యం కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్నారు

డైరెక్టర్ ఎ. కోదండరామిరెడ్డి కొత్త చిత్రాలు


రామకృష్ణ సినీ స్టూడియోస్ "అనసూయమ్మగారి అల్లుడు" చిత్రంలో శారద, బాలకృష్ణ ముఖ్యభూమికలు నిర్వహిస్తారు

జనవరి నుంచి క్రియేటివ్ కమర్షియల్స్ కె ఎస్ రామారావు నిర్మించే "రాక్షసుడు" చిత్రంలో చిరంజీవి, సుహాసిని నాయకానాయికలు

"రుద్రభూపతి"గా కృష్ణంరాజు నటించే చిత్రం జనవరిలో మొదలవుతుంది

దాసరి దర్శకత్వంలో "తాండ్ర పాపారాయుడు"గా కృష్ణంరాజు

విజయదశమి రోజున గోపీకృష్ణ మూవీస్ కార్యాలయం ఎంతో సందడిగా ఉంది. పూజ జరిపి, "తాండ్రపాపారాయుడు" చిత్రానికి ఎస్. రాజేశ్వరరావుచే పాటల కంపోజింగ్ ప్రారంభించారు. తాండ్ర పాపారాయుడుగా కృష్ణంరాజు, విజయరామరాజుగా మోహన్‌బాబు, బుస్సీగా జగ్గయ్య, హైదర్‌జంగ్‌గా నూతన్‌ప్రసాద్, దుబాసి లక్ష్మన్నగా సారథి, ఇంకా జయసుధ, జయప్రద, విజయశాంతి వగైరా ప్రముఖులెందరో. యు. వి సూర్యనారాయణరాజు నిర్మించే ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో పాల్గొంటారు



జీవం ఉట్టిపడేలా చేసే లిరిల్ తాజాదనం.

లిరిల్. ఇప్పుడు హాయిని గొల్పే,
విలిచి విరిసే కొత్త పరిమళంతో. చురుకుదనంతో,
పులకరింపచేస్తూ, మరింత ఉత్సాహాన్నిస్తూ....
రండి, లిరిల్ తాజాదనపు ప్రత్యేక అనుభూతిని అందుకోండి.

లిరిల్. నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో.



లిరిల్

తాజాదనపు సబ్బు

ఇది తాజాదనపు సరికొత్త అనుభూతి!

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.

LINTAS LR 46 2721 TL



సురేష్ ఎంటర్ ప్రైజెస్ చిత్రానికి పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగినప్పుడు రాధిక, డి. రామానాయుడు, టి. సుబ్బరామి రెడ్డి, పి. శశిభూషణ్, శోభన్‌బాబు, రాజాచంద్ర.

కరాటే ఫీట్స్‌తో కమల్, అంబిక చేసే నృత్యం ఓ వెరైటీ. పతాక సన్నివేశానికే ఏడు లక్షలకు పైగా అయింది. హొగెనకల్, ఏర్కాడ్, శివసముద్రం జలపాతం వద్ద ఔట్‌డోర్ షూటింగ్‌లు జరిపాం," అన్నారు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించిన శ్రీధర్. ఈ చిత్రంలో కమలహాసన్, మురళీమోహన్, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, నూతన్ ప్రసాద్, ప్రసాద్ బాబు, అంబిక, సాధన అదిగాగలవారు నటించారు. ఇళయరాజా సంగీతం, వేటూరి గీతాలు, వసంతకుమార్ మాటలు, గోపి సహ దర్శకత్వం, పి. భాస్కరరావు ఛాయ నిర్వహించారు. నవంబర్ విడుదల.

కె. ఆర్. విజయ "జగన్మాత"

"శివపురాణం, దేవిపురాణం ప్రధానంగా రూపొందించబడిన కథ. పండిత పామరులను రంజింప చేసే విధంగా రూపొందిస్తున్నాం," అన్నారు విజయమారుతి ప్రొడక్షన్స్ వారి పై చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్న ధనకోటేశ్వరరావు. ఈయన గతంలో కె. వి. రెడ్డి, వి. మధుసూదనరావు, ఎస్. డి. లాల్, కె. ఎస్. ఆర్. దాస్, పి. ఎల్. సంతోషి, రామూకరియత్ లాంటి దిగ్దర్శకుల వద్ద క్షుణ్ణంగా అనుభవం గడించారు. అక్టోబర్ 1 నుంచి 10 వరకు జరిగిన షెడ్యూల్‌లో పార్వతిగా కె. ఆర్. విజయ, పరమేశ్వరుడుగా బాలయ్య, విష్ణువుగా చక్రపాణి, నారదుడుగా ఎ. వి. నాగరాజు తమ తమ పాత్రలకు ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ఇంకా రూప, రాజ్యలక్ష్మి, సత్యేంద్రకుమార్, ధూళిపాళ, సారధి, సాక్షి రంగారావు ప్రభృతులు తక్కిన భూమికలు నిర్వహిస్తున్నారు. సంభాషణలను కీ. శే. సముద్రాల జూనియర్ విద్వాన్ కణ్వశ్రీ రాశారు. సి. నారాయణ రెడ్డి, వేటూరి, కణ్వశ్రీ గీతాలకు జి. కె. వెంకటేశ్ స్వరకర్త. ఆర్. నాగేశ్వరరావు ఛాయ, కుదరవల్లి శిల్పం, అంకిరెడ్డి కూర్పుతో ఎం. గంగులు, కొమ్మన బాబూరావు నిర్మాతలు. చివరి షెడ్యూల్ నవంబర్ 1 నుంచి 18 వరకు రాజమండ్రిలో జరుగుతుంది.

శ్రీధర్ దర్శకత్వంలో
హాసన్, మోహన్‌ల "సూర్యోదయం"


శ్రీధర్ చిత్రాలలో నవ్యత ఉట్టిపడుతూంటుందనడానికి "పెళ్ళి కానుక, మనసే మందిరం" చిత్రాల్లాంటి తార్కాణాలెన్నో ఉన్నాయి. ఆ కోవకు చెందిన ఈయన తాజా చిత్రం చిత్రాలయ మూవీస్ "సూర్యోదయం." ఇది సోషియో, రొమాంటిక్ అక్షన్ చిత్రం. "సొమ్మొకడిది సోకొకడిది" అన్నట్టు- కార్ఖానాను దోచుకుతింటున్న మేనేజర్‌కి బుద్ధి గరపడానికి యజమాని ఆ కర్మాగారంలోనే కార్మికుడుగా చేరి, శ్రామికుల కష్ట జీవితానికొక బంగారు బాట వేయడమే ప్రధాన ఇతివృత్తం. ఏడు పాటలు, ఏడు ఫైట్సు ఉన్నాయి.



"పెళ్ళిళ్ళోయ్ పెళ్ళిళ్ళు"లో నరేష్, పూర్ణిమ



"ఉదయం"లో రజని, భానుచందర్, శారద, రాజేంద్రప్రసాద్



"ధైర్యవంతుడు"లో చిరంజీవి, ప్రభాకరరెడ్డి, జయంతి



"గుడ్‌బై టార్జాన్ సుందరి" 3డి చిత్రంలో స్మిత, జమున

కె. ఎస్. రామారావు సమర్పణలో "పుణ్యస్త్రీ"


"సృష్టిలో తీయనిది స్నేహం. స్త్రీకి ప్రాణం మాంగల్యం. ఈ రెండిటి సమన్వయమే ఈ చిత్ర కథ. ఒక కొత్త హీరోయిన్‌ను పరిచయం చేస్తున్నాం. నవంబర్ 16 నుంచి 20, విశాఖపట్నంలో డిసెంబర్ 1 నుంచి 25 వరకు జరిగే రెండు షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు కె. ఎస్. రామారావు. ఈయన సమర్పించే ప్రమోద ఆర్ట్ ఫిలిమ్స్ "పుణ్యస్త్రీ" చిత్రంలో మురళి, రాజేంద్రప్రసాద్, గొల్లపూడి మారుతీరావు, అన్నపూర్ణ, సంయుక్త పాత్రధారులు. సాయినాథ్ మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. హరి ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, కె. అజయ్‌కుమార్ సహ దర్శకత్వం, తార నృత్యాలు, ప్రసాద్ సహకార దర్శకత్వం, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో కె. బెనర్జీ నిర్మించే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : రవిరాజా పినిశెట్టి. ఈ చిత్రంలో ఓ నవ నటి నాయికగా నటిస్తుంది.



"శ్రీ దత్త దర్శనము"లో కె. ఆర్. విజయ

వంశీ "ఆలాపన"


"సంగీత నృత్య చిత్రం. అక్టోబర్ 15 నుంచి నవంబర్ 28 వరకు అరకులోయలో జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు వంశీ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పెళ్ళకూరు అమరేంద్రరెడ్డి నిర్మించే హరిత చిత్ర మూవీస్ "ఆలాపన" చిత్రంలో భానుప్రియ, మోహన్, జె. వి. సోమయాజులు, దేవదాస్ కనకాల, వై. విజయ, రాళ్ళపల్లి, మల్లికార్జునరావు, ప్రదీప్, దీప, రూప నటిస్తున్నారు. తనికెళ్ళ భరణి, కొంపెల్ల విశ్వం మాటలు రాశారు. సి. నారాయణరెడ్డి, వేటూరి గీతాలకు ఇళయరాజా స్వరకర్త. ఎం. వి. రఘు ఛాయ, తోట తరణి శిల్పం, అల్లారెడ్డి జగన్మోహనరెడ్డి నిర్వహణ, అనిల్ మల్నాడ్ కూర్పుతో కె. ఎల్. ఎన్. శాస్త్రి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్.



"సూర్యోదయం"లో మురళీమోహన్, అంబిక, కమలహాసన్



"బంగారు చిలక"లో గుమ్మడి, భానుప్రియ, సుకుమారి



కృష్ణ, జయప్రద "మహామనిషి"లో

కె. విశ్వనాథ్ సృష్టిస్తున్న మరో "ఐ ఎస్ ఐ"మార్కు చిత్రం గీతా కృష్ణామూవీ కంబైన్స్ నిర్మాణం

"కనులుండీ ప్రకృతి రామణీయకతను మనమే సంపూర్ణంగా ఆస్వాదించలేనప్పుడు, కనులు లేనివానికి అంతా శూన్యమే కదా? కాని, అతను కళారాధకుడైతే మనో నేత్రాలతో ఆ సౌందర్యాన్ని ఆస్వాదించ గలిగేలా అతనికి మూగదైన కథానాయిక తోడ్పడ గలిగితే అది ఎంతటి విశ్వరూపం దాలుస్తుంది- అన్నది ప్రాతిపదికగా అల్లబడిన మధుర స్వప్నం. నాయకుడుగా సర్వదమన్ బెనర్జీ, నాయికగా సుహాసిని పోటీపడి నటించారు. నంది హిల్స్‌లో అక్టోబర్ 10 నుంచి 20 వరకు తొలి షెడ్యూల్ జరిపాం. ఈ చిత్రానికి బాక్ డ్రాప్ యాత్రా స్థలాలు. అంచేత, కొంత భాగం కోనార్క్ ఆలయం వద్ద కూడా చిత్రీకరించవలసి ఉంది. నాయకుడు మురళీవాదనలో నిపుణుడు. సుప్రసిద్ధ వేణుగాన ప్రావీణ్యుడు హరిప్రసాద్ చౌరాసియా నేపథ్యంలో వాయిస్తారు. ఇంతటి కళాత్మక చిత్రాన్ని నిర్మించడానికి ధైర్యంతో ముందుకు వచ్చిన నిర్మాతలను నేను మనసారా అభినందిస్తున్నాను." అన్నారు కళాతపస్వి కె. విశ్వనాథ్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్న గీతాకృష్ణా మూవీ కంబైన్స్ చిత్రం ద్వారా గీత రచయితగా కాకినాడ టెలిఫోన్ శాఖలో పని చేసే సి. హెచ్. సీతారామ శాస్త్రి పరిచయం గావింపబడుతున్నారు. ఈయన గీతాలకు కె. వి. మహాదేవన్ సంగీతం సువర్ణానికి సౌరభం చేకూర్చినట్లుంది. ఆకెళ్ళ, సాయినాథ్ సంభాషణల కర్తలు. రఘు ఛాయ, నండూరి విజయ్ సహకార దర్శకత్వం, జి. జి. కృష్ణారావు కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న సి. హెచ్. రామకృష్ణా రెడ్డి, ఎన్. భాస్కరరెడ్డి, యు. చిన్న వీర్రాజు తమ తొలిచిత్రం "సిరిసిరిమువ్వ" కన్నా ఈ తాజా చిత్రం కనక వర్షంతోపాటు కీర్తి ప్రతిష్ఠలను కూడా తెచ్చిపెట్టగలదన్న దృఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఉత్తమాభిరుచి గల మన ప్రేక్షకులు ఎదురు చూసేది కూడా అదే. □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at
the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor : S. Radhakrishna
Phones :- Business : 61247, 61248, Editoriel : 75667


"జయంమనదే"లో
శ్రీదేవి


స్త్రీ మనోభావాలకు అందమైన
భాషలు ఎన్నెన్నో.
అందులో విమల్ ఒకటి.
VIMAL
A RELIANCE PRODUCT
చీరలు
ప్రత్యేకమైన
సూపర్ సిల్క్ ఫినిష్‌తో
జార్జెట్
షిఫాన్
వాయిల్
టిష్యూ
క్రేప్